PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 79 | విజయవాడ, ఆదివారం 19 అక్టోబర్ 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 19 October 2025 | Rs

SIBGHATULLAH HAROON KABEER AGHA

ఆఫ్ఘనిస్తాన్‌పై పాక్ దాడులు

- ముగ్గురు క్రికెటర్లు సహా ఎనిమిది మంది మృతి

7

వరుస పరాజయాలకు బ్రేక్ పడేనా..?

- నేడు ఇంగ్లండ్ మహిళలతో టీమిండియా కీలక పోరు
- సెమీస్‌కు దక్షిణాఫ్రికా

8

మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

నవంబరులో ఒక డిఎ

- సిఎం చంద్రబాబు ప్రకటన
- పిఆర్‌సికి సమయం కావాలి
- ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘ చర్చలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు నవంబరు నెలలో ఒక డిఎ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యలపై శనివారం మంత్రివర్గ ఉపసంఘం జరిగింది. దీనిలో ఉద్యోగుల సమస్యలపై సుమారు నాలుగు గంటలపాటు చర్చించారు. అనంతరం మంత్రులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు సిఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరిగిన తీరును వివరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఒక్క డిఎ పెంపు కోసం రూ.160 కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు. ఆర్థికంగా భరించలేని స్థితిలో ఉన్నా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పిఆర్‌సి వేయడానికి మరికొంత సమయం కావాలని చెప్పారు. పోలీసులకు ఎర్న్‌డ్ లీవులు రూ.105 కోట్లు నవంబరులో, మరో రూ.105 కోట్లు జనవరిలో ఇస్తామని అన్నారు. అదే సమయంలో టీచర్లకు ఎర్న్‌డ్ లీవులు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఛైల్డ్‌కేర్ లీవులను 180 రోజులకు పెంచామని, రిటైర్‌మెంట్ వరకూ ఎప్పుడైనా వీటిని ఉపయోగించుకునేలా చేస్తామని తెలిపారు. ఉద్యోగ సంఘాల కార్యాలయాలకు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టాలని ఫైన్లు వేస్తున్నారని, వాటిని రద్దు చేస్తామని అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రమోషన్లు పెండింగ్ ఉన్నాయని దాన్ని క్లియర్ చేస్తామన్నారు. ప్యూను, వాచ్‌మెన్, అటెండర్లు, జూనియర్ అసిస్టెంటు, ప్లంబర్ అని పోస్టులు ఉన్నాయని, వారిని రీ డిజిగ్నేషన్ చేస్తామని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన నిర్ణయం ప్రకారం 2004 కంటే ముందు నోటిఫికేషన్‌తో ఉద్యోగం ఇచ్చిన వారికి ఒపిఎస్ వర్తింపచేయాలని అధికారులు ప్రతిపాదించారని, దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సమస్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ ఎప్పటికప్పుడు మాట్లాడి మంత్రిస్థాయిలో లేనివి మంత్రివర్గ ఉపసంఘం స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు.

ప్రజల పక్షాన ట్రస్టీగా ఉంటాం

ప్రభుత్వం ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తుందని, ఎవరినీ నిర్లక్ష్యం చేయడంగానీ, కించపరచడం గానీ చేయబోమని తెలిపారు. ఉద్యోగులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తేనే రాష్ట్రం ముందుకు వెళుతుందని అన్నారు. ఉద్యోగులకు ఇంకా చేయాలని ఉందని, కానీ మార్గం లేదని అన్నారు. గత పాలకులు ద్వారాలన్నీ మూసేశారని అన్నారు. దీపావళికి ముందు ప్రభుత్వం వారితో ఉంటుందన్న నమ్మకం కలిగించేందుకే పిలిపించి మాట్లాడినట్లు తెలిపారు.

అంతకుముందు సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ తదితరులు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చించారు. వీటిల్లో ఎపి ఎన్‌జిఒ జెఎసి ఛైర్మన్ విద్యాసాగర్, కె.ఎస్.ప్రసాదు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ఎపిటిఎఫ్ నాయకులు హృదయరాజు, ఉద్యోగ సంఘాల నాయకులు సూర్యనారాయణ, ఫణి పేర్రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల బాంబు!

- త్వరలో ధరల బాదుడు తప్పదా?
- కాంప్లెక్స్‌ల రేట్లు పెంచిన కంపెనీలు

- బస్తాపై రూ.50-100
- మోడీ సర్కార్ సబ్సిడీ నిరాకరించిన ఫలితం
- ముడి పదార్థాల దిగుమతులపై జిఎస్‌టి తగ్గినా మోతే
- ఫలాలు కంపెనీల ఖాతాలోకి
- రాష్ట్ర రైతాంగంపై రూ.300 కోట్ల అదనపు భారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

దీపావళి వేళ రైతాంగంపై ఎరువుల బాంబు పేలనుందా? తాజా పరిణామాలు చూస్తే ధరలు మళ్లీ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. కాంప్లెక్స్ ఎరువుల రేట్లు రకాన్ని బట్టి 50 కిలోల బస్తాపై రూ.50 నుంచి 100 అదనంగా కంపెనీలు పెంచుతున్నాయి. ఈ పెరిగిన ధరలు తక్షణం అమల్లోకి వస్తాయి. ప్రభుత్వ విధానాలతో అసలే సాగు ఖర్చులు తడిసి మోపెడవుతూ, పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా కనీస మద్దతు ధర సైతం రాని దుస్థితిని చవిచూస్తున్న రైతాంగంపై ఎరువుల ధరల బాదుడు మరింత ఆర్థికభారం మోపుతుంది. రబీ సాగు చేపట్టిన అన్నదాతలపై ఈ దెబ్బపడనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ధరల్లో హెచ్చు తగ్గులు, డాలర్‌తో మన రూపాయి మారకం విలువ అంతకంతకూ క్షీణిస్తున్నందున ఉత్పత్తి వ్యయం పెరిగిందని, అందువల్ల రేట్లు పెంచుతున్నామని దేశంలోని ప్రముఖ కంపెనీలు నిర్ణయానికొచ్చాయి. కేంద్రప్రభుత్వం నియంత్రణలో ఉన్న ఇఫ్కో, క్రిభ్‌కో తదితర సంస్థలు సైతం ఎరువుల ధరల పెంపునకు సై అన్నట్లు సమాచారం. పెంచిన ధరల వివరాలను తమ డీలర్లకు తెలియపర్చినట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కంపెనీలు కొత్త ధరల ప్రతిపాదనలను ఇప్పటికే అందజేశాయి.

రాయితీ ఇవ్వనందునే..

యూరియా మినహా ఎన్,పి,కె (నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం) ఎరువులకు పోషకాధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) పథకాన్ని మోడీ ప్రభుత్వం అమలుచేస్తోంది. ప్రతి ఆర్నెళ్లకోమారు ఎన్,పి,కె ఎరువులకు సర్కారు ఇచ్చే రాయితీ వాటా ఎంతనో నిర్ణయిస్తుంది. ధరలు పెరిగినప్పుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రాయితీని పెంచిన పక్షంలో వారికి ధరలు పెరగవు. కానీ ప్రభుత్వం రాయితీని తగ్గించుకునే పనిలో పడింది. పైగా ఎరువుల వాడకాన్ని రైతులతో తగ్గింపజేసి రాయితీ నిధులను తగ్గించుకోవాలని చూస్తోంది. ప్రభుత్వం రాయితీని పెంచేందుకు ఇష్టపడకపోవడంతో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయానికి తగ్గట్టు ధరలు పెంచుకుంటూ పోతున్నాయి.

జిఎస్‌టి ఫలాలన్నారు!

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎరువుల తయారీ ముడిపదార్థాలపై ఇంతకు ముందు జిఎస్‌టి 18 శాతం ఉండగా, ఇప్పుడు రెండు శ్లాబులతో ఐదు శాతానికి తగ్గింది. జిఎస్‌టిని అంతగా తగ్గించినప్పుడు ఆ మేరకు ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు ధరలు తగ్గాలి. అందుకు విరుద్ధంగా ఎరువుల ధరలు పెరిగాయి. కంపెనీలు మాత్రం జిఎస్‌టి తగ్గినా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి పదార్థాల ధరలు హెచ్చుగా ఉన్నాయని వాదిస్తున్నాయి. ఏతావాతా జిఎస్‌టి ఫలాలు కంపెనీలకు తప్ప రైతులకు కాదని తేలిపోయింది.

రబీ సాగుదార్లపై 180 కోట్ల అదనపు భారం

ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఏటా ఖరీఫ్, రబీ కలుపుకొని 15 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తున్నారు. పెరిగిన ధరల వలన ఏడాదికి రూ.250-300 కోట్ల అదనపు భారం వారిపై పడుతుందని అంచనా. పెరిగిన రేట్లు తక్షణం అమల్లోకి వస్తున్నందున ప్రస్తుత రబీ సాగుదార్లపై రూ.180 కోట్ల వరకు అదనంగా భారం పడుతుంది. మోడీ ప్రభుత్వం చేపట్టిన తాజా జిఎస్‌టి సంస్కరణల ఫలాలు ప్రజలకే అందుతున్నాయంటూ రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలతో టిడిపి కూటమి ప్రభుత్వం హోరెత్తిస్తూ, దసరా- దీపావళి పండగలను ఒకేసారి చేసుకోవాలంటున్న వేళ రైతులకు ఎరువులతో వారి వీపు విమానం మోత మోగుతోంది.

పెరిగిన ధరలు (రూపాయల్లో)

ఎరువు పేరు	పాత ధర	పెరిగినధర	వ్యత్యాసం
10-26-26	1,800	1,900	100
20-20-013	1,350	1,450	100
24-24-0	1,800	1,900	100
14-35-14	1,850	1,900	50
16-16-16	1,600	1,650	50
15-15-15-09	1,600	1,650	50

ఎన్నికల వేళ.. ఎన్‌డిఎకు ఎదురుదెబ్బ!

- ఎల్‌జెపి నామినేషన్‌ను తిరస్కరించిన ఇసి

5

16 ఏళ్లుగా పనిచేస్తోన్న పార్ట్‌టైమ్ లెక్చరర్లను తొలగించొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్, కాలేజీల్లో పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా 16 ఏళ్ల నుంచి పనిచేస్తున్న వాళ్లను తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు తొలగించరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులైన సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శులను ఆదేశించింది. విచారణను నవంబరు 17కు వాయిదా వేసింది. తాము గత 16 ఏళ్ల నుంచి పార్ట్‌టైమ్ విధానంలో పనిచేస్తుంటే ఇప్పుడు ప్రభుత్వం ఏకపక్షంగా తొలగిస్తోందంటూ దాఖలైన పలు పిటిషన్లను జస్టిస్ న్యాపతి విజయ్ విచారించి మధ్యంతర ఆదేశాలిచ్చారు. తమ సేవలను క్రమబద్ధీకరించేందుకు, రెగ్యులర్ సిబ్బందితో సమాన వేతనాలిచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించిందని పిటిషనర్ల తరపు న్యాయవాది మాధవి వాదించారు.

ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచొద్దు

- తక్షణం ఆ చర్యలను విడనాడాలి
- ప్రైవేటురంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి
- సిపిఎం లోక్‌సభ పక్షనేత, డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్
- విశాఖలో 'ప్రభుత్వ రంగం - సామాజిక న్యాయం' సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న రాధాకృష్ణన్, వేదికపై వి.శ్రీనివాసరావు, సిహెచ్.నర్సింగరావు, మాల్యాద్రి తదితరులు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దానికి మిత్రులుగా ఉన్న రాజకీయ పార్టీలు బలహీనపరిచే చర్యలను తక్షణమే విడనాడాలని సిపిఎం లోక్‌సభ పక్షనేత, దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ విశాఖలో డిసెంబరు 31 నుంచి 2026 జనవరి 4 వరకూ జరుగుతున్న నేపథ్యంలో సిఐటియు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీల సంయుక్తాధ్వర్యాన 'ప్రభుత్వరంగం - సామాజిక న్యాయం' అనే అంశంపై విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. సిఐటియు 18వ జాతీయ మహాసభ ఆహ్వాన సంఘం కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ దీనికి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా పనిచేశాయన్నారు. అవి బలంగా ఉండడం వల్లే దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, వికలాంగులు, బడుగు, బలహీనవర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. నవరత్నాలుగా ఉన్న పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా ధారాదత్తం చేయడానికి పాలకవర్గాలు 25 ఏళ్ల నుంచి కుట్రలు చేస్తూనే ఉన్నాయన్నారు. ప్రైవేట్‌రంగం ద్వారానే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్న భ్రమలు నేడు తొలగిపోయాయని తెలిపారు. కేంద్రంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం తనకు నచ్చిన వారికి ప్రభుత్వరంగ సంస్థలను, సహజ వనరులను, దేశ సంపదను కట్టబెడుతోందని మిగతా 2లో

'విద్యుత్' సమస్యల పరిష్కారం కోసం

దశలవారీ పోరాటాలు

- ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రకటన
- ప్రధాన డిమాండ్లతో పాటు కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి
- హామీలు నెరవేరకుండా సమ్మె విరమించడం అన్యాయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యుత్ కార్మికుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించే వరకు దశల వారీగా పోరాటాలు చేస్తామని ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రకటించింది. అవసరమైతే నవంబరు నెలలో ఛలో విద్యుత్‌సౌధ కార్యక్రమం చేపడతామని తెలిపింది. ఆలోగానే కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులకు కూడా న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఎపి విద్యుత్తు ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఛైర్మన్ పోతులూరి సుదర్శన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ వెన్నపూస సుబ్బిరెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన డిమాండ్లైన సంస్థలో విలీనం, డైరెక్ట్ పేమెంట్, సమాన పనికి సమాన వేతనంలాంటి అంశాలపైన ఎలాంటి నిర్దిష్ట హామీలేకుండా విద్యుత్తు జెఎసి సమ్మెను విరమించడం అన్యాయమని ఈ ప్రకటనలో వారు తెలిపారు. చర్చల పేరుతో విద్యుత్తు యాజమాన్యంతో పాటు జెఎసి కూడా కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని తెలిపారు. సమ్మె విరమణతో కాంట్రాక్టు కార్మికుల ఆశలు అడియాశలయ్యాయన్నారు. కాంట్రాక్టు కార్మికులను విలీనం పేరుతో ఊరించి చివరికి ఉసూరుమనిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. విలీనం ప్రక్రియపై అనేక సార్లు కమిటీలు వేశారని, కమిటీల పేరుతో కాలయాపనే తప్ప వరిగేది ఏమీ లేదన్నారు. విద్యుత్తు సంస్థల్లో పర్మినెంట్ ఉద్యోగులతో మిగతా 5లో

22న బంగాళాఖాతంలో అల్పపీడనం

- 23న వాయుగుండంగా మారే అవకాశం
- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం విస్తరించినందున ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 19న శ్రీకాకుళం, విజయనగరం, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

నెల్లిమర్లలో 49.7 మిల్లీమీటర్ల వర్షపాతం

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం పలు ప్రాంతాల్లో వర్షపాతాలు నమోదయ్యాయి. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 49.7 మిల్లీమీటర్లు, కృష్ణా జిల్లా ఘంటశాలలో 44.7, తిరుపతి జిల్లాలో 27.7 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

పిజి వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిజి వైద్య విధానంలో కొత్తగా 106 సీట్లు భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి) ఇచ్చిన సమాచారం మేరకు 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 106 సీట్లు కొత్తగా వచ్చాయన్నారు. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్తీషియా-12, రేడియాలజీలో-4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసిందన్నారు. ఇందులో మచిలీపట్నం-12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు-4 చొప్పున 5 కొత్త కళాశాలలకు సీట్లు కేటాయించిందన్నారు. పాత కళాశాలలకు మిగతా సీట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుపతి స్విమ్స్‌కు పిజి విద్యలో మరో 13 సీట్లకు ఎన్ఎంసి ఆమోదం తెలిపిందన్నారు.

కెఎల్ శాట్2 ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాసవర్మ, కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సారదివర్మ, డాక్టర్ శ్రీకావ్య తదితరులు

నింగిలోకి కెఎల్ శాటిలైట్లు

- యూనివర్శిటీ ప్రాంగణం నుండే ప్రయోగం
- అనంతరం సురక్షితంగా లాంచ్ ప్యాడ్‌పైకి
- హాజరైన కేంద్ర మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

వాతావరణంలో మార్పుల అధ్యయనం కోసం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు రూపొందించిన మూడు ఉపగ్రహాల ప్రయోగం విజయవంతమైంది. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున 5.45 గంటలకు వీటిని నింగిలోకి పంపించారు. తొలుత అత్యంత తక్కువ బరువు కలిగిన కెఎల్ జాక్ ఉపగ్రహాన్ని పీకో బెలూన్ సాయంతో కేంద్ర మంత్రి భూపతిరాజు మిగతా 2లో

మంటల్లో చిక్కుకున్న కంటైనర్

టైరు పేలి... దగ్ధమైన కంటైనర్

- కాలిబూడిదైన న్యూస్ ప్రింట్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

న్యూస్ ప్రింట్‌తో వస్తున్న కంటైనర్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కంటైనర్‌తో పాటు న్యూస్ ప్రింట్ పూర్తిగా కాలిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... చెన్నై నుంచి గుంటూరు జిల్లా మంగళగిరికి న్యూస్ ప్రింట్‌తో వెళ్తున్న కంటైనర్ బాపట్ల జిల్లా మార్టూరు పరిధిలోని తాతపూడి- రాజుపాలెం మధ్య జాతీయ రహదారిపై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా డీజిల్ ట్యాంకు పేలడంతో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే కంటైనర్‌కు మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ వాహనం దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. మంటలు భారీగా వ్యాపించడంతో కంటైనర్, అందులోని న్యూస్‌ప్రింట్ కాలి బూడిదైంది. చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

వెంటనే యుద్ధం ఆపండి

- జెలెన్‌స్కీతో భేటీ అనంతరం ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ : ఉక్రెయిన్ - రష్యాల యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీతో భేటీ అనంతరం అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు వెంటనే యుద్ధం ముగించాలని పిలుపునిచ్చారు. యుద్ధం ముగింపు అంశంపై వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీతో ట్రంప్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఇరుదేశాలు వెంటనే యుద్ధం ఆపేయాలని పిలుపునిచ్చారు. ఇరువైపులా దళాలు ఇంటికి తిరిగి వెళ్లాలని ఆకాంక్షించారు. జెలెన్‌స్కీతో భేటీ చాలా సానుకూలంగా, ఆసక్తికరంగా జరిగిందని ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరు దేశాలు యుద్ధం ముగింపునకు ముందుకురావాలని ఉద్ఘాటించారు. ఇప్పటికే యుద్ధంలో అనేకమంది రక్తం చిందించారని వ్యాఖ్యానించారు. దీన్ని ముగించాలని జెలెన్‌స్కీ, పుతిన్ కూడా కోరుకుంటున్నారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు వారిరువురూ కలిసి ఉండాలని కోరారు. ఘర్షణల్లో ప్రతీవారం వేలాదిమంది ఊచకోతకు గురవుతున్నారని, ఇకనైనా ఇలాంటివి ఆపాలని వ్యాఖ్యానించారు. ఇకపై కాల్పులు, మరణాలు, యుద్ధం కోసం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయడం వంటివి ఉండబోవన్నారు. తాము దీన్ని ముగిస్తామన్నారు. ఇక, హంగేరీలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి ట్రంప్ సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో జెలెన్‌స్కీ కూడా పాల్గొంటారా అనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ట్రంప్ తెలిపారు. అయితే, అలా జరిగితే అది మంచి సమావేశం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా.. యుద్ధం ముగింపునకు సమయం ఆసన్నమైందని ట్రంప్‌తో భేటీ అనంతరం జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కీలక అంశాలపై ఇద్దరం చర్చలు జరిపామన్నారు. యుద్ధం ప్రారంభించిన రష్యా ఉద్దేశపూర్వకంగానే దీన్ని పొడిగిస్తుందని ఆరోపించారు. దీన్ని వెంటనే ముగించాలని కోరారు. దీనికి సంబంధించి అమెరికా చేస్తున్న ఒత్తిడిపై నమ్మకంగా ఉన్నామన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

అసమానతను పెంచే విధానాలను ప్రతిఘటించాలి

ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే

"సమాజపరంగా, కుటుంబపరంగా అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ- మహిళలు నేడు అంతరిక్షం వరకూ ఎదిగి, తమ శక్తియుక్తులను ప్రపంచానికి చాటారు. కానీ, నేడు పాలకులు అవలంబిస్తున్న విధానాలు ... మహిళా ఉద్యమం పోరాడి సాధించుకున్న హక్కులను, మహిళాశక్తి విజయాలను నాశనం చేసే విధంగా మారుతున్నాయి. మహిళలను మనువాద మౌఢ్యంలోకి నెట్టే వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అసమానతలను సరిచేయాల్సింది పోయి వాటిని మరింత పెంచేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారు. ప్రశ్నించటం ద్వారా ఈ పరిస్థితులను మార్చటానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలి." అని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే అన్నారు. ఈనెల 13 నుంచి 15 వరకూ అనంతపురంలో జరిగిన ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలకు హాజరైన సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి' ప్రతినిధి కె హేమలత తో మాట్లాడారు. ఆ వివరాలు క్లుప్తంగా ...

పని గంటల పెంపు అనేది మహిళలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?

కార్మిక పోరాటాల ఫలితంగా 8 గంటల పనివిధానం వచ్చింది. ఇప్పుడు పనిగంటలు పెంచడమంటే కార్పొరేట్ లాభాలను పెంచడం. ఇంతకముందు ఓవర్‌టైమ్ చేస్తే కార్మికులు అదనపు వేతనం పొందేవారు. ఇప్పుడా అవకాశం ఉండదు. అంటే కార్మికుల శ్రమను కార్పొరేట్లు అధికారికంగా దోచుకుంటారు. అసంఘటిత రంగంలో అత్యధికంగా ఉన్న మహిళలు ఈ దోపిడికి గురవుతారు. దీనివల్ల మహిళలు రెండు విధాలుగా నష్టపోతారు. మహిళలు 12 గంటల పని తర్వాత ఇంటికి వెళ్లి మరో 5 గంటల పాటు ఇంటిపని చేయడం వల్ల శారీరకంగా అలసిపోతారు. తద్వారా అనారోగ్యానికి గురౌతారు. చాలామంది ఈ ఒత్తిడితో మానసికంగా కృంగిపోయి ఉద్యోగాలను వదిలివేస్తారు. అంటే మహిళా నిరుద్యోగం పెరుగుతుంది. రెండవది మహిళలు ఆర్థికంగా కృంగుబాటుకు లోనౌతారు. మహిళ వంటింటికే పరిమితమన్న ఆర్‌ఎస్‌ఎస్ మనువాద భావనలోకి నెట్టబడుతుంది. దీనిని ఐద్వా వ్యతిరేకిస్తోంది.

మణిపూర్‌లో మహిళల పరిస్థితి ఎలా ఉంది?

మణిపూర్‌లో దాడులకు గురై నివాసాలు కోల్పోయిన బాధిత మహిళలు చాలామంది ఉన్నారు. అక్కడున్న గిరిజన, మైదాన ప్రాంతాల్లో ఐద్వా బృందం పర్యటించింది. పోలీసులు, ఆర్మీ అధికారులు అక్కడే ఉన్నా వారంతా ప్రభుత్వాలకు కొమ్ముకాస్తున్నారు. అలాంటి సందర్భాల్లో ఏవిధంగా మహిళలకు న్యాయం జరుగుతుంది? అక్కడ జరుగుతున్న హింస వల్ల అటు కుకీలతో పాటు ఇటు మైతీ మహిళలు ఇబ్బందులకు గురౌతున్నారు. మహిళలు ఉపాధి కోల్పోయారు.

ఇప్పటికీ చాలామందికి పునరావాసం అందలేదు. అక్కడ శాంతి నెలకొల్పాలని, భద్రతాచర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కలిసి విన్నవించాం. సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్న వారికి ఐద్వా కార్యకర్తలు సహాయ కార్యక్రమాలు చేశారు. మణిపూర్ పరిస్థితులను సరిదిద్దాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. ముఖ్యంగా బాధిత మహిళలకు ధైర్యాన్ని, ఆసరాను ఇవ్వాల్సిన అవసరం ఉంది.

డ్రగ్స్, మత్తు పదార్థాల ప్రభావం మహిళలపై ఎలా ఉంది?

మహిళలు మత్తు పదార్థాలను వినియోగించకపోయినా వారిపై వాటి ప్రభావం పడుతోంది. డ్రగ్స్, గంజాయికి బానిసలైన వ్యక్తులున్న కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్న మౌతున్నాయి. మాదకద్రవ్యాలు సేవించిన వ్యక్తి గృహాల్లో హింసకు పాల్పడతాడు. డబ్బు కోసం ఇంట్లో ఉన్న వస్తువులను అమ్మేయడం, మహిళలపై దాడులకు పాల్పడటం వంటి వాటి వల్ల మహిళలు మానసిక ఆందోళన కు లోనౌతున్నారు. మరోవైపు నార్కొటిక్ అధికారులు పెద్దఎత్తున డ్రగ్స్ పట్టుకున్నారంటూ వార్తల్లో వింటున్నాం. కానీ వాస్తవానికి పెద్ద పెద్ద నగరాల్లోనే కాదు చిన్న చిన్న ప్రాంతాల్లోనూ, కళాశాలలు, పాఠశాలల బయట కూడా గంజాయి అమ్ముతున్నారు. ఇది పెద్ద నెట్‌వర్క్. దీన్ని విచ్ఛిన్నం చేయాలి. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మహిళాసంఘంగా మేము డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాం. బానిస యువతను డి ఎడిక్షన్ సెంటర్లో చేర్పిస్తున్నాం.

దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని నివేదికలు వస్తున్నాయి. దీనిపై ఏం చెబుతారు?

దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని, తద్వారా మహిళా నిరుద్యోగం పెరిగిందని నివేదికలు చెబుతున్నాయి. మహిళా సాధికారత గురించి మాట్లాడే మోడీ.. బేటీ బచావో బేటీ పడావో అంటూ నినాదాలు ఇస్తుంటారు. వాస్తవ చర్యలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. మహిళా శక్తి అభివృద్ధికి తోడ్పతానంటారు కానీ, రేపిస్టులకు మద్దతు ఇస్తుంటారు. అనేక సందర్భాల్లో అది రుజువైంది. రెజ్లర్ వినేష్ ఫోగట్‌ను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ కుమారుడికి పార్లమెంటులో స్థానం ఇచ్చారు. మాటలకు, చేతలకు పొందని కుదరని పాలకుల తీరును ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి. ప్రతిఘటించాలి.

నాగార్జున కొండపై బ్యాటరీ వాహనంలో ప్రయాణిస్తున్న గవర్నర్

'సాగర్'లో గవర్నర్ కుటుంబం పర్యటన

- నేడూ కొనసాగనున్న సందర్శన

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (పల్నాడు జిల్లా)

నాగార్జున సాగర్‌లోని పర్యాటక కేంద్రాలను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సందర్శించారు. గవర్నర్‌కు గౌతమ బుద్ధుని ప్రతిమను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్, ఆయన కుటుంబం లాంచీలో ప్రయాణించి బుద్ధుని మ్యూజియంను, అందులోని పురాతన శిల్పాలను, ప్రతిమలను తిలకించింది. రాతి పనిముట్లు, మట్టి కుండలు, తొమ్మిది అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధ శాల, స్నానాల గట్టును సందర్శించింది. నాగార్జున కొండ చరిత్ర గురించి గవర్నర్‌కు మ్యూజియం క్యూరేటర్ కమల్ హాసన్ వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఈ మ్యూజియం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తాయని గవర్నర్ చెప్పారు. రాష్ట్రంలో బుద్ధవనం ఏర్పాటుకు బౌద్ధ మతగురువు ముందుకు వచ్చారని, ఇందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం గవర్నర్ హిల్ కాలనీలో విజయ విహార్‌కు చేరుకొని అక్కడ బస చేశారు. ఆదివారం ఉదయం అనుపు, ఎత్తిపోతల పర్యాటక కేంద్రాలను గవర్నర్ సందర్శించనున్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా త్రివిధ దళాలు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా ఎస్‌పి కృష్ణారావు, గురజాల డిఎస్‌పి జగదీష్, ఆర్‌డిఒ మురళీకృష్ణ, సాగర్ ఎస్ఐ అశోక్, నాగార్జున శిల్పకళ నిర్వాహకుడు చెన్నుపాటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

- 23 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- ఎపి కల్లుగీత కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కల్లుగీత వృత్తిపై ప్రభుత్వం తమ వైఖరి స్పష్టం చేయాలని, కల్తీ మద్యం కేసును సిబిఐతో దర్యాప్తు చేయించాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి డిమాండ్ చేశారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శనివారం రాష్ట్ర కమిటీ సమావేశం సంఘం అధ్యక్షులు వాక రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్లుగీత వృత్తిని పరిశ్రమగా అభివృద్ధి చేయాలని, గీతవృత్తి ఆధునీకరణకు నిపుణులతో అధ్యయన కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23 నుంచి నవంబరు 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎర్ర దేవుడు, కామన మునుస్వామి, కావడి పాండు, దుబ్బాక కోటేశ్వరరావు, జుత్తిగ సంతోష్‌కుమార్ పలగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చెన్ నింగ్ యాంగ్ కన్నుమూత

బీజింగ్ : ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత చెన్ నింగ్ యాంగ్ (103) అనారోగ్యంతో బీజింగ్‌లో శనివారం ఉదయం కన్నుమూశారు. ఈ విషయాన్ని రాష్ట్ర వార్తా సంస్థ జిన్హువా వెల్లడించింది. చెన్ నింగ్ యాంగ్ 1922లో తూర్పు చైనాలోని అన్హుయ్ ప్రావిన్స్‌లోని హెఫీలో జన్మించారు. ఈయన చైనీస్ - అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త. చెన్ నింగ్ ప్రాథమిక కణ భౌతిక శాస్త్రంలో గణాంక మెకానిక్స్, సమరూప సూత్రాలపై పనిచేశారు. ఈయనకు 1957లో నోబెల్ బహుమతి వరించింది. భౌతిక శాస్త్రంలో ఈయన నోబెల్ బహుమతిని సుంగ్-డావో లీతో పంచుకున్నారు.

42 శాతం కోటా కోసం తెలంగాణ బంద్ విజయవంతం

- బిసి రిజర్వేషన్లపై బిజెపి దొంగాట
- లెఫ్ట్, టిజెఎస్, ప్రజాసంఘాల ర్యాలీలో వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల పట్ల బిజెపి దొంగాట ఆడుతోంది. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలపటమేగాక.. రిజర్వేషన్లకు అనుకూలమంటూ మోసం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది. తెలంగాణ శాసనసభలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించకుండా ఉద్దేశపూర్వకంగానే దాన్ని తొక్కిపట్టారు. ఇది అప్రజాస్వామిక చర్య. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం.' అంటూ వామపక్ష పార్టీలతో పాటు తెలంగాణ జనసమితి, అరుణోదయ, ప్రజాసంఘాల నేతలు స్పష్టం చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని నారాయణ గూడ చౌరస్తా నుంచి అబిడ్స్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సుల్తాన్‌బజార్, కోఠి, కింగ్‌కోఠి మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా అబిడ్స్ చౌరస్తాలో నిర్వహించిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు కె నారాయణ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ కార్యదర్శివర్గ సభ్యులు హన్మేష్, న్యూడెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యులు కె గోవర్ధన్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, న్యూడెమోక్రసీ (చంద్రన్న) నాయకులు ఆరెల్లి కృష్ణ తదితరులు మాట్లాడారు.

నారాయణ గూడ చౌరస్తా నుంచి ర్యాలీ చేపట్టిన లెఫ్ట్, టిజెఎస్, ప్రజాసంఘాల నాయకులు

జాన్ వెస్లీ మాట్లాడుతూ... బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సిద్ధంగా లేని గవర్నర్ దానిపై కనీసం చర్చించేందుకు కూడా ఇష్టపడటం లేదని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ కేంద్రానికి అనుకూలంగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర బంద్‌కు మద్దతిచ్చిన బిజెపి కేంద్రంలో మాత్రం రిజర్వేషన్లను అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూనంనేని మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ రక్తంలోనే ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేషన్ల వ్యతిరేకత ఉందని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి అన్ని పార్టీలను కలుపుకుని ఢిల్లీకి తీసుకుపోవాలని సూచించారు. కె నారాయణ మాట్లాడుతూ... న్యాయబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లకు బిజెపి మోకాలడ్డుతోందని చెప్పారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. రిజర్వేషన్ల పట్ల ఢిల్లీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్‌సిఆర్‌బి నివేదికల ప్రచురణలో జాప్యం

- 2023 రిపోర్ట్ గత నెలలో విడుదల
- రెండేండ్లు జాప్యం - పారదర్శకత లోపించిన డేటా
- సమాచార పరిశీలన, క్రోడీకరణ కారణం : కేంద్ర హోం శాఖ

న్యూఢిల్లీ : రెండు సంవత్సరాల ఆలస్యంగా ప్రచురితమైన 2023వ సంవత్సరపు జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదికలో పారదర్శకత లోపించింది. దేశంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందన్న విషయాన్ని ఈ నివేదికలో వివరిస్తారు. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 2023లో జరిగిన నేరాలకు సంబంధించిన సమాచారాన్ని గత నెలలో విడుదల చేశారు. 2021లో జరిగిన నేరాల నివేదికను బయటపెట్టడానికి 14 నెలలు పట్టింది. 2023 నివేదిక అయితే రెండు సంవత్సరాల తర్వాత విడుదలైంది. డేటాను పరిశీలించడం, దానిని క్రోడీకరించడానికి సమయం పడుతుందని కేంద్ర హోం శాఖ షరా మామూలుగా వివరణ ఇచ్చింది.

సమాచారాన్ని అందించడంలో జరిగే జాప్యం పారదర్శకతను దూరం చేస్తుంది. సమాచారం పబ్లిక్ డొమైన్‌లో పెట్టే సమయానికి దానిపై ఎవరికీ ఆసక్తి ఉండదు. విద్వేషపూరిత నేరాలు, కస్టడీలో హింస, నిరసనల అణచివేత... వంటి వాస్తవాలన్నింటికీ కాలదోషం పడుతుంది. ఎన్‌సిఆర్‌బి మౌనం తటస్థంగానో లేదా నిస్పాక్షికంగానో ఉండాలి. కానీ అది వ్యూహాత్మకంగా ఉంటోంది. 2023 నివేదిక బయటికి వచ్చే సరికే దేశంలో రెండు సార్వత్రిక ఎన్నికలు జరిగిపోయాయి. దేశంలో మతపరమైన హింసాకాండ పెరిగిపోయింది. 2023 నివేదిక ప్రకారం జమ్మూకాశ్మీర్‌లో రాజద్రోహం కేసులేవీ నమోదు కాలేదు. మతపరమైన హింసకు సంబంధించిన కేసులూ లేవు. అయితే ఈ ప్రాంతంలో భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడం, పబ్లిక్ సేఫ్టీ చట్టం కింద ప్రజలను పెద్ద ఎత్తున అరెస్ట్ చేయడం, ఇంటర్నెట్ సౌకర్యాన్ని తరచూ నిలిపివేయడం జరిగింది.

మహారాష్ట్రలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఉపా, రాజద్రోహం చట్టాల కింద విచారణలు జరిగాయి. కానీ 2023లో ఉపా కింద పరోక్షంగా ఓ విచారణ మాత్రమే జరిగిందని, రాజద్రోహానికి సంబంధించి ఒక్క కేసే నమోదైందని నివేదిక వివరించింది. ఆ ఏడాది కనీసం 12 ఉపా/రాజద్రోహం ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని స్వతంత్ర పరిశీలకులు, మీడియా సంస్థలు తెలిపాయి. ఇక్కడ గమనించాల్సిన మరో ముఖ్య విషయమేమంటే నివేదికలో ద్వేషపూరిత నేరాలు, దాడికి సంబంధించి సమాచారమే లేదు. కానీ దేశంలో జరిగిన ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన ఘటనల్లో బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల వాటా 50 శాతానికి పైగా ఉన్నదని ఇండియా హేట్ ల్యాబ్ తాజా నివేదిక వివరించింది. దేశవ్యాప్తంగా మహిళలపై 0.7 శాతం, చిన్నారులపై 9.2 శాతం నేరాలు పెరిగాయని ఎన్‌సిఆర్‌బినివేదిక పేర్కొన్నది. అయితే మీడియా కథనాల ప్రకారం... మహిళలపై జరుగుతోన్న నేరాల్లో ఎక్కువ భాగం గృహహింసకు సంబంధించినవే. ఆ తరహా కేసులు 31.4 శాతం నమోదయ్యాయి. చిన్నారులను లైంగికంగా వేధించిన కేసులు కూడా గణనీయంగానే వచ్చాయి.

నిండు గర్భిణి దారుణ హత్య

- మామ ఘాతుకం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కొడుకు వేరే సామాజిక తరగతికి చెందిన యువతిని ప్రేమ పెండ్లి చేసుకోవడం ఇష్టంలేని తండ్రి.. పగ పెంచుకుని.. నిండు గర్భిణిగా ఉన్న కోడలిని గొడ్డలితో నరికి చంపాడు. ఈ దారుణ ఘటన తెలంగాణ రాష్ట్రంలోని కుమురం భీం - ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గెర్రె గ్రామానికి చెందిన శివార్ల శేఖర్ (బిసి), ఎదురింటి రాణి (ఎస్‌టి) ప్రేమించుకున్నారు. వేర్వేరు సామాజిక తరగతులు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదు. అయినా, వారిద్దరూ పెళ్లి చేసుకుని యువతి తల్లిదండ్రుల ఇంట్లోనే ఉంటున్నారు. ఇది శేఖర్ తండ్రి సత్తయ్యకు ఇష్టం లేదు. సత్తయ్య శేఖర్ ఎదురుపడ్డప్పుడల్లా కులం తక్కువ అమ్మాయిని చేసుకున్నావంటూ దుర్భాషలాడేవాడు. ఊరిలో పరువు పోయిందని గొడవ పడుతుండేవాడు. రాణి ప్రస్తుతం నిండు గర్భిణి. శనివారం శేఖర్ తన అత్తమామతో కలిసి సమీప అడవిలోకి కట్టెల కోసం వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన సత్తయ్య.. ఇంట్లో ఒంటరిగా ఉన్న కోడలు రాణి వద్దకెళ్లి గొడ్డలితో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. రేపోమాపో పండంటి బిడ్డకు జన్మనివ్వాల్సిన నిండు గర్భిణి హత్యకు గురవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి చెన్నయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగజ్‌నగర్ డిఎస్‌పి వహిదొద్దీన్, సిఐ కుమారస్వామి, పెంచికల్‌పేట్ ఎస్ఐ అనిల్, తహశీల్దార్ మునావర్ శేరిఫ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడు సత్తయ్య పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

పోలీసు స్టేషన్‌కు చేరుకున్న మహిళలు

చిట్టీల సొమ్ముతో నిర్వాహకులు పరార్

- పోలీస్ స్టేషన్‌లో మహిళల ఆందోళన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

చిట్టీల పేరుతో ప్రజల నుంచి సొమ్ములు వసూలు చేసిన నిర్వాహకులు ఆ సొమ్ముతో పరారయ్యారు. దీంతో, బాధిత మహిళలు గుంటూరులోని నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఆందోళనకు దిగారు. గుంటూరులోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 100 మంది నుంచి రూ.2 కోట్ల వరకు వసూలు చేసి ఇళ్లకు తాళాలు వేసి పారిపోయారని బాధితులు పోలీసులకు తెలిపారు. చిట్టీల నిర్వాహకురాలు అన్నపూర్ణ అలియాస్ చిన్నారి, నర్సమ్మ, నాని, సాయి అనే నలుగురు తమను మోసం చేశారని, వారిపై చర్యలు తీసుకుని తమ సొమ్ము తమకు ఇప్పించాలని బాధిత మహిళలు కోరారు. ఏటి అగ్రహారం 13వ లైనుకు చెందిన బాధితులు ఎక్కువ సంఖ్యలో పోలీసుస్టేషన్‌కు తరలివచ్చారు. మహిళలలో పాటు పురుషులు కూడా ఉన్నారు. చిట్టీల నిర్వాహకులను పట్టుకుని విచారిస్తామని, బాధితులకు తగిన న్యాయం చేస్తామని పోలీసు అధికారులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ట్రంప్ సుంకాలను నిరసిస్తూ రేపు దిష్టిబొమ్మల దహనం

- వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలను నిరసిస్తూ సోమవారం (20వ తేది) రాష్ట్ర వ్యాప్తంగా దిష్టిబొమ్మలు తగలబెట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎపి వ్యవసాయకార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుంకాలు విధిస్తున్న అమెరికాని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కనీసం ప్రశ్నించకపోవడం దేశ ప్రజలను అవమానించడమేనని చెప్పారు.

రాష్ట్రంలో బలవంతపు భూసేకరణ ఆపాలని, 2013 చట్టాన్ని అమలు చేయాలని వ్యకాస నేతలు డిమాండ్ చేశారు. భూసేకరణ చేసిన ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ రూ.10లక్షలు ఇవ్వాలని ఇటీవల జరిగిన తమ సంఘ విస్తృత స్థాయి సమావేశం పిలుపునిచ్చిందని తెలిపారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రంలో 32 కేంద్రాల్లో సుమారు 3లక్షల ఎకరాలు ప్రభుత్వం రెండు, మూడు పంటలు పండే భూములను అదాని, అంబాని, కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. వేలాది ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెడుతుంటే ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకు పనులు లేక ఉపాధి దెబ్బతిని పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారు.

ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచొద్దు

మొదటిపేజి తరువాయి

వివరించారు. ఉద్యమాలు జరుగుతున్న చోట, కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఉన్న దగ్గర ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోగలుగుతున్నామన్నారు. ఆంధ్రాలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూటికి నూరు శాతం అమ్మేస్తామని ప్రకటించిన నాటి నుంచీ ఇక్కడ ప్రజలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించడంతో నాలుగేళ్లుగా ప్రైవేటీకరణ చేయలేకపోయిందని తెలిపారు. నేడు ఎపి ప్రభుత్వం ఎన్‌డిఎ కూటమిలో ఉండడంతో మరింత దూకుడుగా వ్యవహరిస్తూ స్టీల్‌ప్లాంట్‌ను ముక్కలు ముక్కలుగా చేసే ప్రయత్నాలను సైతం కార్మికవర్గం అడ్డుకోవడాన్ని అభినందించారు. కార్పొరేట్ సంస్థలు లాభాలే పరమావధిగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పాలకులు కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. వాటిని అడ్డుకునే విధంగా కార్మికవర్గంతో కలిసి బడుగు బలహీనవర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

దళిత్ శోషన్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడిని రాజ్యాంగంపై దాడిగా చూడాలన్నారు. విశాఖ, బెంగళూరు, హైదరాబాదు వంటి నగరాలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమే అభివృద్ధి జరిగాయని గుర్తు చేశారు. చంద్రబాబు తానే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చెబుతుంటారని, 2000 సంవత్సరానికి ముందే అక్కడ అనేక పరిశ్రమలు ఉన్నాయని వి.శ్రీనివాసరావు గుర్తుచేశారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకున్న వారు విదేశాల్లోని ప్రైవేట్ కంపెనీల్లో పనిచేస్తున్నారని, వారిని ప్రభుత్వం ఉపయోగించుకుని ఉంటే దేశ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉండేదని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్లకు మోడీ సర్కారు కారుచౌకగా కట్టబెడుతోందన్నారు. జిఎస్‌టి తగ్గింపు పేరుతో జరుగుతున్న ప్రచారం, అసలు వాస్తవాలను ఆయన వివరించారు. కార్పొరేట్ కంపెనీలన్నీ దివాళా తీసినవేనని, కోట్ల రూపాయలు రుణం తీసుకొని ఎగ్గొడుతున్నాయని, విజయవంతంగా నడిచిన ఒక్క కార్పొరేట్ కంపెనీ కూడా లేదని అన్నారు. ప్రభుత్వ రంగం సమర్థతతో ఉండదని తప్పుడు ప్రచారం చేస్తూ పాలకులు కార్పొరేట్లకు అన్నింటినీ దోచిపెడుతున్నారన్నారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించనున్నామన్నారు. కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ స్టీల్‌ప్లాంట్‌లోని విభాగాలను ముక్కలు ముక్కలుగా చేసి ప్రైవేటుకు అప్పగించాలని చూస్తోందని తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిందన్నారు. మోడీ సర్కారు హయాంలో దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సదస్సులో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, కార్యదర్శి కె.ధనలక్ష్మి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కె.లోకనాథం, ఎం.సుబ్బన్న, టి.చిరంజీవి, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నింగిలోకి కెఎల్ శాటిలైట్లు

మొదటిపేజి తరువాయి

శ్రీనివాసవర్మ, వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారథివర్మ నింగిలోకి వదిలారు. నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లిన తర్వాత కెఎల్‌యు విద్యార్థులిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా మొదటి ఉపగ్రహం గంటపాటు నిర్దేశిత కక్ష్యలో భూమి నుండి సుమారు 12 కిలోమీటర్ల ఎత్తులో 60 కిలోమీటర్లు సమాంతరంగా ప్రయాణించి పరిశోధనలు చేసి మళ్లీ లాంచ్ ప్యాడ్‌పై విజయవంతంగా దిగింది. అనంతరం 6.45 గంటలకు కెఎల్ శాట్-2ను బెంగళూరుకు చెందిన రెడ్‌వింగ్ అనే సంస్థ సహకారంతో ఫ్లైట్‌మోడ్ డ్రోన్ సాయంతో నింగిలోకి పంపారు. ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులు, వాయు నాణ్యతపై అధ్యయనం చేయనుంది. మూడో ఉపగ్రహమైన కాన్‌శాట్‌ను కేంద్ర మంత్రి, డిప్యూటీ స్పీకర్‌తోపాటు యూనివర్సిటీ యు వైస్ ఛైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్ నింగిలోకి వదిలారు. ఇది ఆకాశంలో విహరిస్తూ కంట్రోల్ సెంటర్‌కు ఎప్పటికప్పుడు డేటాను పంపుతూ 20 నిమిషాల తర్వాత మళ్లీ లాంచ్‌ప్యాడ్ వద్ద విజయవంతంగా దిగింది.

ప్రతి కళాశాల, యూనివర్సిటీ ఒక ప్రయోగశాలగా మారాలి : కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ నెల 27న ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ పోటీలకు ఈ విద్యార్థులు రూపొందించిన కాన్‌శాట్ ఉపగ్రహం ఎపి నుంచి ఎంపికైనట్లు తెలిపారు. ప్రతి కళాశాల, యూనివర్సిటీ ఒక ప్రయోగశాలగా మారాలన్నారు. 2047 కల్లా మన దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతోనే అన్ని రకాల సాంకేతికతలను అందించాలనే లక్ష్యంతో పలు యూనివర్సిటీలకు ఇస్రో నిధులను కేటాయిస్తూ పరిశోధనలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాట్లాడుతూ ఈ యూనివర్సిటీ దేశంలో ప్రముఖ యూనివర్సిటీగా వెలుగొందుతోందన్నారు. ఈ ప్రయోగాలకు రూపకల్పన చేసిన బృంద సభ్యులను, విద్యార్థులను, యూనివర్సిటీ వైస్ చైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్, వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారథివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధన, అభివృద్ధి డీన్ డాక్టర్ బిటిపి.మాధవ్, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులను ఆయన అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

అదానికి ఇచ్చిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

- నాలుగేళ్లలో చేసింది శూన్యం
- గూగుల్‌తో కలిసి మళ్లీ భూములు కొట్టేసే కుట్రలను సహించం : వి శ్రీనివాసరావు
- డేటా సెంటర్‌కు కేటాయించిన భూముల్లో పర్యటన

అదాని డేటా సెంటర్‌కు కేటాయించిన భూముల్లో పర్యటిస్తున్న వి.శ్రీనివాసరావు, లోకనాథం, జగ్గునాయుడు తదితరులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని రుషికొండ హిల్ నెంబర్ 3పై అదాని డేటా సెంటర్‌కు గత ప్రభుత్వంలో కేటాయించిన 130 ఎకరాల్లో ప్రహరీ తప్ప, నాలుగేళ్లలో చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ ప్రాంతంలో ఎకరా భూమి విలువ రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకూ ఉందని తెలిపారు. ఉపాధి, ఉద్యోగాలొస్తాయన్న పేరుతో ఎకరా ఒక్కంటికి కోటి రూపాయల చొప్పున డేటా సెంటర్‌కు కట్టబెట్టడం దారుణమన్నారు. విశాఖలోని ఎండాడ - రుషికొండ పనోరమ హిల్స్‌కు ఎదురుగా అదాని డేటా సెంటర్‌కు కేటాయించిన ఈ భూముల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తదితరులతో కలిసి శనివారం ఆయన పర్యటించారు. అనంతరం మీడియాతో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ టిసిఎస్ కంపెనీ పది వేల మందిని తొలగిందని, అటువంటి కంపెనీకి కారుచౌకగా విశాఖలో భూములు ఇచ్చారన్నారు. ఉర్సా, సత్వ... ఇలా పలు ఐటి కంపెనీలకు కోట్ల రూపాయల విలువైన సంపదను ప్రభుత్వం కట్టబెడుతోందని వివరించారు. ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోమన్నారు. పనోరమ హిల్స్ వద్దగల అదాని డేటా సెంటర్‌కు కేటాయించిన కొండ సుమారు 300 ఎకరాలు ఉంటుందని అన్నారు. విశాఖలో చాలాకాలం నుంచి లక్షా 20 వేల మందికిపైగా పేదలు ఇళ్ల పట్టాల కోసం చూస్తున్నారని, వారిపట్ల ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కార్పొరేట్లు కారుచౌకగా భూములు కొట్టేస్తున్నారని, ఒక్క కంపెనీకి కూడా పునాదిరాయి పడడం లేదని వివరించారు. ఇదే కొనసాగితే పేదలు త్వరలో ఈ భూములను ఆక్రమించుకుంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాజాగా గూగుల్‌తో పాటు ఎయిర్‌టెల్‌తో అదాని విశాఖకు వస్తున్నారని, చంద్రబాబు ప్రభుత్వం 500 ఎకరాలను పలుచోట్ల ఇచ్చిందని అన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం 2021లో ఇలా 400 ఎకరాలను ఇక్కడే కేటాయించగా, ఏం లాభం జరిగిందని ప్రశ్నించారు. జగన్, చంద్రబాబు ఇద్దరూ అదాని నాణేనికి బొమ్మ, బొరుసులేనని వ్యాఖ్యానించారు. అదాని, గూగుల్, ఉర్సా, టిసిఎస్ వంటి కార్పొరేట్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, పన్నులు అన్నింటినీ రద్దు చేసి రూ.వందల కోట్ల రాయితీలను టిడిపి కూటమి ప్రభుత్వం ఇవ్వడాన్ని సిపిఎం తప్పుపడుతోందన్నారు.

గూగుల్‌తో కలిసి అదాని మళ్లీ భూములు కొట్టేయడం అభివృద్ధా?

అభివృద్ధి ముసుగులో కార్పొరేట్లకు భూముల పందేరం చేయడం తగదని వి.శ్రీనివాసరావు అన్నారు. గూగుల్‌తో కలిసి అదాని మళ్లీ భూములు కొట్టేయడమే అభివృద్ధా? అని ప్రశ్నించారు. లక్షమందికి గూగుల్ డేటా సెంటర్‌తో ఉపాధి లభిస్తుందన్న ప్రచారంలో నిజం లేదని, 200 మందికి మించి ఉద్యోగాలు అక్కడ రావని తెలిపారు. పైగా, రూ.20 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఎదురు రాయితీని ఈ కంపెనీకి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామన్న వాగ్దానాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయకపోతే... మంత్రి లోకేష్ నియోజకవర్గంలో పట్టాల కోసం ఎలా మహిళలు రోడ్డెక్కారో, అదే విధంగా అన్నిచోట్లా అదే జరుగుతుందని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. గూగుల్‌ను అమెరికాలోని వర్జీనియా ప్రాంతంలో ప్రజలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖలోని అదాని డేటా సెంటర్ వద్ద 'పర్యావరణ రక్షణ' అంటూ పలు బోర్డులు కనిపించాయని, వాస్తవానికి ఆ ప్రాజెక్టుకు పర్యావరణ క్లియరెన్స్ లేదని తెలిపారు.

ఏ ఉపాధీ కల్పించలేని గూగుల్, అదాని, ఎయిర్‌టెల్ సంస్థల కోసం రూ.20 వేల కోట్లకుపైగా రాయితీలను చంద్రబాబు ఇస్తున్నారు తప్ప, ప్రజల కోసం పది మెడికల్ కాలేజీలు కట్టడానికి రూ.10 వేల కోట్లు ఎందుకు ఇవ్వలేరని ప్రశ్నించారు. మద్యం పాలసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపులను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తోందన్నారు. అధికార పార్టీ ఈ విషయంలో గతంలో శుద్ధులు చెప్పిందని, ఇప్పుడు ఆ పార్టీ శుద్ధి చేసుకోవాలని చురకలు అంటించారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, మధురవాడ ప్రాంత నాయకులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం కల్తీ నిజమే

- దీనిపై పారదర్శకంగా విచారణ
- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

మద్యం కల్తీ నిజమేనని, దీనిపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామన్నారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదని చెప్పారు. నివేదికలు బయటకు రాకముందే వైసిపి నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్థనరావు స్పష్టం చేశారన్నారు. జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు, అదే సమయంలో జనార్ధన్‌రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కుడా అంగీకరించారని అన్నారు. కల్తీ మద్యం కేసులో వైసిపి నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014-19 మధ్యనే తీసుకొచ్చామని చెప్పారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని పేర్ని నాని చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అందుకే ఎపి సురక్షా యాప్ తీసుకొచ్చామని, ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కానీ, ఒక్క ఫిర్యాదు కూడా రాలేదన్నారు. మద్యం కల్తీ కేసులో నేరస్తులందరిపైనా చర్యలుంటాయని తెలిపారు.

సిట్ విచారణలో వాస్తవాలు బహిర్గతం

- మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కల్తీ మద్యంపై సిట్ విచారణలో వాస్తవాలు త్వరలోనే బహిర్గతం కానున్నాయని సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. విజయవాడ కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా పనిచేసే అధికారులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అధికారుల మనోధైర్యం దెబ్బతినేలా వైసిపి వ్యవహరిస్తోందని మంత్రి పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. వైసిపి పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని పేర్కొన్నారు. మద్యం కేసులో వాస్తవాలు బయటపడుతుండటంతో వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. వైసిపి పాలనలో మద్యంలో సైతం హానికర పదార్థాలున్నాయని రిపోర్టు వచ్చిందని, నేడు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్టు వచ్చిందన్నారు. కల్తీ మద్యం రెండేళ్లుగా చేస్తున్నట్లు మద్యం కేసులో ఎ-1గా ఉన్న జనార్ధనరావు చెప్పారని, కల్తీ మద్యంపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఈ కేసులో టిడిపి నేతలున్నారని ఆరోపణలు రాగానే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు సురక్ష యాప్‌ను తీసుకొచ్చామన్నారు. యాప్ ద్వారా హోలోగ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని, దీనిపైనా వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు.

పదిరోజుల పాటు

పోలీసు అమర వీరుల దినోత్సవాలు

- డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 21వ తేదీ నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అమరవీరుల దినోత్సవాలను నిర్వహించనున్నట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విధినిర్వహణలో ప్రాణాలను తృణపాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవా భావాన్ని కూడా ఈ సందర్భంగా తలచుకుంటామని చెప్పారు. పది రోజుల పాటు అన్ని జిల్లాలు, కమిషనరేట్లు, శిక్షణ కళాశాలలు, బెటాలియన్లలో పలు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

'రియల్‌టైమ్' పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు

- రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. విజయవాడ వివంత హోటల్‌లో శనివారం ఎపి సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్టుమెంట్ అధికారులకు సంయుక్తంగా శనివారం నాడు రాష్ట్రస్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్టువంటి సదుపాయాలను గుర్తించి అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు చేసుకోవాలన్నారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టేందుకు జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, ఇందుకు సంబంధించి జిల్లా పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక ఎస్ఓపి విడుదల చేస్తామని తెలిపారు. పిడిఎస్ బియ్యం రీ సైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు. ఎస్‌సిఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం

కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని మంత్రి పేర్కొన్నారు. గతేడాది అకాల వర్షాల కారణంగా 30వేల టార్పాలిన్లను పంపిణీ చేసినట్లు, ఈ ఏడాది కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామ న్నారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాలశాఖ కమిషనరు సౌరబ్‌గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎమ్‌డి ఢిల్లీరావు, వ్యవసాయశాఖ ఎమ్‌డి మంజీర్ జిలాని, సివిల్ సప్లై శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్ గోవిందరావు, ఎఫ్‌సిఐ జిఎం విజయ్‌కుమార్ యాదవ్ ప్రసంగించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డిఎంలు, డిఎస్‌ఓలు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి 24 వరకు

మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

- అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున హైకమిషనరు పిలిప్‌గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్‌కు ఆహ్వాన లేఖను పంపారు. ఈ మేరకు లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు బయలుదేరారు. పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలోని పలు యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం చేస్తారు. అలాగే నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించే సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రోడ్‌షోల్లో పాల్గొననున్నారు. 19న ఉదయం 11:30 గంటలకు సిడ్నీ చేరుకుంటారు.

అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 24న రాత్రి మెల్‌బోర్న్ నుంచి బయలుదేరి 25న మంత్రి లోకేష్ హైదరాబాద్ చేరుకుంటారని ఆయన కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

బీమా రంగంలో తిరోగమన విధానాలు

- దేశ ప్రయోజనాల కోసం ఎల్ఐసి శక్తివంతం కావాలి : సతీష్
- ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు సమైక్య పోరాటాలు : లక్ష్మణరావు

మహాసభలో మాట్లాడుతున్న సతీష్

ప్రజాశక్తి-గుంటూరు

బీమా రంగంలో కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలను తిప్పికొట్టి, దేశ ఆర్థిక విస్తృత ప్రయోజనాల కోసం ఎల్ఐసిని బలోపేతం చేసుకోవాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సౌత్‌జోన్ అధ్యక్షులు పి.సతీష్ పిలుపునిచ్చారు. యూనియన్ మచిలీపట్నం డివిజన్ 57వ మహాసభ శనివారం గుంటూరులోని ఎన్‌జిఒ కల్యాణ మండపంలో జరిగింది. మహాసభను సతీష్ ప్రారంభిస్తూ... బీమా రంగంలో ప్రైవేటు కంపెనీలను 1999లో అనుమతిస్తూ చట్టం చేశారని, ఎల్ఐసి పట్ల ప్రజలు, పాలసీదారులకు గల నమ్మకం, విశ్వాసం ఫలితంగా ప్రపంచంలోనే దీటైన సంస్థగా ఎదిగిందని అన్నారు. సామాజిక రంగాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సమకూరుస్తూ దేశ ప్రగతికి ఎల్ఐసి అంకితమైందని వివరించారు. ఒక్కపక్క కేంద్ర ప్రభుత్వం స్వదేశీ నినాదమిస్తూ..మరోపక్క విదేశీ ఈక్విటిని వంద శాతానికి పెంచాలని నిర్ణయించడం దేశ ప్రయోజనాలకు హానికరమన్నారు. బీమా ప్రీమియంపై జిఎస్‌టిని ఉపసంహరించాలని కోరుతూ ఉద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగి వచ్చి జిఎస్‌టి స్లాబుల్లో మార్పు చేస్తూ బీమా ప్రీమియంకు వంద శాతం మినహాయింపునిచ్చారని తెలిపారు. ఎల్ఐసి పరిరక్షణకు విశాల పోరాటం అవసరమని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ...కార్మికుల పాలిట లేబర్‌కోడ్స్ శాపంగా మారాయని, ఎన్నో పోరాటాలతో సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా నీరుగారుస్తూ చట్టాలు మార్చేశారని అన్నారు. సామాజిక చైతన్యం గలిగిన ప్రభుత్వ బీమా ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు సమైక్య పోరాటాలు చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు జె.సుధాకర్ అధ్యక్షత వహించారు. జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య, ఎల్ఐసి ఆఫీసర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కోటేష్‌బాబు, డెవలప్‌మెంట్ అధికారుల కార్యదర్శి సురేష్‌బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో దళారులను నమ్మి మోసపోవద్దు : చైర్మన్

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కోసం దళారులను నమ్మి మోసపోవద్దని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు యాత్రికులకు శనివారం విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో కొందరు దళారులు, మధ్యవర్తులు శ్రీవారి దర్శనం పేరుతో యాత్రికులను పలు మార్గాల ద్వారా మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా టిటిడిలోనూ, ప్రభావిత స్థానాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులమని కొందరు మాయమాటలతో శ్రీవారి బ్రేక్ దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కల్పిస్తామని ప్రలోభ పెడుతున్నట్లు యాత్రికుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇలాంటి నకిలీ వ్యక్తులు యాత్రికుల నుండి భారీ మొత్తాలు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే యాత్రికులను మోసం చేస్తున్న దళారులను టిటిడి గుర్తించి సదరు దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టిటిడి సేవలకు సంబంధించి టిటిడి దేవస్థానం యాప్ ద్వారానే ఆన్‌లైన్‌లో దర్శనం, ఆర్జితసేవలు, వసతి సంబంధించి బుక్ చేసుకోవాలని కోరారు. టిటిడి సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 155257ను సంప్రదించాలన్నారు. దళారులపై అనుమానం వస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు 0877-2263828 ఫోన్ నెంబర్‌లో నిరంతరం అందుబాటులో ఉంటారని, ఫిర్యాదు చేయాలని సూచించారు.

తెలంగాణ యాత్రికులను మోసం చేసిన దళారీ

తాను టిటిడి ఉద్యోగినని, హోంమంత్రితో బాగా పరిచయం ఉందని, టికెట్లు ఇప్పిస్తానని దళారీ అశోక్ నమ్మబలికి గూగుల్‌పే, ఫోన్ పే ద్వారా యాత్రికుల నుంచి నాలుగు లక్షలు వసూలు చేసిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి పరారయ్యాడు. మోసపోయామని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్ విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుమల టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐవిఆర్‌ఎస్ కాల్స్‌తో వైసిపిపై విష ప్రచారం : సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఐవిఆర్‌ఎస్ కాల్స్‌తో వైసిపిపై విష ప్రచారం చేస్తున్నారని, నకిలీ మద్యంపై దిగజారుడు రాజకీయం చేస్తున్నారని వైసిపి ఎస్‌సి విభాగం అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు నిజాలు తెలియాలంటే సిబిఐ విచారణ కోరాలన్నారు. వివేకానందరెడ్డి హత్యతో లింకు చేస్తూ నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు సిఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, ఫోన్‌కాల్స్ చేయిస్తూ ప్రభుత్వంపై కుట్ర అంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బెల్టుషాపుల ద్వారా నకిలీ మద్యం పెద్దయెత్తున అమ్ముతున్నారని తెలిపారు. వీటిల్లో టిడిపి నేతల పేర్లు వెలుగులోకి రావడంతో వెంటనే విష రాజకీయాలకు బీజం వేశారని విమర్శించారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

బిసి రిజర్వేషన్ల కోసం పోరు

- సిపిఐ రామకృష్ణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

రాజ్యాధికారంలో సంఖ్యాపరంగా బిసిలకు ప్రాధాన్యత లభించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. తొలుత తెలంగాణలో బిసి సంఘాలు చేపట్టిన బంద్‌కు మద్దతుగా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వేమూరి వెంకటసుబ్బయ్య కల్యాణ మండపం నుంచి నవకల సెంటర్ వరకు ర్యాలీలో నిర్వహించారు. అనంతరం బిసి సంఘాలు, రాజకీయపార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... జనగణనతో పాటు కులగణన చేసి బిసి కులాల లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకూ బిసిలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని కోరారు. ర్యాలీలో రామకృష్ణతో పాటు బిసి నాయకులు కుక్కల సత్యనారాయణ, సొంటి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు, దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాణించిన బ్యాంక్‌లు

- సెప్టెంబర్ త్రైమాసికంలో పెరిగిన లాభాలు
- తగ్గిన పిఎన్‌బి ఎన్‌పిఎలు

ముంబయి : ప్రభుత్వ, ప్రయివేటు రంగ బ్యాంక్‌లు మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో పలు విత్త సంస్థలు లాభాలను పెంచుకోవడంతో పాటు మొండి బాకీలను తగ్గించుకున్నాయి. ప్రభుత్వ రంగ కీలక బ్యాంక్‌ల్లో ఒక్కటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ గడిచిన క్యూ2లో 14 శాతం వృద్ధితో రూ.4,904 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4,304 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.10,516.7 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ).. గడిచిన క్యూ2లో రూ.10,469 కోట్లకు తగ్గింది. అయినప్పటికీ బ్యాంక్ నిరర్థక ఆస్తులను 3.78 శాతం నుంచి 3.45 శాతానికి తగ్గించుకుంది. నికర ఎన్‌పిఎలు 0.36 శాతానికి పరిమితం చేసింది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రూ.18,641 కోట్ల లాభాలు

దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2025 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 10.8 శాతం వృద్ధితో రూ.18,641.3 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. బ్యాంక్ ఇతర ఆదాయాల మద్దతుతో మెరుగైన ఫలితాలను ప్రకటించినట్లు తెలిపింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 4.8 శాతం వృద్ధితో రూ.31,551.5 కోట్లకు చేరిందని తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.30,113.9 కోట్ల ఎన్ఐఐ నమోదయ్యింది. క్రితం క్యూ2లో బ్యాంక్ ఇతర ఆదాయం 25 శాతం పెరిగి రూ.14,350 కోట్లుగా చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 0.99 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.42 శాతానికి పరిమితమయ్యాయని ఆ బ్యాంక్ తెలిపింది.

ఐడిబిఐ బ్యాంక్ లాభాలు రెట్టింపు

ముంబయి కేంద్రంగా పని చేస్తోన్న ఐడిబిఐ బ్యాంక్ లాభాలు రెట్టింపు అయ్యాయి. 2025-26 సెప్టెంబర్ త్రైమాసికం (క్యూ2)లో 98 శాతం పెరిగి రూ.3,627 కోట్లుగా నమోదయ్యాయి. ఎన్ఎస్‌డిఎల్‌లోని 11.11 శాతం వాటాలను విక్రయించడం ద్వారా దాదాపు రూ.1,699 కోట్ల ఆదాయం పొందడంతో లాభాలు అమాంతం పెరిగాయి. మొత్తం లాభాల్లో ఈ మొత్తం 47 శాతం వాటాక సమానం కావడం గమనార్హం.

ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.12,359 కోట్ల లాభాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఐసిఐసిఐ బ్యాంక్ నికర లాభాలు 5.2 శాతం పెరిగి రూ.12,359 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం 7.4 శాతం పెరిగి రూ.21,529 కోట్లుగా నమోదయ్యింది. దేశీయ రుణాల జారీ 10.6 శాతం పెరిగి రూ.13,75,260 కోట్లకు చేరింది. సెప్టెంబర్ ముగింపు నాటికి స్థూల ఎన్‌పిఎలు 1.58 శాతంగా, నికర ఎన్‌పిఎలు 0.39 శాతంగా నమోదయ్యాయి.

యెస్ బ్యాంక్ ఎన్‌పిఎలు యథాతథం

ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్ 2025-26 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 18 శాతం పెరుగుదలతో రూ.654.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.553 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ2లో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు యథాతథంగా 1.6 శాతంగా, నికర నిరర్థక ఆస్తులు 0.3 శాతంగానే చోటు చేసుకున్నాయి. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 4.5 శాతం పెరిగి రూ.2300.88 కోట్లకు చేరింది.

పెరిగిన ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఆదాయం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నికర లాభాలు 2 శాతం తగ్గి రూ.561 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.571 కోట్ల లాభాలు సాధించింది. కాగా.. ఇదే సమయంలో రూ.1,974 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ2లో 8.6 శాతం పెరిగి రూ.2,144 కోట్లకు చేరింది. మొత్తం నికర ఆదాయం 9 శాతం వృద్ధితో రూ.2,857 కోట్లుగా నమోదయ్యింది. నిర్వహణ వ్యయాలు 11 శాతం ఎగిసి రూ.1,647 కోట్లుగా ఉన్నాయి.

రుణాల వృద్ధి 11.4 శాతం : ఆర్‌బిఐ

న్యూఢిల్లీ : జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు నేపథ్యంలో ప్రస్తుత పండుగ సీజన్‌లో రుణాల జారీలో భారీ వృద్ధి ఉండొచ్చనే అంచనాలు విఫలమయ్యాయి.

సాధారణ సమయంలోని స్థాయిలోనే పెరుగుదల చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏడాదికేడాదితో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్ 3తో ముగిసిన పక్షంలో రుణాల వృద్ధి 11.4 శాతంగా, డిపాజిట్‌ల పెరుగుదల 9.9 శాతంగా నమోదయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా డేటా తెలిపింది. సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 3 వరకు జరిగిన పక్షంలో బ్యాంకులు రూ.3.63 లక్షల కోట్లకు పైగా రుణాలను విడుదల చేశాయి. డిపాజిట్లు రూ.5.51 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

ఆర్థా ఇండియా రూ.250 కోట్ల నిధుల సమీకరణ

హైదరాబాద్ : వెంచర్ కాపిటల్ సంస్థ ఆర్థా ఇండియా వెంచర్స్ ఇటీవల రూ.250 కోట్ల నిధులు సమీకరించినట్లు వెల్లడించింది. రూ.500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా.. తొలి దశలో ఇందులో 50 శాతం లక్ష్యాన్ని చేరినట్లు తెలిపింది.

క్లాసిక్ కొనుగోలుదారులకు బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ క్లాసిక్ తన వినియోగదారులకు బంఫర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఇప్పుడు రైడ్ చెయ్యండి, 2026లో చెల్లించండి (రైడ్ నౌ పే ఇన్ 2026)తో సాటిలేని ఆఫర్ ఇచ్చినట్లు పేర్కొంది. దీంతో తన పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటారు సైకిళ్లను స్వంతం చేసుకోవటాన్ని సులభతరం చేస్తోన్నట్లు క్లాసిక్ లెజెండ్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ పేర్కొన్నారు.

తమకు ప్రియమైన జావా, యెజ్డీ లేదా బిఎస్ఎ మోటార్ సైకిల్స్‌ను అర్హులైన వినియోగదారులు పొందవచ్చున్నారు.

ఎస్కార్ట్స్ కొత్త కుబోటా ఎంయు4201 ట్రాక్టర్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ఎస్కార్ట్స్ కుబోటా తన సరికొత్త కుబోటా ఎంయు4201 ట్రాక్టర్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. దేశంలో 41-44 హెచ్‌పి కేటగిరీ మార్కెట్‌లో ఇది తమ ప్రవేశమని పేర్కొంది. అదే విధంగా ఎంయు 4501, ఎంయు 5502 ట్రాక్టర్‌ల అప్‌గ్రేడ్ వెర్షన్‌లను కూడా విడుదల చేసినట్లు వెల్లడించింది.

నజాఫ్‌కు స్పైస్‌జెట్ ప్రత్యేక విమాన సర్వీసులు

హైదరాబాద్ : బడ్జెట్ ఎయిర్‌లైన్స్ కంపెనీ స్పైస్‌జెట్ కొత్తగా ముంబయి, అహ్మదాబాద్ నుండి ఇరాక్‌లోని నజాఫ్‌కు నేరుగా ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో నజాఫ్‌కు నేరుగా విమానాలు నడపే ఏకైక భారతీయ విమానయాన సంస్థగా స్పైస్‌జెట్ అవతరించిందని పేర్కొంది. దీని ద్వారా యాత్రికులకు సుదీర్ఘ ప్రయాణాలు, అనేక మార్గమధ్య విమాన మార్పులు లేకుండా సౌకర్యవంతమైన భక్తి యాత్ర సాధ్యమవుతుందని స్పైస్‌జెట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ డెబోజ్ మహర్షి తెలిపారు. ముంబై నుండి నజాఫ్‌కు అక్టోబర్ 18 నుంచి, అహ్మదాబాద్ నుండి అక్టోబర్ 19 నుంచి విమాన సేవలు ప్రారంభవుతున్నాయన్నారు.

సంపాదకీయం

శ్మశానవాటి

'ఎన్నో యేండ్లు గతించి పోయినవిగానీ, ఈ శ్మశాన స్థలిన్/ గన్నుల్ మోడ్చిన మందభాగ్య డొకడైనన్ లేచిరా డక్కటా/ యెన్నాళ్లీ చలనంబు లేని శయనంబే తల్లు లల్లాడిరో/ కన్నీటంబడి క్రాగిపోయినవి నిక్కంబిందు పాషాణముల్' అంటాడు కవికోకిల గుర్రం జాషువా. శ్మశాన భూమిలో ఎన్నేళ్లు గతించినా కూడా కనులు మూసిన ఒక్కడైనా లేచి రాలేదు. ఈ కదలిక లేని నిద్ర ఎన్ని రోజులుంటుందో? చనిపోయిన వారి కోసం ఈ శ్మశానంలో ఎందరు తల్లులు బాధపడుతున్నారో...ఆ తల్లుల కన్నీటిలో పడి ఇక్కడి రాళ్లు నిజంగా కాలిపోయాయి-అని ఈ పద్యం అర్థం. ఈ శ్మశానభూమిలో దట్టమైన మేఘాలు ఆకాశాన్ని కమ్మివేస్తాయి. గుడ్లగూబలు ఆటలాడుకుంటాయి. నలుదిక్కులా కాకులు పెద్దపెద్దగా అరుస్తుంటాయి. ఒక్క ఆకు కదలిన జాడ కనిపించదు. ఈ పరిస్థితిని 'శ్మశానమ్ములో సౌఖ్యం బెంత క్రీడించునో' అంటాడు జాషువా. చనిపోయిన పిల్లల సమాధులలో పసిబిడ్డల లేత బుగ్గల నునుపు నశించి వుంటుంది. క్షతగాత్రులైన పిల్లల ఆర్తనాదాలు హృదయవిదారకంగా వినిపిస్తుంటాయి. ఆ పిల్లల తల్లుల కడుపులో అగ్నిజ్వాలలు మరుగుతుంటాయి. వాస్తవానికిది గుర్రం జాషువా 'శ్మశానవాటి' ఖండికలో వర్ణన. మరణదూత పాలించే ఈ బూడిద సింహాసనం కోసం ఇజ్రాయిల్... గత రెండేళ్లుగా గాజాను శవాల దిబ్బగా, శిథిలాల కుప్పగా మార్చిన వైనం జాషువా 'శ్మశానవాటిక' వర్ణనకు సరిగ్గా సరిపోలుతుంది.

గాజాలో ఇక శాంతి నెలకొన్నట్లేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినా...అక్కడి నరమేధం ఆగలేదు. ఎక్కడ చూసినా విధ్వంసమే. కుప్పలుగా పడివున్న శిథిలాలు, క్షతగాత్రుల ఆక్రందనలే. 'ప్రతి యుద్ధంలోనూ అమాయకులు ఎక్కువ బాధపడతారు. పిల్లల కంటే అమాయకులు ఎవరూ లేరు' అంటారు కోఫీ అన్నన్. పాఠశాలలు, ఆసుపత్రులు శ్మశానాలయ్యాయి. ఆటబొమ్మలు బుల్లెట్లుగా మారాయి. తల్లి ఒడిలో నిర్భీతిగా నిద్రించాల్సిన బిడ్డలు నిర్జీవంగా శవపేటికల్లో ఒదిగిపోయారు. గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం... 'ఈ మారణహోమంలో 20 వేల మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. అంటే, ప్రతి 52 నిమిషాలకొక ప్రాణం పోయింది. 60 వేల మంది పిల్లలు అవయవాలు కోల్పోయి జీవచ్ఛవాలుగా మిగిలారు. 12 లక్షల మందికి పైగా చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారు. 9 లక్షల పైగా పిల్లలు చదువుకు దూరమయ్యారు. ఆరు వేలకు పైగా వైద్యచికిత్స కోసం ఎదురుచూస్తున్నారు.' ఈ నెల 7వ తేదీ నాటికి మొత్తం ఏడున్నర లక్షలకు పైగా చనిపోగా, ఒకటిన్నర లక్షలకు పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో 16 శాతం మంది మహిళలు కాగా, 30 శాతం మంది పిల్లలే. ప్రతి రోజూ కనీసం 13 కుటుంబాలు ఊచకోతకు గురయ్యాయి. 'మరుభూమిగా మారిన గాజాకు సాయం పెరగాలని, చిన్నారులకు సరైన పోషకాహారం అందక రోగనిరోధక శక్తి దెబ్బతిందని, వారిలో మరణాలు పెరిగే అవకాశం వుందని' యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

యుద్ధం... ప్రాణ, ఆస్తి నష్టాల్నే కాదు, బాలల బంగారు భవిష్యత్ కూడా నిర్దాక్షిణ్యంగా కాలరాసేస్తుంది. చిన్నారుల జీవితాలను ఛిద్రం చేస్తుంది. ఇప్పుడక్కడ ఎటుచూసినా శిథిలాలే కనిపిస్తున్నాయి. శ్మశాన నిశ్శబ్దం తాండవిస్తోంది. గాజాలో ఆరు కోట్ల టన్నుల శిథిలాలు పేరుకుపోయాయని ఒక అంచనా. ఇంకా దారుణమేంటంటే, ఈ శిథిలాలో ఆవాసాల అవశేషాలే కాదు, మానవ కళేబరాలు, పేలని బాంబులు కూడా వున్నాయి. గాజాలో 2,82,904 ఇళ్లు, అపార్ట్‌మెంట్లు దెబ్బతినడమో లేదా ధ్వంసం కావడమో జరిగిందని ఐరాస చెబుతోంది. వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైపోయింది. మానవతా సాయంపై కూడా ఆంక్షలుండటంతో ఆహార భద్రత కరువైంది. ఒక దేశంపై మరో దేశం పెత్తనం కోసం సాగించే మారణహోమంలో గాజా మరుభూమిగా మారింది. గాజా జనాభాలో దాదాపు సగం మంది 18 ఏళ్ల లోపువారే. వీరి భవిష్యత్‌ను రక్షించుకోవాలంటే, ఇక్కడి జనజీవనం సాధారణ స్థితికి చేరుకోవాలి. ఈ బిడ్డల భవితను బతికించుకోవాలి. 'మమ్మల్ని ఎందుకిలా బాధిస్తున్నారు? ఛిన్నాభిన్నం అయిపోయిన మా జీవితాలకు ఎవరిది బాధ్యత? మా జీవితాలను బలిచేసే హక్కు ఎవరిచ్చారు?' అంటూ అక్కడి పిల్లల ప్రశ్నలకు బదులిచ్చేదెవరు? చరిత్ర పుటల్లో గాయాలుగా మిగిలిపోయిన యుద్ధాల నుంచి గుణపాఠం తీసుకోవాలి. చిన్నారుల చిరునవ్వులను రక్షించుకోవాలి. 'సౌఖ్యం బెంత జీవనశ్వాసగా మొలకెత్తునో' అన్నట్లుగా శిథిల పునాదుల నుంచి ఛిద్రమైపోయిన బాల్యం మళ్లీ చిగురించాలి.

మహనీయుల మాట



పుస్తకాలు ఎంత ముఖ్యమో, అంతకంటే పది రెట్లు మనిషి జీవితానుభవం ద్వారా నేర్చుకోగలుగుతాడు. విద్య పుస్తకాల వరకే పరిమితం కాక, నిత్య జీవితంతో సంబంధం కలిగి వుండాలి. అది జీవితాంతం విద్య కావాలి.

- గ్రుండ్ విగ్,
ఫోక్ హైస్కూల్ రూపకర్త

విద్యుత్ బిల్లు (2025) వినాశకరం

విశ్లేషణ



బి. తులసీదాస్

విద్యుత్ (సవరణ) బిల్లు-2025 ముసాయిదాను కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ అక్టోబర్ 9న వెలువరించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు అడ్రెస్ చేసిన ఈ ముసాయిదాపై తమ అభిప్రాయాలను 30 రోజుల్లోగా కేంద్ర విద్యుత్ శాఖకు పంపాలని ఆదేశించారు. ఈ బిల్లు, అందుకు కేంద్రం సమర్థనలతో 57 పేజీల సుదీర్ఘమైన పత్రాలను పరిశీలిస్తే దేశానికి, ప్రజలకు, విద్యుత్ రంగానికీ పొంచివున్న ప్రమాదం బోధపడుతుంది. సూటిగా చెప్పాలంటే ఇది విద్యుత్ పంపిణీ రంగాన్ని ప్రైవేటీకరించడానికి, విద్యుత్ రంగంలో రాష్ట్రాలను ఉత్సవ విగ్రహాలుగా మార్చి కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని పెంచడానికీ అని స్పష్టమవుతోంది. బిల్లులోని కొన్ని అంశాలు, వాటి పర్యవసానాల గురించి చర్చిద్దాం.

ప్రైవేటుకు పెత్తనం

ఇప్పుడు మన రాష్ట్రంలో మూడు డిస్కాముల్లా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 67 డిస్కాములున్నాయి. అందులో 16 ప్రైవేటు సంస్థలు నడిపేవి. ఢిల్లీ, ముంబాయి, గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఒడిషా తదితర రాష్ట్రాల్లో అదానీ పవర్, టాటా పవర్, టోరెంట్, సిఇఎస్‌సి వంటి కార్పొరేట్ సంస్థలవే ఆ డిస్కాములు. ఢిల్లీలో విద్యుత్ బిల్లుల మాయ గురించి గత పదేళ్లలో కథలు కథలుగా చెప్పుకోవడం గురించి అందరికీ తెలిసిందే! ప్రపంచ బ్యాంకు సంస్కరణలు వచ్చిన తొలినాళ్లలోనే ఒడిషాలో ప్రైవేటు డిస్కాములు వచ్చినా, పెను తుఫాను సందర్భంగా వారు చేతులెత్తేయడం, తిరిగి ప్రభుత్వపరం కావడం మరీ పాత చరిత్ర కాదు. తాజా బిల్లు ప్రధాన లక్ష్యం డిస్కాముల ప్రైవేటీకరణ లేదా ప్రభుత్వ రంగ డిస్కాముల మౌలిక వసతులను ప్రైవేటువారు యథేచ్ఛగా వాడుకోవడం. కుక్కను చంపాలంటే ముందు దానికి పిచ్చిది అని పేరు పెట్టాలన్న సూత్రం ప్రకారమే ఇప్పుడున్న డిస్కాములు నష్టాల ఊబిలో కూరుకుపోయాయన్న అభియోగాన్ని ఈ బిల్లులోనూ ఏకరువు పెట్టారు. డిస్కాములన్నిటికీ కలిపి రూ. 6.9 లక్షల కోట్ల నష్టాలున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలు, ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం. కానీ డిస్కాములను బదనాం చేయడానికి పూనుకోవడం 'పిచ్చి కుక్క' సిద్ధాంతం తోనే!

ప్రభుత్వ డిస్కాములను ముంచి...

ప్రైవేటు డిస్కాములకు అధికారాలు కల్పించేందుకు ఈ బిల్లులో 'ఎలక్ట్రిక్ లైన్ అథారిటీ' అన్నది కొత్తగా తీసుకొచ్చారు. ఒకప్పటి రాష్ట్ర విద్యుత్ బోర్డులు, వాటి వారసత్వంగా ఏర్పడిన డిస్కాములకు ఎలక్ట్రికల్ లైన్లు వేయడానికి, శాశ్విత కట్టడాలు, స్థిరాస్తుల విషయంలో అవసరమైన చర్యలు తీసుకునే అధికారాలున్నాయి. ఇప్పుడు అలాంటి అధికారాలన్నీ ఈ అథారిటీ పేరిట ప్రైవేటు డిస్కాములకు అప్పగించాలని ప్రతిపాదించింది. మరోవైపున ఇప్పటికే వున్న ప్రభుత్వ డిస్కాముల మౌలిక వసతులను ఎలక్ట్రిక్ లైన్ అథారిటీ (ప్రైవేటు డిస్కాములు) వాడుకునేందుకు కొత్తగా కొన్ని సెక్షన్లు చేర్చారు. కొత్తగా ఒక పోల్ కూడా వెయ్యకుండానే ప్రైవేటు డిస్కాములు తమకు నచ్చిన వినియోగదారులకు (ప్రధానంగా సంపన్నులకు) కనెక్షన్లు ఇచ్చేసి చార్జీలు వసూలు చేసుకుంటాయి. మౌలిక వసతులు వాడుకున్నందుకుగాను డిస్కాములకు రుసుము చెల్లించాలి అని బిల్లులో పేర్కొన్నారు కానీ అది నామమాత్రంగానే వుంటుందన్న విషయం బహిరంగ రహస్యమే. తామే కొత్తగా ఏర్పాటు చేసుకోదలిస్తే సొంతంగా మౌలిక వసతులతో సహా సమకూర్చుకుంటాయి. ప్రభుత్వ డిస్కాముల మౌలిక వసతులను ఉపయోగించుకొని సొంత కనెక్షన్లు ఇవ్వొచ్చనుకుంటే ఆ మార్గంలోనూ ప్రైవేటు డిస్కాములు వస్తాయి. అయితే, చౌకగా పాలు దొరికితే గేదెను కొని సంరక్షించే అమాయకులెవరూ వుండరు. కార్పొరేట్లు అమాయకులు కానే కాదు. కాబట్టి ప్రైవేటు మాయాజాలంతో ప్రభుత్వ డిస్కాములను ముంచేయడం ఖాయం. అందుకు బాటలు వేయడమే ఈ కొత్త బిల్లు లక్ష్యం.

క్రాస్ సబ్సిడీలు కుదరవు

క్రాస్ సబ్సిడీలను ఎత్తివేయాలన్నది ఈ బిల్లులో మరో ప్రధానాంశం. అంటే ఇప్పుడు నెలకు 30 యూనిట్లు వాడే పేద గృహస్తు నెలకు యూనిట్‌కు రూ.1.90 పైసలు చెల్లిస్తే అదే మహా నగరాల్లో ధగధగా మెరిసే హోర్డింగులకు యూనిట్‌కు రూ12.25 వసూలు చేస్తారు. అలాగే ఫంక్షన్ హాళ్లకు, పరిశ్రమలకు, రైల్వేలకు కూడా గృహ వినియోగదార్లతో పోల్చితే కొంచెం ఎక్కువగానే చార్జీలుంటాయి. అంటే పేదలకు, బలహీనమైన వినియోగదారులకూ డిస్కాముల పరిధిలోనే కొంత వెసులుబాటు కల్పించడానికి సంపన్నులు, విలాస వినియోగదార్ల నుండి అధికంగా వసూలు చేస్తారు. దీనినే క్రాస్ సబ్సిడీ అంటారు. స్వాతంత్య్రం వచ్చిననాటి నుండి మన దేశంలో అమలవుతున్న విధానమిది. ప్రపంచ బ్యాంకు దాన్ని ఎంతమాత్రమూ అంగీకరించదు. అందుకే నరేంద్ర మోడి సర్కారు ఈ బిల్లులో క్రాస్ సబ్సిడీలుండరాదని పేర్కొంది. అయితే ఒకేసారి అలా చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది కనుక ఐదేళ్లలో క్రమంగా తగ్గించుకుంటూ పోవాలని షరతు విధించింది. కాబట్టి బిజెపి హయాంలో ఒక్క బల్బు మాత్రమే వాడే నిరుపేద వినియోగదారుడు కూడా విలాసవంతమైన హోర్డింగులు పెట్టేవారు చెల్లించే కరెంటు చార్జీలే కట్టాలన్నమాట.

క్రాస్ సబ్సిడీలను ఎత్తివేయాలన్నది ఈ బిల్లులో మరో ప్రధానాంశం. అంటే ఇప్పుడు నెలకు 30 యూనిట్లు వాడే పేద గృహస్తు నెలకు యూనిట్‌కు రూ.1.90 పైసలు చెల్లిస్తే అదే మహా నగరాల్లో ధగధగా మెరిసే హోర్డింగులకు యూనిట్‌కు రూ12.25 వసూలు చేస్తారు. అలాగే ఫంక్షన్ హాళ్లకు, పరిశ్రమలకు, రైల్వేలకు కూడా గృహ వినియోగదార్లతో పోల్చితే కొంచెం ఎక్కువగానే చార్జీలుంటాయి. అంటే పేదలకు, బలహీనమైన వినియోగదారులకూ డిస్కాముల పరిధిలోనే కొంత వెసులుబాటు కల్పించడానికి సంపన్నులు, విలాస వినియోగదార్ల నుండి అధికంగా వసూలు చేస్తారు. దీనినే క్రాస్ సబ్సిడీ అంటారు. స్వాతంత్య్రం వచ్చిననాటి నుండి మన దేశంలో అమలవుతున్న విధానమిది. ప్రపంచ బ్యాంకు దాన్ని ఎంతమాత్రమూ అంగీకరించదు. అందుకే నరేంద్ర మోడీ సర్కారు ఈ బిల్లులో క్రాస్ సబ్సిడీలుండరాదని పేర్కొంది. అయితే ఒకేసారి అలా చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది కనుక ఐదేళ్లలో క్రమంగా తగ్గించుకుంటూ పోవాలని షరతు విధించింది. కాబట్టి బిజెపి హయాంలో ఒక్క బల్బు మాత్రమే వాడే నిరుపేద వినియోగదారుడు కూడా విలాసవంతమైన హోర్డింగులు పెట్టేవారు చెల్లించే కరెంటు చార్జీలే కట్టాలన్నమాట. ఇకపై రూ. 1.90 పైసలు శ్లాబులు కనుమరుగైపోతాయి. కొత్త బిల్లు ప్రకారం ఖర్చుకు అదనంగా లాభం జోడించి కాస్ట్ టు సెర్వ్ పేరిట విద్యుత్ చార్జీలను నిర్ణయిస్తారు. కాబట్టి వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం పెరుగుతుంది.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇతర రాయితీలు గోవిందా!

ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇంకొన్ని రాష్టాల్లోనూ వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా లేదా రాయితీపై సరఫరా చేస్తున్నారు. అలాగే దళితులు, ఆదివాసీలు, ఇంకొన్ని తరగతులవారికీ ఉచితం లేదా రాయితీలు వర్తిస్తున్నాయి. అదేవిధంగా ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వంటివాటికీ వేరే రేట్లున్నాయి. ఇటువంటివాటన్నిటికీ డిస్కాములకు అయ్యే ఖర్చును సబ్సిడీగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది రెగ్యులేటరీ కమిషన్ (ఇఆర్‌సి) విద్యుత్ చార్జీలు నిర్ణయించడానికి ముందుగా సబ్సిడీలు ఎంత భరిస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని రాతమూలకంగా అడుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వెసులుబాటునుబట్టి భరించే సబ్సిడీ మొత్తాన్ని రాతమూలకంగానే తెలియజేస్తుంది. డిస్కాముల వార్షిక ఆదాయ అవసరమైన మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తానన్న సబ్సిడీ మొత్తాన్ని తగ్గించి, విద్యుత్ చార్జీలను (టారిఫ్) ఇఆర్‌సి ప్రకటిస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఇప్పుడున్న విద్యుత్ చట్టం (2003) ప్రకారం జరుగుతోంది. అయితే, ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించవలసిన సబ్సిడీ మొత్తాలను ఏళ్ల తరబడి బకాయి పెట్టేస్తున్నాయి (డిస్కాముల నష్టానికి ఇదో ప్రధాన కారణం). రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినా లేకపోయినా రాయితీపై విద్యుత్ సరఫరా మాత్రం ఆయా తరగతులకు సాగుతోంది. ఈ కొత్త బిల్లుతో వాటికీ ముప్పు కలుగుతోంది.

ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇంకొన్ని రాష్టాల్లోనూ వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా లేదా రాయితీపై సరఫరా చేస్తున్నారు. అలాగే దళితులు, ఆదివాసీలు, ఇంకొన్ని తరగతులవారికీ ఉచితం లేదా రాయితీలు వర్తిస్తున్నాయి. అదేవిధంగా ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వంటివాటికీ వేరే రేట్లున్నాయి. ఇటువంటివాటన్నిటికీ డిస్కాములకు అయ్యే ఖర్చును సబ్సిడీగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది రెగ్యులేటరీ కమిషన్ (ఇఆర్‌సి) విద్యుత్ చార్జీలు నిర్ణయించడానికి ముందుగా సబ్సిడీలు ఎంత భరిస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని రాతమూలకంగా అడుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వెసులుబాటునుబట్టి భరించే సబ్సిడీ మొత్తాన్ని రాతమూలకంగానే తెలియజేస్తుంది. డిస్కాముల వార్షిక ఆదాయ అవసరమైన మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తానన్న సబ్సిడీ మొత్తాన్ని తగ్గించి, విద్యుత్ చార్జీలను (టారిఫ్) ఇఆర్‌సి ప్రకటిస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఇప్పుడున్న విద్యుత్ చట్టం (2003) ప్రకారం జరుగుతోంది. అయితే, ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించవలసిన సబ్సిడీ మొత్తాలను ఏళ్ల తరబడి బకాయి పెట్టేస్తున్నాయి (డిస్కాముల నష్టానికి ఇదో ప్రధాన కారణం). రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినా లేకపోయినా రాయితీపై విద్యుత్ సరఫరా మాత్రం ఆయా తరగతులకు సాగుతోంది. ఈ కొత్త బిల్లుతో వాటికీ ముప్పు కలుగుతోంది. ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామన్న సబ్సిడీని ఆర్థిక సంవత్సరం మొదట్లోనే డిస్కాములకు చెల్లించాలని షరతు విధించింది. రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వాన్స్ సబ్సిడీలివ్వాలని ప్రత్యేకంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక దుస్థితి ఒకవైపు, బాధ్యతా రహితమైన ఆర్థిక నిర్వహణ చేసే కొన్ని పార్టీల పాలన మనమెరిగిందే! కాబట్టి అడ్వాన్స్ సబ్సిడీ అన్నది ఆచరణ సాధ్యమా? అన్నదాతలారా బహుపరాక్!

నిరంకుశత్వం దిశగా..

నిజానికి ఇప్పుడు తెచ్చిన బిల్లు సరికొత్తదేమీ కాదు. ఢిల్లీలో సాగిన చారిత్రాత్మక రైతు ఆందోళన అనంతరం నరేంద్ర మోడీ సర్కారు వెనక్కు తీసుకున్నవాటిలో ఇది ఒకటి. అప్పుడు వెనక్కు తగ్గినట్టే తగ్గి అడ్డదారిలో తేవడానికి యత్నించారు. 2022లో ఇటువంటి బిల్లునే తెచ్చినా పార్లమెంటులోనూ వెలుపలా ప్రతిఘటన వచ్చాక దాన్ని పార్లమెంటు సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేయడంతో అలా కోల్డ్ స్టోరేజికి మళ్లింది. మరలా మరింత దారుణమైన సెక్షన్లతో ఇప్పుడీ బిల్లు తెచ్చారు. రాష్ట్రాల హక్కులను హరించివేయడం ఈ బిల్లులోని మరో ముఖ్యాంశం. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి అధ్యక్షతన 'ఎలక్ట్రిసిటీ కౌన్సిల్' ఏర్పాటు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. రాష్ట్రాల విద్యుత్ మంత్రులు అందులో సభ్యులుగా ఉంటారట. గడచిన దశాబ్ద కాలంగా దేశాన్ని అతలాకుతలం చేస్తున్న జిఎస్‌టి విషయంలో కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన వున్న జిఎస్‌టి కౌన్సిల్ నిర్వాకం చూస్తున్నాం కదా! ఇకపై విద్యుత్ విషయంలోనే అదే రిపీట్ అవుతుందన్నమాట. ఇప్పుడు ఆయా రాష్ట్రాల అవసరాలు, పరిస్థితులనుబట్టి నిర్ణయించుకునే విద్యుత్ విధానం ఇకపై కనుమరుగవుతుంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక... ఒకే పన్ను లాగా ఒకే విద్యుత్ విధానం.. ఇదీ కేంద్ర ప్రభుత్వ రాజకీయ ఎజెండా అన్న విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. దేశం మొత్తం విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు, బలహీన వినియోగదారులకు అందుతున్న రాయితీలకు మంగళం పాడడానికీ రాష్ట్రాల హక్కులను హరించి కేంద్రీకృత నిరంకుశ వ్యవస్థ వైపు తీసుకెళ్లడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ముప్పేట జరిగే ఈ దాడితో అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకే లాభం కలుగుతుంది కాని సామాన్య ప్రజలు, రైతులు, వినియోగదారులు, ముఖ్యంగా వివిధ రాయితీలు పొందుతున్న తరగతులవారూ తీవ్రంగా నష్టపోతారు. వినాశకరమైన విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించి వాటిని పూర్తిగా తిప్పికొట్టాల్సిందే. ★

నోబెల్ రాజకీయాలు - సామాజిక సంకేతాలు

ప్రస్తుతం

స్వీడిష్ అకాడమీ ప్రకటించే నోబెల్ పురస్కారానికి ప్రపంచమంతటా అత్యధిక ప్రచారం లభిస్తుంది. అయితే ఇంత ప్రతిష్టాత్మకంగా పరిగణించబడే ఈ అవార్డులు కేవలం సేవలు, ప్రతిభ, పరిశోధన ఆధారంగానే ఇవ్వబడతాయని చెప్పగలమా అంటే ఎంత మాత్రం కాదు. శాంతి బహుమతి పొందిన వారిలో ఇదివరకటి ఇజ్రాయిల్ అధినేత మెనాచెమ్ బెగిన్, అమెరికాకు లొంగిపోయిన ఈజిప్టు అధినేత అన్వర్ సాదత్ కూడా వున్నారంటేనే ఈ సంగతి తెలుస్తుంది. అలాగే హెన్రీ కిసింజర్, ఒబామా వంటి వారికీ నోబెల్ దక్కింది. గతం అలా వుంచి ఈ సారి చూసినా అరాచకానికి, అప్రజాస్వామిక పోకడలకూ పేరు మోసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనకే నోబెల్ రావాలని చిన్నపిల్లాడిలా మారాం చేశాడు. భారత్-పాక్‌లతో సహా వివిధ దేశాల మధ్య యుద్ధాలు ఆపేయించానని ఆయన గొప్పలు పోయాడు. అదేం లేదని మోడీ సర్కారు ప్రతినిధులు తోసిపుచ్చుతున్నా పదేపదే తన ప్రచారం కొనసాగిస్తున్నాడు ట్రంప్. ఇందుకుగాను మోడీ లేదా సీనియర్ నాయకులు అసంతృప్తి వెలిబుచ్చి అభిశంసిస్తారా అంటే అదేం జరగడం లేదు. గాజాకు సంబంధించి ట్రంప్ హడావుడిగా ప్రతిపాదించిన శాంతి పథకాన్ని మోడీయే మొట్టమొదటగా సమర్థించారు. కానీ ఆయన కూడా నోబెల్ బహుమానం కోసం ట్రంప్ లాబీయింగ్‌ను సమర్థించలేకపోయారు. కానైతే మేము ట్రంప్‌తోనే వున్నామని చెప్పుకోవడానికి కొన్ని సిఫార్సులు, సందేశాలు పంపించడం చేశారు. గాజా విషయంలో అమెరికాకు సంప్రదాయ స్నేహితులైన ఫ్రాన్స్, ఇటలీ, ఇంగ్లండ్ వంటివే సమర్థించలేదు. ఆయనకు నోబెల్ కోసమూ సిఫార్సు చేయలేదు. చివరి నిముషంలో మాత్రం రష్యా అధ్యక్షుడు పుతిన్ మద్దతు ప్రకటించారు. కానీ అప్పటికే ఎంపిక జరిగిపోయింది.

తెలకపల్లి రవి

వెనిజులాకు వెన్నుపోటు

నోబెల్ బహుమానం ట్రంప్‌కు గాక వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు అందించినా ఆమె దాన్ని ఆయనకే అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. మరియా అమెరికా పౌరసత్వం తీసుకుంటారని కూడా మరో ప్రచారం బలంగానే జరిగింది. వెనిజులాలో చావెజ్ నాయకత్వాన ప్రత్యామ్నాయ శక్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అమెరికా ప్రత్యక్ష జోక్యంతోనే ప్రతీఘాత శక్తులు కుట్రలకు పాల్పడ్డాయి. ఇందులో సైనికాధికారులతోపాటు ప్రతిపక్ష నేతలు కొందరు, ముఖ్యంగా కొన్ని సంఘాల నాయకులు పాత్ర వహించారు. మరియా వారిలో ముఖ్యమైన వ్యక్తిగా ఎన్నికల్లో పోటీకి అర్హత కోల్పోయారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసేందుకు విదేశీ సామ్రాజ్యవాదులతో కలసి అడుగులేసిన ఆమె ప్రజాసామ్య యోధురాలు అనడంలోనే అసలు రహస్యం వుంది. శాంతి దూత భంగిమ దాల్చిన ట్రంప్ వాస్తవానికి హెచ్చరికలు జారీ చేసి మరీ వెనిజులాపై దాడికి యుద్ధ నౌకలు పంపారు. వాటిని మరియా స్వాగతించారు కూడా. ఆమెను నోబెల్ వరించడం వెనక ఈ రాజకీయాలన్నీ వున్నాయి. కాకుంటే ముందు నుంచీ ట్రంప్ చుట్టూ చర్చ తిప్పారు గనక ఆయనకు రాకపోవడం, ఈమెకు రావడం విశేషంగా ప్రచారమైంది. ఇది పథకం ప్రకారం సాగించిన డైవర్షనే.

సాహిత్య నోబెల్ రహస్యం

ఇక సాహిత్య నోబెల్ కూడా రాజకీయ రంగుతో నిర్ణయమయ్యే రివాజు మళ్లీ వచ్చినట్టే కనిపిస్తుంది. గతంలో అంటే అమెరికా ఆరంభించిన ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ లేదా చైనాల లోని అసమ్మతివాద రచయితలకు, ఆ వ్యవస్థను వ్యతిరేకించేవారికి వెతికి మరీ నోబెల్ ప్రకటించేవారు. 'డాక్టర్ జివాగో' వంటి రచనలు చేసిన బోరిస్ పాస్టర్‌నాక్‌కు 1958లోనే నోబెల్ ప్రకటించినప్పుడే అది మొదలైంది. తర్వాత దాన్ని హాలీవుడ్‌లో సినిమా తీశారు. తర్వాత కూడా కమ్యూనిస్టు వ్యతిరేక రచయిత అలెగ్జాండర్ సోల్జెనిత్సిన్ కే ఇచ్చారు. వారు ఎంత గొప్ప రచయితలనేది ఇక్కడ కీలకం కాదు. బహుమతి ప్రదాతల కొలబద్దలేమిటనేది తెలిపే విషయం. వీరిలో చాలామంది తర్వాత అమెరికాలోనే స్థిరపడ్డారు. నాటి జెకోస్లోవేకియా లోనూ వాక్లావ్ హావెల్ వంటి రచయితను ప్రత్యేకంగా ప్రచారమిచ్చి పైకి లేపారు. సోషలిజం విచ్ఛిన్నమైన తర్వాత ఆయన ఆ దేశ అధ్యక్షుడు కూడా అయ్యాడు. తూర్పు యూరప్‌లో పోలండ్‌లో సాలిడారిటీ పేరిట స్వంత సంస్థ పెట్టుకుని సోషలిజంపై కత్తి కట్టిన లెక్ వాలేసాకు నోబెల్ ఇచ్చారు. తర్వాత ఆయనా ఆ దేశాధ్యక్షుడైనాడు. వీరంతా నిజంగా తర్వాత కాలంలో తమ దేశాలను ఏ మేరకు బాగు చేశారనేది కాదు, ఆ దేశాలే ముక్కచెక్కలైనాయి. ఆస్కార్ అవార్డులలోనూ ఇది గట్టిగానే కనిపిస్తుంటుంది.

అయితే సరళీకరణ తర్వాత ప్రజల ఉద్యమాలు పెరగడంతో అనివార్యంగా కొందరు ప్రత్యామ్నాయ రచయితలకు ఇచ్చారు. గత పాతికేళ్లలోనూ ఆ విధమైన ఉదాహరణలు కొన్ని వున్నాయి. కానీ ట్రంప్ హయాంలో మళ్లీ పాత పద్ధతులకే తిరిగిపోవడం మొదలెట్టారు. ఈ సారి హంగేరీలో మొదటి నుంచి కమ్యూనిస్టు పాలనకు వ్యతిరేకంగా ఆలోచిస్తున్న లాస్‌జ్లో క్రాస్నా వంటి రచయితను ఏరికోరి ఎంపిక చేశారు. తూర్పు యూరప్ ప్రతికూల పరిణామాలకు బోణీ కొట్టిన దేశమే హంగేరీ. చరిత్రలో ఫాసిస్టు తరహా పోకడలు కూడా మొదట అక్కడ ఎక్కువ. తమాషా ఏమంటే ఇతర దేశాలలో తలదూర్చి తను చెప్పినట్టు నడవాలని శాసిస్తున్న ట్రంప్ స్వేచ్ఛను గురించి పాఠాలు చెప్పడం, ఆయన ప్రాణ స్నేహితుడైన మోడీ బృందం ప్రతిస్పందించం ఇక్కడ తమాషా. రచయితలు మీడియాపైన ఇప్పుడు జరుగుతున్న దాడులు, కేసులు, అరెస్టుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జె.ఎన్.యు) వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో విద్యార్థుల ప్రజాస్వామిక కార్యకలాపాలను, నిరసనలనూ అనుమతించడం లేదు. అమెరికాలోనే తమకు వ్యతిరేకంగా పోస్టు పెట్టినవారిని వెంటనే వెనక్కు పంపేస్తామంటూ ఆంక్షలతో వేధిస్తున్నారు. కళ్ల ముందు కనిపించే ఈ వైరుధ్యాలను మన బడా మీడియా ఎప్పుడూ చెప్పదు. వామపక్షాల వైఫల్యాలపైనే విశ్లేషణలు చేసేవారు పథకం ప్రకారం దశాబ్దాలుగా సాగుతున్న ఈ కుట్రపూరిత పోకడలను ప్రశ్నించరు. వారిలో చాలామందిపై ఇదే ఒత్తిడి పని చేస్తుంటుంది.

అన్నిటా అంతే...

రాజకీయాలు, సాహిత్య రంగాలలో నోబెల్‌కు పాక్షికత్వం వున్నా వైజ్ఞానిక, ఆర్థిక రంగాలలో అదేమీ వుండదని కొందరు అనుకుంటారు. ఆ గ్రహీతలలో చాలా మంది ప్రతిభావంతులనడంలో సందేహం లేదు గానీ వాటికీ పరిమితులున్నాయి. పద్ధతులున్నాయి. మరీ ముఖ్యంగా నోబెల్ కమిటీ నూతన సృజనలకు అవార్డులివ్వడం అరుదు. ప్రపంచంలో వున్న వాటిని కనుగొన్నవాటికే ఎక్కువగా ఇస్తుంటారు. అంటే ఇన్నోవేషన్ కన్నా డిస్కవరీకే ఇది లభిస్తుంటుంది. ఈ క్రమంలో మార్కెట్ వ్యవస్థ సామాజిక సాంకేతిక అవసరాలకు ఉపయోగపడే వాటిని, లేదంటే అసలైన సమస్యలకు ముసుగు తొడిగేవాటిని ఎంపిక చేస్తుంటారు. పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం ప్రకృతి వనరులను, మానవ వనరులను కొల్లగొట్టడంపై ఆధారపడి వున్నాయి. వాటికి మరిన్ని దారులు చూపడానికీ, ఆ సైద్ధాంతిక కోణాలను అందమైన పదాలతో కప్పిపుచ్చే వాటికి ఈ అవార్డులు దక్కుతాయి. అందులోనూ యూరప్ కేంద్రంగా ఎక్కువగా వుంటాయనేది విమర్శ.



నోబెల్ బహుమానం ట్రంప్‌కు గాక వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు అందించినా ఆమె దాన్ని ఆయనకే అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. వెనిజులాలో చావెజ్ నాయకత్వాన ప్రత్యామ్నాయ శక్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అమెరికా ప్రత్యక్ష జోక్యంతోనే ప్రతీఘాత శక్తులు కుట్రలకు పాల్పడ్డాయి. ఇందులో సైనికాధికారులతోపాటు ప్రతిపక్ష నేతలు కొందరు, ముఖ్యంగా కొన్ని సంఘాల నాయకులు పాత్ర వహించారు. మరియా వారిలో ముఖ్యమైన వ్యక్తిగా ఎన్నికల్లో పోటీకి అర్హత కోల్పోయారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసేందుకు విదేశీ సామ్రాజ్యవాదులతో కలసి అడుగులేసిన ఆమె ప్రజాసామ్య యోధురాలు అనడంలోనే అసలు రహస్యం వుంది. శాంతి దూత భంగిమ దాల్చిన ట్రంప్ వాస్తవానికి హెచ్చరికలు జారీ చేసి మరీ వెనిజులాపై దాడికి యుద్ధ నౌకలు పంపారు. వాటిని మరియా స్వాగతించారు కూడా. ఆమెను నోబెల్ వరించడం వెనక ఈ రాజకీయాలన్నీ వున్నాయి. కాకుంటే ముందు నుంచీ ట్రంప్ చుట్టూ చర్చ తిప్పారు గనక ఆయనకు రాకపోవడం, ఈమెకు రావడం విశేషంగా ప్రచారమైంది. ఇది పథకం ప్రకారం సాగించిన డైవర్షనే.

సృజనాత్మక విధ్వంసమా?

ఈ ఏడాది ఆర్థిక శాస్త్రంలో సృజనాత్మక విధ్వంసం (క్రియేటివ్ డిస్ట్రక్షన్) అనే అంశంపై పరిశోధనలు చేసిన ఫిలిప్ అఘియాన్, పీటర్ హోవిట్, జోయెల్ మోకిర్ లకు నోబెల్ ఇచ్చారు. నిజానికి ఈ మాటనే వైరుధ్యభరితమైంది. పెట్టుబడిదారీ విధానం లాభాల పెంపు కోసం ఉత్పత్తి సాదనాలను విప్లవీకరిస్తూ పోయే క్రమంలో ఒక దశ తర్వాత ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకు మధ్య వైరుధ్యం తీవ్రమై అన్నిటినీ కబళించిన ఆ వ్యవస్థ తనను తనే లేకుండా చేసుకుంటుందని మార్క్స్ చెప్పిన చారిత్రిక సత్యం. దానికి ముసుగులు వేసిన ఒక ప్రయత్నం ఈ సృజనాత్మక విధ్వంసం. అంతా మంచికే దారితీస్తుందనీ, గత రెండు వందల ఏళ్లలో అపూర్వమైన అభివృద్ధికి కారణం ఈ సృజనాత్మక విధ్వంసమేనని ఈ దృక్పథం చెబుతోంది. అమెరికా స్వయంగా ఇప్పుడు ఎదుర్కొంటున్న సంక్షోభం సంఘర్షణ చూస్తే చాలు ఈ మాటల మర్మం తెలుస్తుంది. మార్క్స్ బోధనలకు దీన్ని మెరుగుదలగా చెప్పడం మరో విపరీతం. ఇక్కడ సమస్య ఈ విధంగా వనరులు కొందరి చేతుల్లోగాక అందరికీ చెందివుంటే ఈ అభివృద్ధి మరెంత ప్రజాస్వామికంగా, విస్తృతంగా మెరుగ్గా వుండేదన్న చర్చలోకి వీరు వెళ్లనివ్వరు.

ఇక రసాయన శాస్త్రంలో నోబెల్ విధ్వంసకర వినాశకర విష పదార్థాలను, వాయువులను కూడా నిల్వ చేయడానికి అవసరమైన పరికరాల తయారీకి సంబంధించిన పరిశోధనకు ఇచ్చారు. భౌతిక శాస్త్రంలో నోబెల్ పదార్థాలలో లాగే శక్తికి సంబంధించి కూడా దాని పరిణామాన్ని గుర్తించి (క్వాంటిఫికేషన్) పదార్థ శకలాలను తరలించడానికి సంబంధించిన పరిశోధనకు ఇచ్చారు. శరీరంలో రోగనిరోధక (ఇమ్యూనిటీ) వ్యవస్థకు చెందిన టి. కణాలు బయటి నుంచి వచ్చి హాని చేసేవాటినే ధ్వంసం చేస్తూ లోపల సహజంగా వున్న కణజాలంపై దాడి చేయకుండా ఎలా గుర్తిస్తున్నాయో చెప్పే పరిశోధనకు వైద్యశాస్త్ర నోబెల్ ఇచ్చారు. ఇవన్నీ వైజ్ఞానికంగా ఉపయోగకరం అన్నది ఒకటైతే వాణిజ్య అవసరాలకు కూడా ఎక్కువ ఉపయోగపడతాయనేది మరొకటి.

పరిశోధనల లోతుల్లోకి వెళితే మరిన్ని దిగ్భ్రాంతికరమైన సంగతులు అర్థమవుతాయి. కనుక రాజకీయేతర రంగాల్లో కూడా నోబెల్ గ్రహీతల కృషి, విశేషాలను హర్షిస్తూనే అసలు సమస్యలను అవి తక్కువ చేసి చూపడం, కొత్త భాష ముసుగులు తొడిగి మరుగుపర్చే ప్రయత్నాన్ని గుర్తించడం అవసరం. వర్గ వ్యవస్థను కాపాడుకోవడమే లక్ష్యంగా పని చేసినప్పుడు శాస్త్ర సృజనాత్మక రంగాలు కూడా ఒక పరిధి దాటిపోవని ఇది మరోసారి నిరూపిస్తున్నది. ★

UNIMONI FINANCIAL SERVICES LIMITED

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **22.10.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: GUNTUR (GNR - D.No 5-87-27, 1st Floor, Opp KFC Restaurant, Main Road, Lakshmipuram, Guntur - 522007, Contact No : 7893799967) 2152224, 2192929, 2192954.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **22.10.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: KHAMMAM (KHM - D No 8 - 3 - 215, First Floor, Beside Indus Ind Bank, Wyra Road, Khammam - 507001, Contact no : 9959617256) 2129909, 2191790, 2208112, 2128520, 2142166, 2147190, 2128758, 2143038, 2147993, 2162521, 2164054, 2184049, 2184566, 2192750, 2160865, 2167228, 2192927.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Finance

CIN:L65910MH1984PLC032639

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిత భవనం, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070 ఫోన్:+91223802 4000, www.piramalfinance.com

అనుబంధం IV స్వాధీన నోటీసు (స్థిర ఆస్తి కోసం)

కింద సంతకం చేసిన వ్యక్తి **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని నిబంధన 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము.

క్ర.సం.	రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనం తేదీ
1	యూని కోడ్:- **02400006071** శాఖ పేరు: విజయవాడ వెంకటస్వామి రంగిసెట్టి నివాసి చిరునామా: డి.నం. 12-56, నంబూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522508 వెంకటస్వామి రంగిసెట్టి [illegible]	అంశం నం.1: అన్నీ నంబూరు గ్రామంలో, పెదకాకాని మండలం గుంటూరు జిల్లాలో ఉన్న 175.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి భాగం మరియు పార్సిల్. నం. 12.56. తూర్పు సరిహద్దు: ఎ. కృష్ణారెడ్డి ఆస్తి-28 అడుగులు, పశ్చిమం:3 అడుగులు వెడల్పు ఉమ్మడి మార్గం-28 అడుగులు దక్షిణం: టి. ప్రకాశ రెడ్డి ఆస్తి-29 అడుగులు ఉత్తరం: అంశం నం.2-55 అడుగులు. అంశం నం.2: నంబూరు గ్రామంలో, పెదకాకాని మండలం గుంటూరు జిల్లాలో ఉన్న 157 చదరపు గజాల విస్తీర్ణం: ఎ. కృష్ణారెడ్డి ఆస్తి-24.01 అడుగులు, పశ్చిమం: 3 అడుగులు. వెడల్పు ఉమ్మడి మార్గం-29 అడుగులు దక్షిణం: వస్తువు [illegible]	25-06-2025 రూ. 39,99,426/-	18-10-2025
2	యూని కోడ్:- **HLSA000A0FF5** శాఖ పేరు:- విజయవాడ [illegible]	[illegible]	25-06-2025 రూ. 40,94,273/-	18-10-2025
3	యూని కోడ్:- **BLSA000003C2 & BLSA00046968** [illegible]	[illegible]	25-06-2025 రూ. 90,50,679/-	17-10-2025
4	యూని కోడ్: **HLSA00008A0D** [illegible]	[illegible]	22-05-2025 రూ. 24,13,848/-	17-10-2025
5	యూని కోడ్:- **02400005390** [illegible]	[illegible]	16-Sep-24 రూ. 9,91,065/-	17-10-2025
6	యూని కోడ్:- **02400006203** [illegible]	[illegible]	20-Jul-2021 47,29,212/-	17-10-2025
7	యూని కోడ్:- **M0211091** [illegible]	[illegible]	25-06-2025 Rs.51,03,987/-	17-10-2025

స్థలం: విజయవాడ
తేదీ: 18.10.2025

అధీకృత అధికారి, పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్

'నో కింగ్స్' ఆందోళనలో వెల్లువలా పాల్గొన్న అమెరికన్లు, ఇన్‌సెట్‌లో ట్రంప్ దిష్టిబొమ్మ

ట్రంప్ రాజు కాదు....

అమెరికావ్యాప్తంగా "నో కింగ్స్" ఆందోళనలు

ఒక వైపు షట్ డౌన్, మరోవైపు ప్రజల నిరసనలు

ఆందోళనలో పాల్గొన్న లక్షలాది మంది

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా శనివారం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. న్యూయార్క్ నుండి శాన్‌ఫ్రాన్సిస్కో వరకు 50 రాష్ట్రాల్లో 2,500 పైగా ప్రదర్శనలు జరిగాయి. నగరాలు, పట్టణాల్లోని వీధులు, పార్కులు, బహిరంగ ప్రదేశాలు ఆందోళనకారులతో నిండిపోయాయి. జూన్‌లో జరిగిన ఆందోళనల కంటే ఎక్కువగా లక్షలాది అమెరికన్లు ఈ ప్రదర్శనల్లో పాల్గొని రికార్డు సృష్టించారు. అమెరికాలో రాజులు, సింహాసనాలు, కిరీటాలు లేవు అంటూ ట్రంప్‌ను ఉద్దేశించి నినాదాలు చేశారు. లేబర్ యూనియన్లు, ఇండివిజిబుల్ , ఎఎఫ్‌టి, మూవ్ ఆన్ , ఎస్‌ఇఐవి, ఎసిఎల్‌యు వంటి సంస్థలు ఈ ఆందోళనలకు నాయకత్వం వహించాయి. ప్రజాస్వామ్యాన్ని, వలసదారుల హక్కులను కాపాడాలని ఆందోళనాకారులు డిమాండ్ చేశారు..ప్రభుత్వం షట్‌డౌన్‌తో ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఉద్యోగులకు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకి సంభందించిన పనులకు అంతరాయం ఏర్పడింది. అక్రమ వలదారులు పేరు చెప్పి ప్రముఖ పట్టనాల్లో నేషనల్ గార్డులను ట్రంప్ మోహరించారు. అంతేకాదు చారిత్రాత్మక నగరం చికాగోను హత్యల నగరం అని హేళన చేశారు..దీంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబీకింది. దేశ రాజధాని వాషింగ్టన్ డీసి లోని నేషనల్ మాల్ వద్ద జరిగిన శాంతియుత ప్రదర్శనలో దాదాపు లక్ష మంది ప్రజలు పాల్గొన్నారు. దీనిలో ప్రముఖ సోషలిస్టు బెర్ని స్టాండర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ట్రంప్ ప్రజల ఆరోగ్య సేవలను నిలిపేయడం తగదన్నారు. ఇమ్మిగ్రేషన్ రైడ్స్‌తో వలస వచ్చినవారిపై క్రూరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రదర్శనలను హేట్ అమెరికా అని రిపబ్లికన్లు అంటున్నారని, అయితే ఇవి లవ్ అమెరికా ర్యాలీలని పేర్కొన్నారు..అమెరికా ఎన్నటికీ నిరంకుశత్వాన్ని ఆమోదించదని తెలిపారు.. అమెరికా హౌస్ స్పీకర్ మైక్ జాక్సన్ ఈ ప్రదర్శనలు హమాస్‌కు మద్దతుగా జరిగాయని, దీని వెనక మార్క్సిస్టులు, ఆంటీఫాలు ఉన్నారని ఆరోపించారు..డెమోక్రాట్లు కూడా సంఘీభావం తెలిపారు.. బెర్లిన్ , రోమ్, పారిస్, స్వీడన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాల వద్ద నో కింగ్‌డేకి మద్దతుగా పలువురు నిరసన చేసి మద్దతు తెలిపారు.

నో కింగ్స్ అంటే ఏంటి ?

అధ్యక్షుడు ట్రంప్ 79 వ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 14వ తేదీన వాషింగ్టన్ నేషనల్ మాల్ వద్ద భారీ ఎత్తున సైనిక ప్రదర్శనలు, ప్రత్యక్ష సంగీత కచేరీలను ఉత్సవంగా నిర్వహించారు. దీనికి సుమారు 375 కోట్లు ఖర్చు చేశారు. ఇది అలనాటి రాజుల పుట్టిన రోజుల వేడుకలను తలపించేదిగా ఉందని అనేక మంది విమర్శించారు.

దీన్ని వ్యతిరేకిస్తూ 200 పైగా సంస్థలు ట్రంప్ వలస విధానాలను నిరసిస్తూ అదే రోజు ఆందోళనలకు పిలుపునిచ్చారు.. అలా ట్రంప్ పుట్టిన రోజు సందర్భంగా ఆవిర్భవించిందే నో కింగ్స్ డే ఆందోళనలు. రెండో విడతగా శనివారం నాడు ఆందోళనలు నిర్వహించారు. అమెరికా నియంతల పరిపాలనలో లేదని, ట్రంప్ రాజు కాదని ప్రజలదే అధికారమని అమెరికన్లు నిరసనలతో దేశమంతా హోరెత్తించారు..ఈ నిరసనలతో డెమోక్రాట్లు ఆందోళన చెందారు. దీంతో శనివారం ట్రంప్ మీడియాతో నేనే రాజును కాదు' అని చెప్పాల్సి వచ్చింది.

ఎన్నికల వేళ.. ఎన్‌డిఎకు ఎదురుదెబ్బ!

- ఎల్‌జెపి నామినేషన్‌ను తిరస్కరించిన ఇసి
- తొలి దశ బరిలో 1250 మంది

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ పాలక ఎన్‌డిఎకు శనివారం ఎదురుదెబ్బ తగిలింది. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీ అయిన లోక్ జన్‌శక్తి పార్టీ (రాం విలాస్) అభ్యర్థి సీమా సింగ్ నామినేషన్ పత్రాల్లో తేడాలు ఉండటంతో, వాటిని ఎన్నికల సంఘం తిరస్కరించింది. మర్హౌరా అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్ల పత్రాల పరిశీలన సందర్భంగా రిటర్నింగ్ అధికారి ఆమె అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ పార్టీ అయిన ఎల్‌జెపి(రాం విలాస్)కు సీట్ల సర్దుబాటులో భాగంగా 29 సీట్లు లభించాయి.

1250కి పైగా నామినేషన్లు

మొదటి దశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు నవంబరు 6న జరగనున్న ఎన్నికలకు 1250 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇంకా జిల్లాల నుండి డేటా పూర్తిగా రావాల్సి వుందని, ఈ సంఖ్య పెరిగే అవకాశముందని పేర్కొంది. శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగిసింది. మరోవైపు జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం) స్వతంత్రంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఆరు సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. భోజ్‌పురి సినీ స్టార్లు, ఇతర కళాకారులు పోటీ చేస్తుండడంతో ఈసారి బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సెలబ్రిటీ కళ వచ్చింది. ఆర్‌జెడి ప్రముఖ నటుడు కేసరిలాల్ యాదవ్‌ను చాప్రా నుండి నిలబెట్టగా, బిజెపి జానపద గాయకురాలు మైథిలి థాకూర్‌ను అలీనగర్ నుండి నిలబెట్టింది. దీపావళి, ఛాత్ పండుగలకు ఎన్నికలు తోడవడంతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన బీహారీలు స్వంత ఊరు బాట పట్టారు.

'విద్యుత్' సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటాలు

(మొదటిపేజి తరువాయి)

సమానంగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, అన్ని కోర్ ఆక్టివిటీస్ లో కూడా కాంట్రాకు కార్మికులు పనిచేస్తున్నందున సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అనేది కార్మికుల న్యాయమైన హక్కు అని అన్నారు. కార్మికుల హక్కును కూడా విద్యుత్ యాజమాన్యాలు విస్మరిస్తున్నాయని వారు తెలిపారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేసుకుని యాజమాన్యం నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దశలవారీగా క్రమబద్ధీకరించాలనేది తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. యువగళం పాదయాత్ర లో ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్ములను @ద.మ.రైల్వే ఇండియా పై పాటించండి ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in చూడండి.

టెండరు నం. GTL-EM-32-2025-26 తేది: 16.10.2025 PUB/1312

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ / గుంతకల్లు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది.

టెండర్ నం.: GTL-EM-32-2025-26 పని పేరు: గుంతకల్ డివిజన్: ABSS స్టేషన్‌లో COP లపై పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అంచనా విలువ: (రూ): 10,98,30,205.25/-

ముగింపు తేది మరియు సమయం: 10-11-2025 మ 3.00 గం.లకు టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క దిద్దుబాటు, ఏదైనా ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరు డాక్యుమెంటు http://www.ireps.gov.in నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్లు

టెండరు నం.GTL-EM-52-2025-26 తేది: 17.10.2025 PUB/1313

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్లు భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన కోసం వ్యవహరించడం ద్వారా ఈ-టెండర్లను ఆహ్వానిస్తుంది.

టెండర్ నం.: GTL-EM-52-2025-26 పని పేరు: .గుంతకల్ డివిజన్: ADEE/M/TPTY సబ్-డివిజన్‌లో స్టేషన్లు, సేవా భవనాలు మరియు వస్తువుల షెడ్లకు ప్రతిపాదిత విద్యుత్ మరమ్మతులు అంచనా విలువ: (రూ): 1,10,09,524.95/-

ముగింపు తేది మరియు సమయం: 10-11-2025 మ 3.00 గం.లకు టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క దిద్దుబాటు, ఏదైనా ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండర్ డాక్యుమెంట్‌ను టెండరుదారులు http://www.ireps.gov.in నుండి ఉచితంగా జారీ చేస్తారు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్లు

టెండర్ నం: CRS-E-06-25-26 PUB/1314

భారత రాష్ట్రపతి తరపున DY.CME/CRS/TPTY ఈ-టెండర్లను ఆహ్వానిస్తుంది. టెండర్ నెం: ఇక్కడ పేర్కొన్న ముగింపు తేదీ క్రింద 11:00 గంటల వరకు పేర్కొనబడింది. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌లో మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అలాంటి ఏదైనా మాన్యువల్ ఆఫర్‌ను విస్మరిస్తారు.

క్ర.సం 1: పని వివరణ: టెండర్ నం: CRS-E-06-25-26 కొత్తగా నిర్మించిన విద్యుత్ ఏర్పాట్లు క్యారేజ్ రిపేర్ వద్ద పెయింట్స్ మరియు రబ్బరు పదార్థాల నిల్వ కోసం గోడౌన్ షాప్, తిరుపతి అంచనా. విలువ (రూ)లలో: 45,21,840/- బిడ్ సెక్యూరిటీ (రూ)లలో: 90,400 పూర్తి సమయము: 60 రోజులు ముగింపు తేదీ: 05.11.2025 మ. 11.00 గం.లకు

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజి రిపేయిర్ షాపు, తిరుపతి మరిన్ని టెండర్ షరతులు/వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉంది) మరియు టెండర్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి డాక్యుమెంట్లు, కోరిజెండం, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ని సందర్శించండి.

డిప్యూ.చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ క్యారేజ్ రిపేయిర్ షాప్/తిరుపతి

టెండర్ నం: G/E.29/Tr./ టెండర్ నోటీసు/26/2025-26 PUB/1315

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన కోసం సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / గుంతకల్ కింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-54-2025-26 పని పేరు: GTLOHE/PSi మౌలిక సదుపాయాల కోసం డివిజన్-విశ్వసనీయత మెరుగుదల GTL-RU &GDR-RU సెక్షన్ బ్రాంచ్ లైన్లు 160 చదరపు మిమీ G-జంపర్ కేటాయింపు. అంచనా విలువ (రూ): 87,53,420/- ఇఎమ్‌డి (రూ): 1,75,100/-

టెండరు ముగింపు తేది మరియు సమయము: 10.11.2025 మ. 3.00 గం.లకు

గమనిక: 1. టెండరు డాక్యుమెంట్ www.ireps.gov.in నుండి టెండరర్ల ద్వారా ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in ను లాగిన్ చేయండి. సవరణ పత్రం ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లోనే జారీచేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్లు

టెండర్ నం. Y-SG-36-2025-26-19 & 20 తేది: 17.10.2025 PUB/1316

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజన్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కింది పనులకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు తేదీ 17.11.2025 ఉదయం 11.30 గంటల వరకు.

క్ర.సం.: 01 టెండర్ నం.: Y-SG-36-2025-26-19 పని పేరు: హైదరాబద్ డివిజన్: IP-MPLS ఏర్పాటు. అంచానా విలువ(రూ): 31872216.22 ఇఎమ్‌డి (రూ): 309400

క్ర.సం.: 02 టెండర్ నం.: Y-SG-36-2025-26-20 పని పేరు: వార్షిక భూమి నిర్వహణ ఒప్పందం మెస్సర్స్ అను విద్యుత్ లీకేజ్ డిటెక్టర్లు హైదరాబాద్ డివిజన్‌ను రెండేళ్ల పాటు స్వాధీనం చేసుకున్నారు. అంచానా విలువ (రూ): 52,72,830 ఇఎమ్‌డి (రూ). 105500

సీనియర్ డివిజనల్ సిగ్నెల్ మరియు టెలికాం ఇంజనీర్, హైదరాబాద్

ఇ-టెండర్ నోటీసు నం 1) GNT/SG/36/355, తేది: 16.10.2025 మరియు 2) GNT/SG/36/356, తేది: 17.10.2025 PUB/1317

క్రింద పేర్కొన్న పనులకు 10.11.2025 మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ-టెండర్లను కింద సంతకం చేసిన వ్యక్తి ఆహ్వానిస్తాడు.

ఐడి నం.: 355 పని పేరు: 1) ఎస్ మరియు టి నంబూర్ మరియు మంగళగిరి స్టేషన్ల మధ్య కి.మీ 15/27-29 వద్ద ఎల్‌సి నెం.10 స్థానంలో RUB నిర్మాణానికి ప్రతిపాదనకు సంబంధించి పని. 2) ప్రతిపాదితజి ఎల్‌సి నెం. 268 కి.మీ 73/1-2 వద్ద సావల్యాపురం వినుకొండ స్టేషన్ల పరిధిలో RUB నిర్మాణం. 3) నల్లపాడు - బందరుపల్లి స్టేషన్ల మధ్య కి.మీ 10/5-6 వద్ద ఎల్‌సి నెం.07 స్థానంలో RUB నిర్మాణం. ప్రాపోజల్ తో టెలికాం నిర్మాణం. 4) గుంటూరు డివిజన్‌లో మానవ సదుపాయంతో కూడిన ఎల్‌సి నెం:16@VLG% వద్ద సబ్‌వే ఏర్పాటుకు సంబంధించి ఎస్ మరియు టి పని. 5) గుంటూరు డివిజన్‌లోని తెనాలి - గుంటూరు సెక్షన్‌లోని వెజాండ్ల - మణిపురం క్యాబిన్ స్టేషన్ల మధ్య ఎన్‌హెచ్ 16లోని చిలకలూరిపేట - విజయవాడ సెక్షన్‌లోని కి.మీ. 406+300 వద్ద 2 లేన్ల ROB తో ROB పునర్నిర్మాణానికి సంబంధించి ఎస్ మరియు టి పని. ప్రకటన టెండర్ విలువ (రూ): 2,44,78,164.21 ఇ.ఎం.డి./బిడ్ సెక్యూరిటీ (రూ): 2,72,400/- టెండర్ డాక్యుమెంట్ విలువ (రూ): ఏమీలేదు

ఐడి నం.: 356 పని పేరు: 1) గుంటూరు డివిజన్‌లోని 97 ప్రదేశాలలో ఆటో ఫ్యూజ్ చేంజ్ ఓవర్ సిస్టమ్ ఏర్పాటు 2) గుంటూరు డివిజన్‌లోని 20 ప్రదేశాలలో డిజిటల్ డిస్ప్లేతో ఆటో ఫ్యూజ్ చేంజ్ ఓవర్ సిస్టమ్ మరియు ఎర్త్ లీకేజ్ డిటెక్టర్ ఏర్పాటు. 3) గుంటూరు డివిజన్‌లో లోపాల నివారణ నిర్వహణ మరియు రిమోట్ డయాగ్నస్టిక్ త్వరిత మరమ్మత్తు మరియు నిర్వహణ కోసం మౌలిక సదుపాయాలు ప్రకటన టెండర్ విలువ (రూ): 4,04,84,029.70 ఇ.ఎం.డి/బిడ్ సెక్యూరిటీ (రూ). 3,52,400/- టెండర్ డాక్యుమెంట్ విలువ (రూ): ఏమీలేదు.

1. టెండర్లు తెరిచే తేదీ తరువాత సెలవు దినంగా ప్రకటించబడితే, ఆ తర్వాతి పని దినాన నిర్ణీత సమయంలో టెండర్లు తెరవబడతాయి.
2. ఆన్‌లైన్‌లో ఇ-బిడ్‌లు సమర్పించడానికి చివరి తేదీలు 10.11.2025 నుండి మ. 12:00 గంటల వరకు.
వివరణాత్మక సమాచారం కోసం www.ireps.gov.in వద్ద ఉన్న మా వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి.
3. తదుపరి ఏవైనా కమ్యూనికేషన్/దిద్దుబాటు ఉంటే www.ireps.gov.in ఈ-పోర్టల్ ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

A1652 సీనియర్ డివిజనల్ సిగ్నెల్ మరియు టెలికాం ఇంజనీర్, గుంటూరు

తదుపరి టెండరు షరతులు/ వివరాలు మరియు టెండరు పత్రాల డౌన్‌లోడింగ్ కొరకు, దయచేసి www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inవద్ద వెబ్‌సైట్‌ను దర్శించండి.

నకిలీ మద్యం కేసు నిందితులకు ముగిసిన కస్టడీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : నకిలీ మద్యం కేసులో రిమాండ్‌లో ఉన్న పదిమంది నిందితుల కస్టడీ ముగియడంతో వారిని శనివారం సబ్‌జైలుకు తరలించారు. ప్రధాన నిందితుడు సురేంద్రనాయుడును ఆదివారం మరోసారి విచారించనున్నారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak

నమోదిత కార్యాలయం: 27 బికెసి, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.సి-27, 'జి' బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా తూర్పు, ముంబై-400051. #6-3-1109/1, 2 వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజభవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

సవరణ

లోన్ ఖాతా నం.7813369706,7747TL0100000089 కు సంబంధించిన ప్రకటనను "డిమాండ్ నోటీసు"లో చూడండి సిఆర్‌ఎన్ నం.378927808 1. మెసర్స్ "ఆర్.కె.బిల్డర్స్ మరియు డెవలపర్స్" 18-10-2025 న వార్తాపత్రికలో ప్రచురణచేయబడింది. ఈ నోటీసు **"కొటక్ మహీంద్రా ప్రైమ్ లిమిటెడ్"** కు బదులు **"కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** నోటీసుగా పరిగణించబడింది.

ప్రదేశం: గుంటూరు, తేది: 19-10-2025 సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరుపున.

Union Bank of India — A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత :1) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ పిన్నమనేని హరీష్, ప్లాట్ నెం.13, వాసుదేవ గార్డెన్స్, వినుకొండ రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601, **2) శ్రీ పిన్నమనేని హరీష్ (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి: రవి కిషోర్,** ఫ్లాట్ నెం.301, విద్యావిహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, **3) శ్రీ కోటా పోతురాజు (డైరెక్టర్), తండ్రి: రామయ్య,** హెచ్.నెం.5-68, చవిటిపాలెం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523302. **4) శ్రీ మోటుకూరి లక్ష్మణ్‌కుమార్ (డైరెక్టర్), తండ్రి: రామారావు,** డి.నెం.4-3-19, కోటప్పకొండ రోడ్డు, రవింద్ర నగర్ దగ్గర, నరసరావుపేట-522601. **5) శ్రీ మోటుకూరి రామారావు, తండ్రి: ఆంజనేయులు,** హెచ్.నెం.4-319, కోటప్పకొండ రోడ్డు, రవింద్ర నగర్ దగ్గర, నరసరావుపేట-522601, **6) శ్రీమతి మారాసు హరిత, భర్త: పిన్నమనేని హరీష్,** ఫ్లాట్ నెం.301, విద్యావిహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601.

విషయం : బ్యాంక్ వారికి మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.01-04-2021న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.06-01-2022న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనముగా స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనముగా స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.

ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు [illegible]

తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 : డి.03.02.2015 నాటి దస్తావేజు నెం.1840/2015, గుంటూరు జిల్లా, నరసరావుపేట మండలం, కొండకావూరు గ్రామం [illegible]

ఐటమ్ నెం.2 : డి.16.04.2010 నాటి దస్తావేజు నెం.5337/2010, [illegible]

ఐటమ్ నెం.3 : డి.19.01.2015 నాటి విక్రయ దస్తావేజు నెం.910/2015, గుంటూరు జిల్లా, [illegible]

ఐటమ్ నెం.4 : డి.15.05.2015 నాటి దస్తావేజు నెం.7027/2015, గుంటూరు జిల్లా, [illegible]

ఐటమ్ నెం.5 : డి.16.05.2016 నాటి దస్తావేజు నెం.6657/2016, గుంటూరు జిల్లా, [illegible]

ఐటమ్ నెం.6 : [illegible] ఫ్యాక్టరీ ప్రాజెక్ట్ భూమి మరియు అందులోని బిల్డింగ్ **మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారికి చెందినది. **దీనికి హద్దులు : తూర్పు:** పియస్‌యన్ రాజు మరియు మొదలగువారి భూమి యొక్క ఆస్తి, **పడమర: :** పియస్‌యన్ రాజు మరియు మొదలగువారి భూమి యొక్క ఆస్తి, **ఉత్తరం:** నక్కల రోడ్డు మరియు కొండ, **దక్షిణం:** ఏల్చూరి సుబ్బారావు యొక్క ఆస్తి.

ఐటమ్ నెం.7 : ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం, శంకరలింగం గుడిపాడు గ్రామం, సర్వే నెంబర్లు 7/1, 7/2, 7/3, 7/4 మరియు 18/1ఎ లోని మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వారికి చెందిన బిగించబడిన ప్లాంట్ మిషనరీ.

స్థలం : విజయవాడ, తేది : 30-09-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు **ఐసిఐసిఐ బ్యాంకు** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / లోన్ ఖాతా పేరు	ఆస్తి వివరణ / స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	పిఆర్ ఫార్మా మెడికల్ ఏజెన్సీ, తనంకి రాంబాబు మరియు బాబు రావు తనంకి/ రాంబాబు నం 23-21-2 రెవెన్యూ వార్డు నం 23 విజయవాడ-521235/ '395905001879.	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరణ ప్రకారం కవర్‌చేయబడిన సైటు యొక్క విస్తీర్ణత 346.66, చ.గ.లు లేదా 289.8 చ.మీ.లు., బేరింగ్ ప్లాట్ నం.బి15తో, ఆర్.ఎస్.నం.360, వార్డు నం.1, విశన్న గ్రామ పంచాయితీ, విశన్నపేట మండలం, కృష్ణా జిల్లా., ఎ.పి. విశన్నపేట సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో, కృష్ణా జిల్లా.,వద్ద వుంది. మరియు ప్రస్తుతం తనంకి బాబురావు తండ్రి. కుటుంబ రావు స్వాధీనతలో వుంది. డాక్యుమెంట్ నం.6046/2020 లోని సరిహద్దు(346.66 చ.గ.,లు కొలత కలిగిన ఏరియా) సరిహద్దులు: ఉత్తరం వైపు: తనంకి కుటుంబరావు దక్షిణం వైపు: పెండెం రామ తులసి బి14 సైటు తూర్పు వైపు: మదంపాటి సత్యనారాయణ సైటు పడమర వైపు: 33 అడుగుల వెడల్పు రోడ్డు. భౌతిక స్వాధీనతా తేది 16 అక్టోబరు 2025.	June 24, 2025/ Rs. 26,23, 771.18/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 18 అక్టోబరు, 2025, ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం.	రుణగ్రహీత(లు) /లోన్ ఖాతా పేరు	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	షేక్ రజియా బేగం/ షేక్ నూరుద్దీన్/ LBGTR00005769666/ LBGTR00005775996	రెసిడెన్షియల్ ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్సిల్ బ్రాడిపేట్, గుంటూరు అర్బన్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఆంధ్రప్రదేశ్ వద్ద వుంది. బేరింగ్: ఇంటి నం.:566-1 ప్లాట్ నం.:జి7లో, వార్డు-బ్లాక్ నం.:5-66 సర్వే నంలు.: 23/1, 4/4, 29ఎ, 30, 24/2సి లలో కవర్‌చేయబడిన విస్తీర్ణత: 23.90 చదరపు గజాలు మరియు ఫ్లాట్ నం.:406 అపార్టుమెంటు పేరు: శ్రీనివాస టవర్స్ నిర్మించబడిన ప్రాంతం: 950 చదరపు అడుగుల సర్ఫేస్ ఏరియా మరియు ఆస్తి యొక్క సరిహద్దు: ఉత్తరం: పెద్ది చలపతిరావు యొక్క ఆస్తి (సైటు-86 అడుగులు) దక్షిణం: 30 అడుగుల వెడల్పు మునిసిపల్ రోడ్డు (సైటు-86 అడుగులు) తూర్పు: కంచర్ల ఆంజనేయుల ప్లాట్ (సైటు-90 అడుగులు) /కామన్ కారిడార్ (అపార్టుమెంటులో) పడమర: 50 అడుగుల వెడల్పు మునిసిపల్ రోడ్డు (సైటు-90 అడుగులు)/ఓపెన్ టు స్కై (అపార్టుమెంటులో ఫ్లాట్ నం.406 శ్రీనివాస టవర్స్‌లో ఈ లోపలి సరిహద్దులు కలిగివుంది: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై తూర్పు: కామన్ కారిడార్ పడమర: ఓపెన్ టు స్కై./ లాంఛనాప్రయ స్వాధీనత/17/10/2025.	23.06.2025 Rs. 30,24,069.16/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : అక్టోబర్ 18, 2025
ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున.

బాణాసంచాను నిషేధించిన సిక్కిం

గాంగ్టక్ : దీపావళి (అక్టోబర్ 20)కి ముందు సిక్కిం బాణాసంచాపైనా, సింగిల్ యూజ్ ప్లాసిక్స్‌పైనా నిషేధం విధించింది. రాష్ట్రంలో అన్ని రకాల ధ్వని, కాంతిని వెదజల్లే బాణసంచాను పేల్చడం కానీ, వాటి అమ్మకంపైనా, తయారీపైనా సిక్కిం కాలుష్య నియంత్రణ బోర్డు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా టపాకుల్ని కాల్చవద్దని, సింగిల్ యూజ్ ప్లాసిక్స్ (ఒకసారి వాడి పడేసేవి) వాటిని ఉపయోగించొద్దని, పర్యావరణానికి హాని కలగకుండా ప్రత్నామ్నాయమైన వేడుకల్ని జరుపుకోవాలని పౌరులని కాలుష్య నియంత్రణ బోర్డు కోరింది. కాగా, అలీఘర్‌లోని నుమై గ్రౌండ్‌లోని పటాకుల మార్కెట్‌లో వివిధ రకాల టపాసులు అందుబాటులో ఉంటాయి. ఈ మార్కెట్లో అందరినీ ఆకట్టుకునేలా 'ఆపరేషన్ సింధూర్', భారత క్రికెటర్ రింకు సింగ్ పేర్లతో ఉన్న బాణాసంచాను అమ్ముతున్నారు. దీంతో విపరీతంగా అమ్మకాలు పెరుగుతున్నాయి.

దీపావళికి స్పెషల్ రైళ్లు

ప్రజాశక్తి-కుప్పం

దీపావళి పండుగ సందర్భంగా ఆరు రోజులు పాటు కుప్పం మీదుగా రైల్వే శాఖ స్పెషల్ ట్రైన్స్ నడపనుంది. రాత్రి 7.55 గంటల బెంగళూరు సిటీ నుండి 9.55 గంటలకు కుప్పం చేరుకుని జోలార్ పేట్ వెళుతుంది. తిరిగి అర్ధరాత్రి 11:50 గంటలకు కుప్పం నుండి బెంగళూరు వెళ్లనుంది. ఉదయం 9.40 గంటలకు బెంగళూరు సిటీ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు కుప్పం చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం 12.15 గంటలకు కుప్పం నుండి బయలుదేరి 3 గంటలకు బెంగళూరు సిటీ చేరుకుంటుంది.

యూనియన్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ఆఫ్ ఇండియా
సూర్యారావుపేట శాఖ, విజయవాడ **సవరణ**
ది.28-09-2025న "ప్రజాశక్తి" విజయవాడ దినపత్రికలో ప్రచురించిన ఈ-వేలం ప్రకటన నోటీసులో ఋణగ్రహీత మెస్సర్స్. కె.పి.అప్పారెల్ మర్చెండైసింగ్ ఈ-వేలం నోటీసులో దయచేసి ఇ-వేలం సమయం మధ్యాహ్నం 12:00 నుండి సాయంత్రం 5:00 వరకు గమనించగలరు. మిగిలిన వివరములలో ఎటువంటి మార్పులు లేవు.
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్పొరేషన్‌లో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం..!

- ఉద్యోగోన్నతుల కోసం అడ్డదారులు
- స.హ.చట్టంతో నకిలీ వ్యవహారం బహిర్గతం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగోన్నతుల వేళ నకిలీ సర్టిఫికెట్ల బాగోతం వెలుగు చూస్తోంది. సాధారణంగా ఉద్యోగుల నూతన నియామకం కారుణ్య నియామకాల సమయంలో విద్యార్హతలను బట్టి అటెండర్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ల నియామకాలు జరుగుతాయి. ఉద్యోగుల విద్యార్హతలకు సంబంధించి సర్టిఫికెట్లను జాయినింగ్ సమయంలో సమర్పించాల్సి ఉంటుంది. కార్పొరేషన్‌లో నిర్దేశిత విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కారుణ్య నియామకం జరిగినప్పటి నుంచి ఐదు సంవత్సరాలలోపు అందజేస్తామని పేర్కొంటూ కొందరు జూనియర్ అసిస్టెంట్లుగా నియమితులయ్యారు. ఇలా కొందరు ఉద్యోగ విధుల్లో చేరి ఐదు సంవత్సరాల దాటినా సంబంధిత సర్టిఫికెట్లను సమర్పించకుండానే ఇంక్రిమెంట్లను పొందారు. వాటిని సర్వీస్ రిజిస్టర్‌లో సైతం నమోదు చేయించారు. నిబంధనల ప్రకారం సర్టిఫికెట్ల సమర్పణ తర్వాతనే ఇంక్రిమెంట్ల తీసుకున్నట్లు ఎస్ఆర్‌లో నమోదు చేయించాల్సి ఉంటుంది. ఇలాంటి తతంగం ఏమీ లేకుండానే కార్పొరేషన్‌లో కొందరు గుమాస్తాలు ఇంక్రిమెంట్లను దర్జాగా డ్రా చేసినట్లు తెలుస్తోంది.

మూడేళ్లుగా పెండింగ్‌లోనే సర్టిఫికెట్ల పరిశీలన

కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు పోటీపడుతున్న ఉద్యోగులు ప్రస్తుతం హడావుడిగా సర్టిఫికెట్లను అందజేశారు. ఇందులో చాలా పత్రాలు ఇతర రాష్ట్రాలలో గుర్తింపు పొందని యూనివర్శిటీల నుంచి తీసుకొచ్చి అందజేసినట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్లు సమర్పించిన తర్వాత అవి నిజమైనవా లేక నకిలీవా అన్న అంశం నిర్ధారించడానికి జినైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం బోర్డుకి పంపాల్సి ఉంటుంది. సాధారణంగా 20 రోజుల్లోపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిపి, అవి నిజమైనవా.. లేక నకిలీవా.. అన్న అంశంపై విచారణ జరిపి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లకు బోర్డు నుంచి సమాచారం పంపుతారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుంచి సర్టిఫికెట్లు తీసుకొచ్చి అందజేసిన ఉద్యోగుల సర్టిఫికెట్లు గడచిన మూడేళ్లుగా బోర్డులోనే పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇటీవల రెవెన్యూ విభాగంలో బిల్ కలెక్టర్‌గా పనిచేసే ఒక ఉద్యోగి డిగ్రీ విద్యార్హతను పూర్తిచేసుకుని సంబంధిత పత్రాలను కార్పొరేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ విద్యార్హత పత్రాల పరిశీలన నిమిత్తం బోర్డుకు పంపారు. 15 రోజుల్లోపు వీటిని పరిశీలించి అవన్నీ అసలైన పత్రాలనే నివేదికను కార్పొరేషన్‌కు పంపారు. 15 రోజుల సమయంలోనే ఒక ఉద్యోగి పంపిన పత్రాల పరిశీలన పూర్తి చేసుకుని రాగా, మూడేళ్ల క్రితం పంపిన వాటి పరిస్థితి మాత్రం ఇంకా తెలియడం లేదు. మూడేళ్ల క్రితం పంపిన వాటిలో నకిలీ సర్టిఫికెట్లు ఉన్నాయా.. లేక ఆ పత్రాలను అడ్డుపెట్టుకుని కాసుల వ్యాపారానికి కొందరు ఉద్యోగులు ఎవరైనా తెరలేపారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

స.హ.చట్టంతో వెలుగు నకిలీ సర్టిఫికెట్ల బాగోతం

కార్పొరేషన్‌లో సీనియర్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతుల జాబితాలో విద్యార్హత లేని వారి పేర్లను చేర్చారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యోగోన్నతికి అన్ని అర్హతలుండి, ఉన్నత విద్య చదివిన ఓ ఉద్యోగి ఉద్యోగోన్నతుల జాబితా తయారీపై సంబంధిత అధికారులను ఇటీవల ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సదరు ఉద్యోగ అభ్యర్థనను పరిగణలోకి తీసుకోకుండా సీనియార్టీ జాబితా తయారీలో పక్షపాత ధోరణిని అవలంభించడంతోనే ఉద్యోగ వర్గాల్లో విభేదాలు బహిర్గతం అయినట్లు సమాచారం. ఈ క్రమంలో సీనియార్టీ జాబితాలో ఉన్న వారి విద్యార్హతలకు సంబంధించి సమాచార హక్కు చట్టం ప్రకారం ఉద్యోగి దరఖాస్తు చేసి వివరాలు సేకరించినట్లు చర్చ నడుస్తుంది. ఈ వివరాలు అందడంతో సీనియార్టీ జాబితాలో ఉన్న వారి విద్యార్హతలతో పాటు మరికొందరు ఉద్యోగుల విద్యార్హతలు సైతం బోగస్‌వని తేలినట్లు సమాచారం. గతంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసి, ప్రస్తుతం మరో విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి విద్యార్హతలు సైతం నకిలీవిగా తేలినట్లు తెలుస్తోంది. సమాచార హక్కు విషయంలో ఉద్యోగోన్నతుల జాబితాలో ఉన్న వారి వివరాలు తీసుకోకుండా అందరివీ ఎందుకు తీసుకుంటున్నావంటూ పలువురు అధికారులు సమాచారం అడిగిన ఉద్యోగితో వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది. ఓ వైపు నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం నడుస్తుండగానే మరో వైపు జాబితాలో ఉన్న వారు దొడ్డిదారిన ఉద్యోగోన్నతి పొందేందుకు పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో నకిలీ సర్టిఫికెట్ల బాగోతంపై కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుని ఉద్యోగోన్నతుల అంశాన్ని పూర్తి చేస్తారన్న దానిపై ఉద్యోగ వర్గాల్లో సర్వత్రా చర్చ నడుస్తోంది.

కీలక ప్రాజెక్టులకు, చట్టాలకు
హిందీ, సంస్కృతం పేర్లెందుకు పెడుతున్నారు

- కేంద్రానికి స్టాలిన్ ప్రశ్న

చెన్నై : దేశంలోని కీలకమైన ప్రభుత్వ ప్రాజెక్టులకు, చట్టాలకు హిందీ, సంస్కృతం పేర్లు పెట్టడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. కేంద్రం పాల్పడుతున్న ఈ విధమైన చర్యలపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని స్టాలిన్ అన్నారు. అవినీతిపరులైన వ్యక్తులు బిజెపి కూటమిలో చేరిన తర్వాత 'వాషింగ్‌మెషిన్'లో మరకలు పోయి తెల్లగా అయినట్లు.. వీరెలా అవినీతిమరకలు పోయి నీతిమంతులవుతారు? అని స్టాలిన్ ప్రశ్నించారు. దేశంలోని ముఖ్యమైన ప్రాజెక్టులకు, చట్టాలకు హిందీ, సంస్కృతంలో మాత్రమే పేర్లు పెట్టడం ఎలాంటి అహంకారం? కేంద్ర మంత్రులే మన పిల్లలకు శాస్త్రానికి విరుద్ధంగా మూఢనమ్మకాలను ఎందుకు బోధిస్తున్నారు? ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా గందరగోళం సృష్టించడం ద్వారా మీరు ఏమి సాధించాలనుకుంటున్నారా? అని స్టాలిన్ ప్రశ్నించారు. ఇటీవల ఇసి చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పైనా ఆయన ప్రశ్నించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం ప్రజల ఓట్లను దోచుకునే ఓట్ల దొంగతనానికి ఎస్ఐఆర్ ఎందుకు మద్దతు ఇస్తుంది? తమిళనాడు శాస్త్రీయంగా నిరూపించినా.. దానిని ఎందుకు అంగీకరించడం లేదు? దానికెందుకు అయిష్టత చూపుతున్నారు? ఈ ఎస్ఐఆర్ నివేదిక ఓ కిలాడి నివేదిక. ఇది కిలాడి నివేదికను కాదని ఎందుకు ఎదురుదాడికి దిగుతున్నారు? వీటన్నింటికీ సమాధానాలు దొరుకుతాయా? లేదా? ఎప్పటిలాగే వాట్సాప్ విశ్వవిద్యాలయం ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ప్రారంభిస్తారా? అని స్టాలిన్ కేంద్రంపై ప్రశ్నలు సంధించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ, విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s AIMS విజయవాడ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: ఊకోటి కృష్ణచైతన్య** (ఋణగ్రహీతగా మరియు శ్రీమతి ఉకోటి రాజాకుమారి (లేటు) ఋణగ్రహీత మరియు చట్టపరమైన వారసుడు, ఆమె మరణించే వరకు హామీదారుగా మరియు తనఖాదారుగా ఉన్నారు), శ్రీమతి. ఉకోటి రాజ కుమారి (లేట్))యొక్క చట్టపరమైన వారసుడు శ్రీ ఉకోటి రాము, వుకోటి లక్ష్మణ్ (శ్రీమతి ఉకోటి రాజ కుమారి (లేట్) యొక్క చట్టపరమైన వారసుడు) మరియు (లేట్) శ్రీమతి ఉకోటి రాజ కుమారి (డిమాండ్ నోటీసు తేది 04.03.2025 నాటికి డిమాండ్ నోటీసుజారీ చేసే సమయంలో జీవించి ఉన్న హామీదారు మరియు తనఖాదారు అని తెలుపబడింది) వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **అకౌంట్ నెం. 1530285000001** క్రింద **రూ.15,42,345.00 (అక్షరాల పదిహేను లక్షలు నలభై రెండు వేల మూడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **04.03.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత మరియు హామీదారు (ఆమె మరణించే వరకు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **17.10.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, తనఖాదారు (లేటు శ్రీమతి ఉకోటి రాజాకుమారి) చట్టపరమైన వారసులు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు చట్టపరమైన వారసులు తనఖాదారు (లేటు శ్రీమతి ఊకోటి రాజకుమారి) యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, ఉంగుటూరు బ్రాంచ్** వారికి చెల్లించవలసిన సొమ్ము అకౌంట్ నెం. 1530285000001 బకాయి **తేది. 01.10.2025 నాటికి రూ. 15,74,911.06/- +** వడ్డీ మరియు కాస్ట్స్ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత మరియు తనఖాదారు (లేటు శ్రీమతి ఉకోటి రాజాకుమారి) యొక్క చట్టపరమైన వారసులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, ఉంగుటూరు (మం), ఉంగుటూరు గ్రామం, 1వ వార్డు, పాత డోర్ నెం.1-34, అసెస్‌మెంట్ నెం.29, కొత్త డోర్ నెం.1-39, కొత్త అసెస్‌మెంట్ నెం.39లో **320 చ॥గ॥ విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్ హద్దులు: తూర్పు:** తార్ రోడ్ - 35 అ॥లు, **దక్షిణం:** 10.6 అ॥ల వెడల్పు జాయింట్ బజార్ - 88 అ॥లు, **పడమర:** ధర్మవరపు వెంకట లక్ష్మి యొక్క స్థలం - 30.6 అ॥లు, **ఉత్తరం:** పొట్లూరి రామమోహనరావు ప్రహరీ గోడ - 88 అ॥లు.

గమనిక: తేది.17.10.2025 నాటి ఈ స్వాధీనత నోటీసు, సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన మునుపటి స్వాధీనత నోటీసు/లను రద్దు చేస్తుందని ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులు మరియు చట్టపరమైన వారసులకు దీని ద్వారా తెలియజేయబడింది.

తేది : 17.10.2025 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ కెనరా బ్యాంక్

ఎదుగూ బొదుగూ లేని కనీస వేతనం

- చివరిసారిగా 2017లో నిర్ణయం

న్యూఢిల్లీ : దేశంలోని అత్యధిక జనాభాలో ఆదాయ సంక్షోభం తీవ్రతరం అవుతోంది. ముఖ్యంగా రోజువారీ వేతనాలపై ఆధారపడుతూ జీవితాలను నెట్టుకొస్తున్న వారి పరిస్థితి దుర్భరంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనంలో గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి మార్పులు జరగలేదు. 2017లో కేంద్రం చివరిసారిగా కార్మికుల రోజువారీ కనీస వేతనాన్ని నిర్ణయించింది. పారిశ్రామిక కార్మికుల వినియోగ ధరల సూచీని పరిగణనలోకి తీసుకొని ఈ వేతనాన్ని నిర్ణయిస్తారు. దీనికి కూడా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. కార్మికుల కనీస వేతనాలను సవరించి నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సలహా మాత్రమే ఇస్తుంది. తాను నిర్ణయించిన దాని కంటే తక్కువ స్థాయిలో వేతనాలను సవరించవద్దని కోరుతుంది. అంతకుమించి కేంద్రం చేసేదేమీ ఉండదు.

లేబర్ కోడ్స్ గొప్పలు మాటల్లోనే..

2019 ఆగస్టులో వేతన కోడ్స్‌కు పార్లమెంట్ ఆమోదం లభించింది. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న హక్కులకు సంబంధించిన చట్టాలన్నిటినీ గంపగుత్తగా కోడ్స్ కిందకు కుదించి తీసుకొచ్చిన వీటిల్లో శ్రమజీవులకు ఎంతో మేలు జరుగుతుందని మోడీ సర్కార్ గొప్పలు చెప్పుకుంది. కానీ ఆ నాలుగు లేబర్ కోడ్స్‌లో ఏ ఒక్కటీ నేటి వరకూ అమలుకు నోచుకోలేదు. పాత చట్టాలను పట్టించు కోవడం లేదు. దీంతో కనీస వేతనం పెంపు వాగ్దానాలు ఎండమావులయ్యాయి. కార్మికుల కనీస వేతనాలను నిర్దిష్ట గడువులో సవరించకపోతే వారి సంక్షేమం ప్రమాదంలో పడుతుంది. వేతన కోడ్స్ మాటలు పక్కన పెట్టి ఇప్పటికే ఉన్న చట్టాల ప్రకారం తక్షణమే కనీస వేతనాలను పెంచాలని నిపుణులు కోరుతున్నారు.

ఎవరి దారి వారిదే

కేంద్రం నిర్ణయించిన కనీస వేతనాలను అనేక రాష్ట్రాలు అమలు చేయడం లేదు. ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు కనీస వేతనాలను నిర్ణయించుకుంటు న్నారు. అవి కేంద్రం నిర్ణయించిన దాని కంటే తక్కువగానే ఉంటున్నాయి. ఉదాహరణకు రాజధాని ఢిల్లీలో నైపుణ్యం కొరవడిన సాధారణ కార్మికులకు రోజుకు రూ.710 వేతనాన్ని ఇస్తుండగా బీహార్‌లో కేవలం రూ.428 మాత్రమే చెల్లిస్తున్నారు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మాత్రం కార్మికులకు కేంద్రం నోటిఫై చేసిన కనీస వేతనం కంటే ఎక్కువగానే లభిస్తోంది. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉపాధికి సంబంధించి కనీస వేతన నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడడమే వేజ్ కోడ్ ఉద్దేశం.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : :1) మెస్సర్స్ వాసీ ఫిట్‌నెస్ & బ్యూటీ (తరఫున పార్టనర్స్), ప్లాట్ నెం.56-సి & 56-డి, 2వ అంతస్థు, ఇండస్ట్రియల్ పార్క్, పల్నాడు రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601, **తనఖాదారులు/ హామీదారులు : 1) శ్రీ గద్దె మనోజ్ కుమార్, (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : సత్యనారాయణ,** డి.నెం.4-230/41, పండరీపురం, 4వ లైను, చిలకలూరిపేట కుగ్రామము పురుషోత్తమపట్నం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522613, **2) శ్రీ నాంపల్లి రమేష్‌బాబు (పార్టనర్), తండ్రి : మస్తాన్‌రావు,** డి.నెం.15-288, పెద్ద మసీదు వీధి, పోలీస్ స్టేషన్ దగ్గర, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616, **3) గుమ్మడిల వెంకటేశ్వర్లు (పార్టనర్), తండ్రి : యల మంద,** డి.నెం.10-267/1, గుర్రాల చావిడి, హెచ్‌పి గ్యాస్ గోడౌన్ దగ్గర, చిలకలూరి పేట కుగ్రామము పురుషోత్తమపట్నం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616, **4) శ్రీ గద్దె సత్యనారాయణ, తండ్రి : అమరయ్య,** డి.నెం.9-230/2, జాకీర్ హుస్సేన్ వీధి, చిలకలూరి పేట మునిసిపాలిటీ, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616.

విషయం: బ్యాంక్ వారికి శ్రీ గద్దె సత్యనారాయణ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.10-05-2022న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ముల ను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.04-08-2022న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.

ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు
ఐటం నెం.1: ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటి, పండరీపురం 3వ లైను, బ్లాక్ నెం.4, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం. 1020004873, మునిసిపల్ డోర్ నెం.4-231, పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.146/ఎ నందు **గద్దె సత్యనారాయణ** పేరుతో గల 63.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి డాబా ఇంటికి సంబందించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మునిసిపల్ బజార్, **దక్షిణం:** సిహెచ్. సుబ్బారావు యొక్క ఆస్తి, **పడమర:** వి.సత్యనారాయణ యొక్క ఆస్తి, **ఉత్తరం:** కె.పూర్ణచంద్రరావు యొక్క ఆస్తి.

స్థలం : విజయవాడ, తేది : 06-10-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

హెచ్1-బి ఫీజు పెంపుపై
కోర్టును ఆశ్రయించిన అమెరికా వాణిజ్య సంస్థ

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్-1 బి వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచారు. దీన్ని సవాల్ చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో దావా వేసింది. వీసాలకు సంబంధించిన ప్రస్తుత చట్టాలలో ఉన్న నిబంధనలను ట్రంప్ పరిపాలన అధిగమించినట్లు యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార సంస్థ) పేర్కొంది.

కాగా, హెచ్1-బి వీసా కొత్త రుసుము ఆ దేశీయ వలసవాద చట్టంలోని నిబంధల్ని అధిగమిస్తుంది. ఇది చట్టవిరుద్ధం. వీసాలను ప్రాసెస్ చేయడంలో ప్రభుత్వం చేసే ఖర్చుల ఆధారంగా రుసుములు ఉండాలనే నిబంధన కూడా ట్రంప్ ప్రభుత్వం అధిగమించింది అని అమెరికా వ్యాపార సంస్థ వ్యాజ్యంలో పేర్కొంది. ఈ మేరకు ఈ వ్యాపార సంస్థ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈకేసును కొలంబియా జిల్లాకు చెందిన యుఎస్ జిల్లా కోర్టులో దాఖలు చేశారు.

కొత్త వీసా రుసుము అమెరికా యజమానులకు, ముఖ్యంగా స్టార్టప్‌లు, చిన్న- మధ్యతరహా వ్యాపారాలకు ఈ హెచ్1-బి ప్రోగ్రామ్ ఉపయోగించుకోవడం ఖర్చుతో కూడుకున్నది. అమెరికన్ వ్యాపారులు అమెరికాలో తమ వ్యాపారాలను పెంచుకోవడానికి, ప్రపంచ ప్రతిభను పొందడానికి ఈ వీసాలను ఉపయోగించుకుంటున్నాయి. అందుకే అమెరికన్ కాంగ్రెస్ హెచ్1-బి రుసుమును పెంచింది అని యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్- చీఫ్ పాలసీ ఆఫీసర్ నీల్ బ్రాడ్లీ అన్నారు. అయితే అమెరికాలో ఎంతమంది హెచ్1-బి వీసాదారులు ఉన్నారనే దానిపై అమెరికా ప్రభుత్వం డేటాను అందించదు. వీసా కోసం నమోదు చేసుకున్న వ్యక్తుల సంఖ్య, ఎంపికైన వారి సంఖ్యను మాత్రమే వెల్లడిస్తుంది. మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్క్ జుకర్‌బర్గ్ స్థాపించిన ఇమ్మిగ్రేషన్ అండ్ క్రిమినల్ జస్టిస్ రిఫార్మ్ అడ్వకెసి బాడీ, ఇతర కంపెనీలు చెప్పిన వివరాల ప్రకారం.. అమెరికాలో 7.3 లక్షల హెచ్1-బి వీసా హోల్డర్లు ఉన్నారని చెబుతున్నాయి. 2025 జనవరి నాటి లెక్కల ప్రకారం చూస్తే.. ఈ వీసాదారుల్లో దాదాపు 70 శాతం భారతీయులే ఉండడం గమనార్హం.

యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి అత్యధికంగా వీసాలను పొందిన కంపెనీగా అమెజాన్ టాప్‌లో నిలిచింది. ఈ కంపెనీ ఈ ఏడాది 10,044 హెచ్1-బి వీసాలను పొందింది. ఆ తర్వాత 5,505 వీసాలతో టాటా కన్సల్టెన్సీ కంపెనీ రెండవ స్థానంలో నిలిచింది. ఇన్ఫోసిస్ 2,004, విప్రో 1,523, మహీంద్రా అమెరికాస్ 951 హెచ్1-బి వీసాలు పొందాయి. దరఖాస్తు చేసుకున్న ఒక సంవత్సరం వరకూ కొత్త రుసుము వర్తిస్తుంది. అయితే ఈ గడువును కూడా అమెరికా ప్రభుత్వం పొడిగించే యోచనలో ఉంది.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-కుప్పం

కారులో వచ్చి రెక్కి నిర్వహించి దొంగతనాలకు పాల్పడే అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు కుప్పం డిఎస్‌పి పార్థసారధి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. కుప్పం డిఎస్‌పి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమిళనాడు ఆంబూరు సమీపంలోని ఉదయందిరానికి చెందిన గోడ్విన్ మోహన్ రాజేంద్రన్ (32) రామకుప్పం మండలం చల్దిగానిపల్లి, వి కోటలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఇతనిపై రామకుప్పం, వి కోట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులు నమోదు కాగా రామకుప్పం మండలం విజాలాపురం సమీపంలోని సంతమిట్ట క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. గోడ్విన్ మోహన్ రాజేంద్రన్ వద్ద కారుతోపాటు 125 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేశారు. ఇతనిపై తమిళనాడు లో 30కు పైగా దొంగతనం కేసులు ఉన్నాయని అంతర్ రాష్ట్ర దొంగను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ బృందాన్ని డీఎస్పీ పార్థసారధి అభినందించారు.

పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు

తమిళనాడులో 30కు పైగా చోరీలకు పాల్పడ్డ అంతర్ రాష్ట్ర దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి డిఎస్పీ పార్థసారధి క్యాష్ రివార్డులు అందించారు. కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, రామకుప్పం గుడిపల్లి రాళ్ల బూదుగురు ఎస్సైలు వెంకట మోహన్ శ్రీనివాసులు నరేష్ తో పాటు పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ క్యాష్ రివార్డులు అందించారు.

చెమటోడ్చినా.. నిష్ప్రయోజనమే...

- ఉత్తరప్రదేశ్‌కు ఆధిక్యత

కాన్పూర్: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్‌లో ఆంధ్రప్రదేశ్ బౌలర్ల శ్రమ వృధా అయ్యింది. నాల్గో, చివరి రోజు టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్ రింకు సింగ్(165నాటౌట్) క్రీజ్‌లో నిలిచి ఉత్తరప్రదేశ్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించిపెట్టాడు. విప్‌రాజ్ నిగమ్(42), శివమ్ శర్మ(38), శివమ్ మావి(25నాటౌట్)ల సాయంతో యుపి ఆధిక్యతలో నిలిపాడు. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 294పరుగులతో చివరిరోజు ఆటను కొనసాగించిన ఉత్తరప్రదేశ్ జట్టు 8వికెట్ల నష్టానికి 471పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో ఉత్తప్రదేశ్ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఆంధ్ర బౌలర్లు రికీ బుయ్, పృథ్వీరాజ్‌కు రెండేసి, శశికాంత్, సౌరభ్, సత్యనారాయణ, రషీద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. దీంతో ఉత్తరప్రదేశ్ జట్టుకు మూడు, ఆంధ్రకు ఒక పాయింట్ దక్కాయి.

ఇక ఢిల్లీ-హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ డ్రా అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీ జట్టు 4వికెట్ల నష్టానికి 529పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేయగా.. హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 411 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఢిల్లీ జట్టు నాల్గో, చివరిరోజు ఆట నిలిచే సమయానికి 3వికెట్లు నష్టపోయి 138పరుగులు చేసింది.

బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యునిగా చాముండేశ్వరనాథ్

ముంబయి: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అపెక్స్ కౌన్సిల్ సభ్యునిగా ఆంధ్ర మాజీ క్రికెటర్ వి.చాముండేశ్వర నాథ్ ఎన్నికయ్యారు. ఇండియన్ క్రికెటర్స్ అసోసియేషన్ (ఐసిఎ) పురుషుల క్రికెటర్ల ప్రతినిధిగా ఆయన కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. రెండ్రోజులపాటు ఐసిఎ అపెక్స్ కౌన్సిల్ పదవి కోసం ఎన్నిక జరిగింది. ఇందులో చాముండి 755-83 ఓట్ల తేడాతో రాజేశ్ జడేజాపై గెలుపొందారు. ఇప్పటి వరకు చాముండి ఐసిఎ ప్రతినిధిగా ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో ఉన్నారు. దిలీప్ వెంగ్‌సర్కార్ స్థానంలో ఎపెక్స్ కౌన్సిల్‌లోకి వచ్చిన ఆయన మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : **మెస్సర్స్ శ్రీకాంత్ ట్రేడింగ్ కంపెనీ తరుపున యజమాని: శ్రీ బండారుపల్లి శివకోటేశ్వరరావు(మరణించిన),** డి.నెం.3-97, లింగారావుపాలెం గ్రామం, యడ్లపాడు మండలం, నరసరావుపేట జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233, **మరణించిన బి.శివకోటేశ్వరరావు యొక్క చట్టబద్ధమైన వారసులు: 1) శ్రీమతి బండారుపల్లి అంజమ్మ, 2) శ్రీమతి ఆలోకం అనిత & 3) శ్రీ బండారుపల్లి హరిప్రసాద్,** డి.నెం.3-50, పోస్టుఆఫీసు దగ్గర, మెయిన్ రోడ్డు, లింగారావుపాలెం గ్రామం,యడ్లపాడు మండలం, నరసరావుపేట జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233, **హామీదారు: శ్రీ మండెపూడి శ్రీనివాసరావు, తండ్రి: ఎం. రాఘవయ్య,** లింగారావుపాలెం గ్రామం, యడ్లపాడు మండలం, నరసరావుపేట జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233.

విషయం: బ్యాంక్ వారికి శ్రీ బండారుపల్లి శివకోటేశ్వరరావు(మరణించిన) ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,యడ్లపాడు బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.06-04-2021న & ది.09-08-2021న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్ధేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.05-01-2022న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.

ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు
(ది.08-06-1989 నాటి దస్తావేజు నెం.640/1989 ప్రకారం ఆస్థి వివరములు) ఆంధ్రప్రదేశ్-522233, నరసరావుపేట జిల్లా, యడ్లపాడు మండలం, లింగారావుపాలెం గ్రామము, మైదవోలు దగ్గర వార్డు నెం.3, డి.నెం.42/ఇ & 42/ఎఫ్ నందు **బి.శివకోటేశ్వరరావు (మరణించిన)** పేరుతో గల160 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ గల భవనమునకు సబందించిన యావదాస్తి. మరణించిన **బి.శివకోటేశ్వరరావు యొక్క చట్టబద్ధమైన వారసులు: 1) శ్రీమతి బండారుపల్లి అంజమ్మ, 2) శ్రీమతి ఆలోకం అనిత & 3) శ్రీ బండారుపల్లి హరిప్రసాద్. దీనికి హద్దులు: ఉత్తరం:** మండెపూడి శ్రీనివాసరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** ఈ ఆస్తి మరియు ఆలోకం చినయలమంద మధ్యగల ఉమ్మడి గోడ, **తూర్పు:** మండెపూడి శ్రీనివాసరావు యొక్క ఆస్తి, **పడమర:** జిల్లా పరిషత్ రోడ్డు.

స్థలం : విజయవాడ, తేది : 16-10-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

నెం.ITBPF/32ND BN/ESTT-II/CT/GD(RECTT.)బుర్లి భారతి/2025-6073
కమాండెంట్ కార్యాలయం, 32వ బెటాలియన్
ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్
హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ/భారత ప్రభుత్వం
మహారాజ్‌పూర్ క్యాంప్, పీఓ- సర్సౌల్, జిల్లా- కాన్పూర్ నగర్ (యుపి)-209402
ఫ్యాక్స్/కంట్రోల్ రూమ్ నెం: 0512-2724052, ఇ-మెయిల్ ఐడి: comdt32ndbn@itbp.gov.in

నోటిఫికేషన్

మీరు, నెం.250320525 కానిస్టేబుల్/జిడి (రిక్రూట్‌మెంట్) 32వ బెటాలియన్, ఐ.టి.బి.పోలీస్‌కు చెందిన బుర్లి భారతికి 27.04.25 నుండి 02.05.25 వరకు 496 కానిస్టేబుల్స్ (జిడి) ప్రాథమిక శిక్షణ సమయంలో 05రోజుల క్యాజువల్ సెలవు మంజూరు చేయబడింది. బ్యాచ్ భానులోని బేసిక్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించబడింది. ఆ సెలవు తీసుకున్న తర్వాత మీరు శిక్షణకు తిరిగిహాజరు కాలేకపోయారు మరియు 03.05.25(ఏఎన్) నుండి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు తేలింది, ఇది ఐ.టి.బి.పోలీస్ చట్టం 1992లోని సెక్షన్ 21(బి) కింద అనధికార గైర్హాజరు అవుతుంది.

2) ఈ సందర్భంలో బిటిసి భాను లెటర్ నెం.11756 తేది.20.0625, 11860 తేది.25.06.25 మరియు 12015 తేది.03.07:25 చూడండి, వీటిని బేసిక్ ట్రైనింగ్ సెంటర్, భాను క్యాంప్, రాంఘర్, జిల్లా- పంచకుల(హై) పిన్-134103 వద్ద రిపోర్ట్ చేయాలని మీరు ఆదేశించారు, కానీ పదే పదే గుర్తు చేసినప్పటికీ మీరు విధుల్లో చేరలేదు, ఆ తర్వాత సెక్షన్ 72 & 73 కింద ఐ.టి.బి.చట్టం 1992 నిబంధన కింద సెక్షన్ 72 &73 కింద సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా-విజయనగరం(ఆంధ్రప్రదేశ్) వారికి ఒక అప్రెహెన్షన్ రోల్ జారీ చేయబడింది. బిటిసి భాను లెటర్ నెం.12024 తేది.03.07.25 ద్వారా పిన్-535005 ద్వారా ఐ.టి.బి.పోలీస్ స్టేషన్, డెంకాడ, జిల్లా-విజయనగరం (ఆంధ్రప్రదేశ్) పిన్-535005 వారికి సమాచారం అందించబడింది. అయితే మీరు తిరిగినివేదించలేదు లేదా ఇప్పటివరకు సివిల్ పోలీసులు ఎటువంటి అరెస్టు చేయలేదు.

3) ఐ.టి.బి.పి.చట్టం 1992 యొక్క సెక్షన్ 74(i) నిబంధన ప్రకారం, మీరు సెలవుకు గైర్హాజరైన పరిస్థితులను తెలుసుకోవడానికి తేది.15.07.25 నాటి బిటిసి భాను ఆర్డర్ నెం.12488 ద్వారా విచారణ కోర్టు (COI)ని ఆదేశించబడింది. సిఓఐ కమిటీ సిఫార్సు ఆధారంగా మరియు ఐ.టి.బి.పి.యొక్క సెక్షన్ 74 (ii) నిబంధన ప్రకారం. తేది.13.09.25 నాటి బిటిసి భాను ఆర్డర్ నెం.17230 ప్రకారం 03.05.25(ఏఎన్) నుండి మీరు దళం నుండి "పారిపోయిన వ్యక్తి"గా ప్రకటించబడ్డారు.

4) ఈ నోటిఫికేషన్ వార్తాపత్రికలో ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు మీ వాదన/వివరణ (ఏదైనా ఉంటే) కింద సంతకం చేసిన వ్యక్తికి సమర్పించాలని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయబడింది, లేకుంటే కేసులో ఎక్స్-పార్టీ నిర్ణయం తీసుకోబడుతుంది మరియు తదుపరి ఉత్తర ప్రత్యుత్తరాలు లేకుండా మిమ్మల్ని సర్వీస్ నుండి తొలగించబడతారు. అటువంటి చర్యకు బాధ్యత మీపై మాత్రమే ఉంటుంది.

5) ఈ నోటిఫికేషన్ యొక్క ఒక కాపీని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కూడా మీకు పంపబడుతుంది. దయచేసి రసీదును అంగీకరించండి.

కమాండెంట్
32వ బెటాలియన్, ఐ.టి.బి.పోలీస్

CBC 19112/11/0125/2526

పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే : రాజ్‌నాథ్

న్యూఢిల్లీ : పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతోపాటు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని సైన్యానికి కేంద్ర మంత్రి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు.

జిఎస్‌టి 2.0తో రికార్డు కొనుగోళ్లు : కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ : కొత్త జిఎస్‌టి సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరిగాయని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అశ్విని కుమార్ వైష్ణవ్ తెలిపారు. జిఎస్‌టి 2.0పై శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారుచేసే పలు అతి పెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20 శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌పై పాక్ దాడులు

- ముగ్గురు యువ క్రికెటర్లు సహా 8 మంది మృతి

కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చల్లారటం లేదు. సరిహద్దు సమీపంలోని పక్తికా రాష్ట్రంలో పాకిస్తాన్ దళాలు జరిపిన వైమానిక దాడిలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ముగ్గురు యువ క్రికెటర్లు సహా ఎనిమిదిమంది ప్రాణాలు కోల్పోయారు. స్నేహపూర్వక మ్యాచ్ ఆడేందుకు ఉర్గన్ నుంచి తూర్పు పక్తికా రాష్ట్రంలోని షరానాకు వెళుతుండగా ఈ దాడి జరిగిందని ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసిబి) తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ ప్రతినిధులు శనివారం దోహాలో శాంతి చర్చలు ప్రారంభించారు. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధిగా వ్యవహరిస్తోందని, భారత్‌తో కలిసి పాకిస్తాన్‌పై కుట్ర పన్నుతోందని ఆరోపించారు. పాకిస్తాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు అందరూ తమ స్వదేశానికి వెళ్లిపోవాలని హెచ్చరించారు. కాబూల్‌తో దౌత్య సంబంధాలు తెగిపోయాయని ప్రకటించారు.

చైనా, భారత్ నేతృత్వంలో మెరుగైన అంతర్జాతీయ పాలనా వ్యవస్థ !

చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ (ఫైల్ ఫోటో)

న్యూఢిల్లీ : భారత్, చైనాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తయ్యాయి. మరోవైపు ఐక్యరాజ్య సమితి కూడా 80 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఏకపక్షవాదం, ఆధిపత్యం, శత్రుత్వంతో నిండిపోయిన అంతర్జాతీయ పాలనా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని ఆసియాలోనే అతిపెద్ద దేశాలుగా చైనా, భారత్‌లు భావిస్తున్నాయి. తాము ప్రత్యర్థులం కాదని భాగస్వాములమని ఇరు దేశాల నేతలు జిన్‌పింగ్, నరేంద్ర మోడీ ప్రతిసారీ స్పష్టం చేస్తూనే వస్తున్నారు. 2014 నుండి ఇప్పటివరకు ఇరు దేశాల నేతలు 18సార్లు భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ), బ్రిక్స్ సభ్య దేశాలుగా భారత్, చైనాలు అంతర్జాతీయ పాలనా వ్యవస్థను సంస్కరించేందుకు చర్యలు తీసుకుంటూ, న్యాయాన్ని పరిరక్షిస్తూ బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ఏడాది తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సదస్సులో చైనా నేత జిన్‌పింగ్ గ్లోబల్ గవర్నెన్స్ ఇనిషియేటివ్ (జిజిఐ)ని ప్రతిపాదించారు. సార్వభౌమాధికార సమానత్వం, చట్టబద్ధ పాలన, బహుళపక్షవాదం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధిని సాధించడం వంటి అంశాల ప్రాతిపదికన గ్లోబల్ గవర్నెన్స్ వుండాలని సూచించారు. భారత ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

నిష్పాక్షికతతో కూడిన, బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థను సృష్టించడంలో సహ భాగస్వామ్య దేశాలుగా చైనా, భారత్ తమ దార్శనికతను చాటి చెప్పాయి. నియంతృత్వ వైఖరి, ఏకపక్షవాదం స్థానంలో బహుళపక్షవాదం, అందరినీ కలుపుకుని పోవడం వుండాలని భావిస్తున్నాయి. చైనా, భారత్ సంయుక్త నాయకత్వం 21వ శతాబ్దం అంతర్జాతీయ పాలనా వ్యవస్థను పునర్నిర్వచించవచ్చని ఇరు దేశాలు భావిస్తున్నాయి. వర్తమాన దేశాల మధ్య సుహృద్భావం, సంఘీభావం పెంపొందాలని కోరుకుంటున్నాయి. వాస్తవంగా అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు సుస్థిరమైన పరిష్కారాలు కనుగొనాల్సి వుందని, ఇందుకు అభివృద్ధి చెందిన దేశాలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వుందని జిన్‌పింగ్ తియాన్‌జిన్ సదస్సులో పేర్కొన్నారు. చైనా, భారత్‌లు పరస్పరం సహకరించుకుంటూ, కలిసి పనిచేయడం వల్ల 280 కోట్ల మంది ప్రజల సంక్షేమ సౌభాగ్యాలు మెరుగుపడతాయని, వర్తమాన దేశాల వాణి మరింత బలపడుతుందని, నిజమైన 'ఆసియా శతాబ్దం' సాకారానికి దోహదపడుతుందని ఇరువురు నేతలు భావిస్తున్నారు. పశ్చిమ దేశాల ఆధిపత్యం క్రమేపీ క్షీణిస్తూండడం, ఆసియా/యూరోసియా దేశాల ప్రాముఖ్యత పెరుగుతుండడం వంటి వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, కరోనా వంటి మహమ్మారులు, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సవాళ్ళ నేపథ్యంలో పటిష్టమైన అంతర్జాతీయ పాలనా వ్యవస్థ కోసం డిమాండ్లు తలెత్తుతున్నందున చైనా, భారత్‌ల సహకారం కీలకంగా మారుతోంది.

పెరిగిన నిరుద్యోగ రేటు

న్యూఢిల్లీ : దేశంలో గ్రామీణ నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో గత నెలలో కార్మిక మార్కెట్లు ఊపందుకోలేకపోయాయి. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌ఒ) విడుదల చేసిన నెలవారీ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్‌ఎఫ్‌ఎస్) డేటా ప్రకారం సెప్టెంబరులో నిరుద్యోగ రేటు పెరిగింది. ఆగస్టులో 5.1 శాతంగా ఉన్న ఈ రేటు గత నెలలో 5.2 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో పదిహేను సంవత్సరాలకు పైబడిన వారిలో నిరుద్యోగ రేటు ఆగస్టులో 4.3 శాతం ఉండగా సెప్టెంబర్ నాటికి 4.6 శాతానికి పెరిగింది. జూన్ తర్వాత నిరుద్యోగ రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. పట్టణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కన్పిస్తోంది. ఆగస్టులో 6.7 శాతంగా ఉన్న నిరుద్యోగం సెప్టెంబరులో 6.8 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో పురుషుల్లో నిరుద్యోగ రేటు ఐదు శాతం నుంచి 5.1 శాతానికి, మహిళల్లో 5.2 శాతం నుంచి 5.5 శాతానికి పెరిగింది. పనిచేస్తున్న లేదా పని కోసం వెతుకుతున్న వారిని సూచించే లేబర్‌ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (ఎల్‌ఎఫ్‌పీఆర్) కూడా 55 శాతం నుంచి 55.3 శాతానికి చేరింది. 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో కూడా నిరుద్యోగం 14.6 శాతం నుంచి 15 శాతానికి పెరిగింది. ఇదే వయసున్న మహిళల్లో నిరుద్యోగం 17.8 శాతం వద్ద స్థిరంగా ఉండగా పురుషుల్లో 13.5 శాతం నుంచి 13.9 శాతానికి పెరిగింది.

బహ్రెయిన్‌లో విజయన్‌కు ఆత్మీయ స్వాగతం

మనామా : మధ్యప్రాచ్యంలోని పర్షియన్ గల్ఫ్ పశ్చిమ తీరాన ఉన్న ద్వీపదేశం బహ్రెయిన్‌లో సిపిఎం పొలిట్‌బ్యూర్ సభ్యులు, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ పర్యటనలో భాగంగా శనివారం ప్రవాసీ మలయాళీ సంఘం సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. మలయాళ మిషన్, లోక్ కేరళ సభ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాయబారి వినోద్ జాకబ్, ఎంఎ యూసుఫ్ అలీ సహా బహ్రెయిన్‌లోని మళయాళీలు ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన వారందరికీ విజయన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

అగ్ని కీలల్లో ఎంపీల నివాస సముదాయం

- ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో రామ్ మనోహర్ లోహియా (ఆర్‌ఎంఎల్) ఆస్పత్రికి ఎదురుగా పలువురు పార్లమెంట్ సభ్యులు నివసించే గృహ సముదాయాల కాంప్లెక్స్‌లో శనివారం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కొందరు చిన్నారులు గాయపడినట్లుగా స్థానికులు తెలిపారు. కానీ అగ్నిమాపక సిబ్బంది మాత్రం ఎవ్వరూ గాయపడలేదని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 1.22 గంటల సమయంలో బాబా ఖరగ్ సింగ్ మార్గ్ వద్ద గల బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్ వద్ద ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 14 అగ్నిమాపక యంత్రాలతో మధ్యాహ్నం 2.10 గంటల కల్లా మంటలను అదుపు చేశామని సంబంధిత అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదానికి బాణాసంచా పేల్చడాన్ని కారణంగా చెబుతున్నారు. ఈ ప్రమాదం డాక్యుమెంట్లు, దుస్తులు, సామాను, ఆభరణాలు ఇలా అన్నీ పూర్తిగా దగ్ధమైపోయాయని, కేవలం కట్టుబట్టలతో మిగిలామని ఉత్తరాఖండ్ ఎంపి పిఎ కమల్ చెప్పారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఉత్సవాల్లో పాల్గొన్న ఉద్యోగిపై వేటు

బెంగళూరు : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నందుకు ఓ ప్రభుత్వ ఉద్యోగిపై కర్ణాటక ప్రభుత్వం వేటు వేసింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్వార్ తాలూకా పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఈ నెల 12న లింగసుగూర్‌లో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన ఆర్‌ఎస్‌ఎస్ యూనిఫాం ధరించి.. కర్ర పట్టుకొని రూట్ ఊరేగింపులో కవాతు చేస్తున్న దృశ్యాలు ఉన్నతాధికారుల దృష్టిలో పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవీణ్ కుమార్ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనడంతో అతడిపై సస్పెన్షన్ వేటు విధించినట్లు పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ అరుంధతి చంద్రశేఖర్ పేర్కొన్నారు. దీనిపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించారు. ప్రవీణ్ కుమార్ లింగసుగూర్ ఎమ్మెల్యే మనప్ప వజ్జల్ వద్ద వ్యక్తిగత సహాయకుడిగా కూడా పని చేస్తున్నాడు.

గరీబ్‌రథ్‌లో భారీగా మంటలు

న్యూఢిల్లీ : ప్రయాణీకుల భద్రతపై రైల్వే శాఖ నిర్లక్ష్యం కొనసాగుతూనేవుంది. తాజాగా అమృత్‌సర్ నుంచి సహర్సా మధ్య నడిచే గరీబ్ రథ్ రైలులో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పంజాబ్‌లోని సర్‌హింద్ వద్ద చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో మూడు బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. లోకో పైలెట్ సకాలంలో ముప్పును గ్రహించి ప్రయాణీకులందరినీ దిగిపోవాలని చెప్పడంతో ప్రాణాలతో బయటపడ్డారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు.

ఇజ్రాయిల్ దాడిలో చనిపోయిన వారి మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు (ఫైల్ ఫోటో)

గాజాలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఉన్మాద దాడులు

- ఆర్మీ కాల్పుల్లో ఒకే కుటుంబానికి చెందిన 11 మంది మృతి

గాజా/ ది హేగ్ : కుక్కతోక వంకర నానుడిలా ఇజ్రాయిల్ తీరులో ఏమాత్రం మార్పు రావడం లేదు. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. అమాయకులైన పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని నెతన్యాహూ బలగాలు కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతునే వున్నాయి. తాజాగా ఒక పాలస్తీనా కుటుంబంపై జరిపిన కాల్పుల్లో 11 మంది చనిపోయారు. గాజా నగరంలోని జీటూన్ ప్రాంతంలో అబూ షాబాన్ కుటుంబం ఒక వాహనంలో వస్తుండగా ఇజ్రాయిల్ సైనికులు ట్యాంక్ షెల్‌ను పేల్చారు. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 11 మందీ మరణించారు. వీరిలో ఏడుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు వున్నారు. దాడుల భయంతో ఇన్నాళ్ళు దూరంగా వుండి ప్రస్తుతం పరిస్థితులు కుదుటపడుతున్నాయన్న ఆశతో తమ ఇల్లు చూసుకునేందుకు వస్తున్న ఆ కుటుంబంపై ఈ దాడి జరిగిందని పౌర రక్షణ దళ ప్రతినిధి మహమూద్ బసాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం ముందస్తు హెచ్చరికలు కూడా చేయలేదన్నారు. ఇజ్రాయిల్ సైన్యం రక్తదాహానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఊచకోతను హమాస్ తీవ్రంగా ఖండించింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం విభజన రేఖగా ఎల్లో లైన్ వుందని, దాన్ని దాటినందుకే వారిపై కాల్పులు జరిపినట్లు ఇజ్రాయిల్ సైన్యం తన ఉన్మాద దాడులను సమర్థించుకుంది.

నెతన్యాహు అరెస్ట్ వారెంట్ల రద్దుకు ఐసిసి తిరస్కరణ

ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు, మాజీ రక్షణ శాఖ మంత్రి యోవ్ గాలంట్ల అరెస్ట్ వారెంట్‌లను రద్దు చేయాలన్న వారి విజ్ఞప్తిని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) శనివారం తిరస్కరించింది. వారికి అప్పీలు చేసుకోవడానికి కూడా అర్హత లేదని పేర్కొంది. మానవాళిపై జరిగిన హేయమైన దాడికి సంభందించిన తీవ్రమైన యుద్ధ నేరాలకు వారు పాల్పడ్డారని, ఇలాంటి విషయంలో, అందునా కేసు దర్యాప్తు జరుగుతున్న ప్రస్తుత దశలో జోక్యం చేసుకోజాలమని ఐసిసి స్పష్టీకరించింది. అయితే ఐసిసి నిర్ణయంపై ఇజ్రాయిల్, అమెరికా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దర్యాప్తుకు సహకరించబోమని నెతన్యాహూ చెప్పారు. మరోవైపు ఐసిసి ఉన్నతాధికారులపై అమెరికా ఆంక్షలు విధించింది.

అణు ఆంక్షలకు తలొగ్గం : ఇరాన్

టెహరాన్ : తమ అణు కార్యక్రమంపై ఆంక్షలకు ఇక తలొగ్గేది లేదని ఇరాన్ శనివారం స్పష్టం చేసింది. ప్రపంచ దేశాలతో ఇరాన్‌కు వున్న పదేళ్ళ ఒప్పందం కాలపరిమితి ముగిసిందని, ఇక తమపై ఎవరూ ఎలాంటి ఆంక్షలు విధించలేరని ఇరాన్ విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే దౌత్యానికి కట్టుబడి వుంటామని స్పష్టం చేసింది. ఇరాన్, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, అమెరికా మధ్య వియన్నాలో 2015లో ఈ ఒప్పందం కుదిరింది. ఇరాన్ తన అణు కార్యక్రమంపై ఆంక్షలు అమలు చేస్తే అందుకు ప్రతిగా ఇరాన్‌పై అంతర్జాతీయ ఆంక్షలు సడలించబడతాయని ఆ ఒప్పందం పేర్కొంటోంది. అయితే, ట్రంప్ మొదట పదవీ కాలంలో ఈ ఒప్పందం నుండి ఏకపక్షంగా వైదొలగడంతో ఈ ఒప్పందం దెబ్బతింది. ఆ తర్వాత ఇరాన్ కూడా తన హామీల నుండి వెనక్కి మళ్ళింది.

ఢాకా విమానాశ్రయంలో భారీ అగ్నిప్రమాదం

ఢాకా : ఢాకాలోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని కార్గో విభాగంలో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో అన్ని విమానాల రాకపోకల్ని అధికారులు నిలిపివేశారు. శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో.. గేట్ 8 దగ్గర మంటలు చెలరేగాయని విమానాశ్రయ అధికారులు తెలిపారు. రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఘటనపై విమానాశ్రయ ప్రతినిధి మీడియా మాట్లాడుతూ.. 'విమానాలన్నీ సురక్షితంగా ఉన్నాయి. పరిస్థితి మెరుగపడిన తర్వాత పూర్తి సమాచారాన్ని అందిస్తాం' అని ఆయన అన్నారు. ఈ ఘటనలో ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.

equitas Small Finance Bank

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా సలై, చెన్నై, టిఎన్-600002.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) క్రింద - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 3)తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ మెస్సర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేసింది. క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోపు క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు షెడ్యూల్ చేయబడిన ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తులతో ఏవైనా లావాదేవీలు మెస్సర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి రావల్సిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలకు లోబడి ఉందును. "సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది"

క్ర.సం.	రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం	స్వాధీనత తేది
1	బ్రాంచ్: విజయవాడ LAN No.: 700010479115 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి నాగులపల్లి నాగరాజు సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి నాగులపల్లి గంగా జలం	రిజిస్ట్రేషన్ జిల్లా కృష్ణా మరియు విస్సన్న పేట పరిధిలో ఉండి ఆంధ్ర ప్రదేశ్, ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్, అగిరిపల్లి మండలం, అగిరిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని అగిరిపల్లి గ్రామం వద్ద ఉన్న అన్ని అనుభోగ హక్కులతో పాటు 200 చ.అ.ల ఎసిసి రూఫ్ రెసిడెన్షియల్ షెడ్ మొత్తం 84.7 చ.గ.లు లేదా 763.3 చ.అ.ల విస్తీర్ణముతో ఆర్.ఎస్.నెం. 105/3ఎ లోని డోర్ నెం.5-219/4 మరియు అసెస్‌మెంట్ నెం. 2455 గల ఎసిసి రూఫ్ నివాస నివాస షెడ్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సైట్ సోగల శ్రీనుకు చెందినది, దక్షిణం: స్థలం నాగులపల్లికతర్నుకు చెందినది, తూర్పు: స్థలం నాగులపైలి నాగయ్యకు చెందినది, పశ్చిమం: బజార్ మరియు మరాఠా లక్ష్మి సైట్.	21.07.2025 & Rs. 5,43,830/-	15.10.2025
2	బ్రాంచ్: విజయవాడ LAN No.: SEV-JAWD0304172 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి షేక్ జానీ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి షేక్ హిమాం భీ	రిజిస్ట్రేషన్ జిల్లా కృష్ణా, పమిడికుక్కల మండలం, కపిలేశ్వరం గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 367/19లోని 104 చ.గ.లు లేదా 86.94 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం.2-61 సమీపాన నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: షేక్ నాగుల్ 29.3 యొక్క ఇతరులకు విక్రయించిన ఆస్తి, దక్షిణం: షేక్ అమీర్ 29.3 యొక్క ఆస్తి సరిహద్దు గోడ, తూర్పు: 4 అడుగుల 29.0 యొక్క ఉమ్మడి మార్గం, పశ్చిమం: ఇతరుల ఉమ్మడి మార్గం 32.3.	21.07.2025 & Rs. 1,65,798/-	15.10.2025
3	బ్రాంచ్: ఒంగోలు LAN No.: 700009896102 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి మొండితోక ప్రభుదాసు సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి మొండితోక ఆనంద జ్యోతి	ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, చీమకుర్తి సబ్ రిజిస్ట్రీ, చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామ పంచాయతీ, బండ్లమూడి గ్రామం వద్ద ఉన్న బండ్లమూడి గ్రామ ఎస్.నెం. 130/1, ఎల్.పి.నెం. 1039లోని 240 చ.అ.ల ఇంటి (డాక్యుమెంట్ ప్రకారం)లో 120 చ.గ.లు లేదా 100.8 చ.మీ.లు లేదా 15 గడీలు విస్తీర్ణముగల డోర్ నెం.2-72, అసెస్‌మెంట్ నం.272 (సాంకేతిక నివేదిక ప్రకారం) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: మొండితోక గురవమ్మ ఇల్లు, తూర్పు: మొండితోక చిన్న ఇల్లు, పశ్చిమం: మొండితోక మార్తమ్మ ఇల్లు.	27.05.2025 & Rs. 5,91,536/-	15.10.2025
4	బ్రాంచ్: విజయనగరం LAN No.: 700009882153 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి యాండవ మరియదాసు సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి యాండవ గౌతమి	విజయనగరం జిల్లా పరిధిలోని విజనగరం (వెస్ట్) యొక్క ఎస్ఆర్ఓ, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ క్రింద గాజులరేగ గ్రామం, విజయనగరం మండలం వద్ద ఉన్న గ్రామకంఠం సర్వే నెం. 91పి లో కవర్ చేయబడి ఉండి 146 చ.గ.లు లేదా 122.07 చ.మీ.లు లేదా 1314 చ.అ.ల విస్తీర్ణము గల డోర్ నం.6-108, అసెస్‌మెంట్ నం. 1093076199 గల నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: టి. చిన్నయ్య టైల్డ్ హౌస్, దక్షిణం: బి. సాయి ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్, పశ్చిమం: సిసి కాలువ/డ్రెయిన్	21.07.2025 & Rs. 7,36,810/-	15.10.2025
5	బ్రాంచ్: రాజమండ్రి LAN No.: SERJ-MUD0428503 రుణగ్రహీత: శ్రీమతి గాదం నాగరత్నం సహ-రుణగ్రహీత: శ్రీ గాదం కృష్ణ	ఐటం-1: తూర్పు గోదావరి జిల్లా, పీదాపురం సబ్ రిజిస్ట్రీ, రంగంపేట మండలం, వడిసలేరు గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నెం. 537/1లోని 97.11 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 1-152, అస్సెస్‌మెంట్ నెం. 157 గల నివాస గృహం. సరిహద్దులు: కొలతలు: తూర్పు గోదావరి జిల్లా రిజిస్ట్రేషన్ మరియు పీదాపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పీదాపురం పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నెం. 537/1లోని 97.11 చ.గ.ల విస్తీర్ణము. ఉత్తరం: పోతుల రాంబాబు స్థలం, 12.2 అడుగులు, దక్షిణం: చెన్న వీర్రాజు మరియు సత్యనారాయణ స్థలం, 12.2 అడుగులు, తూర్పు: రాజావీధి, 7.2 అడుగులు, పశ్చిమం: పోతుల రాంబాబు స్థలం, 7.2 అడుగులు.	20.02.2025 & Rs. 8,24,139/-	15.10.2025
6	బ్రాంచ్: రాజమండ్రి LAN No.: SERJ-MUD0436866 రుణగ్రహీత: శ్రీమతి దేవగుప్తపు హేమ సహ-రుణగ్రహీత: శ్రీ. దేవగుప్తపు శ్రీను	ఐటం-1: తూర్పు గోదావరి జిల్లా, సబ్ రిజిస్టర్ రామచంద్రాపురం, రాయవరం మండలం, చెల్లూరు గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 505/1 (తహశీల్దారు సర్టిఫికెట్ ప్రకారం)లోని 95 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం.3-205, అసెస్‌మెంట్ నెం.486 గల నివాస గృహం. సరిహద్దులు: కొలతలు: రిజిస్ట్రేషన్ జిల్లా తూర్పు గోదావరి మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా రామచంద్రాపురం పరిధిలోని రామచంద్రాపురం రిజిస్ట్రేషన్ యొక్క సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా లో ఉన్న ఆర్.ఎస్.నెం. 505/1 లో 95 చ.గ.ల విస్తీర్ణము. ఉత్తరం: బొడ్డు సత్యనారాయణ స్థలం & ఇల్లు, 9-1-6 గజాలు, దక్షిణం: కె.రామకృష్ణ స్థలం & ఇల్లు, 9-1-6 గజాలు, తూర్పు: రోడ్డు, 10-0-0 గజాలు, పశ్చిమం: రోడ్డు, 10-0-0 గజాలు.	25.04.2025 & Rs. 7,02,790/-	15.10.2025
7	బ్రాంచ్: రాజమండ్రి LAN No.: SERJ-MUD0301619 రుణగ్రహీత: కొవ్వూల అయ్యప్ప సహ-రుణగ్రహీత: కొవ్వూల సత్యవేణి	తూర్పు గోదావరి జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా రాజానగరం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని రాజానగరం మండలం, కృష్ణపట్నం పంచాయతీ, గ్రామకంఠం ఆర్.ఎస్.నెం. 316లోని 600 చ.అ.ల బిల్ట్ ఆర్‌సిసి టెర్రస్ రూఫ్ కలిగిన 150.33 చ.గ.లు లేదా 125 చ.మ.ఈలు గల డి.నెం. 4-82, అసెస్‌మెంట్ నెం.719 గల నివాస గృహం. సరిహద్దులు కొలతలు: రిజిస్ట్రేషన్ జిల్లా తూర్పు గోదావరి, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా రాజానగరం వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 316లోని 600 చ.అ.ల టెర్రస్ కలిగి ఉండి 150.33 చ.గ.లు లేదా 125 చ.మీ.ల విస్తీర్ణము. ఉత్తరం: 33-0 అడుగులు. శ్రీ. మోటుపల్లి రాజారావు ఇల్లు, దక్షిణం: 33-0 అడుగులు పంచాయతీ రోడ్డు, తూర్పు: 41-0 అడుగులు మంచినీటి కాలువ, పశ్చిమం: 41-0 అడుగులు శ్రీ దాస్యం వెంకట రమణ ఇల్లు.	02.05.2022 & Rs. 5,97,726/-	15.10.2025
8	బ్రాంచ్: కాకినాడ LAN No.: ELP-KKNAD0071474 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి చెన్నారి నాగమణి సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి చెన్నారి రవి	రిజిస్ట్రేషన్ జిల్లా కాకినాడ, ఎస్ఆర్ఓ పిఠాపురం, పిఠాపురం రెవెన్యూ మండలం, పిఠాపురం గ్రామం, చిట్టివాని దిబ్బ ఏరియా, 1వ వార్డు వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 158/3లోని 280 చ.గ.లు లేదా 234 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 1-4-103/3, అసెస్‌మెంట్ నెం. గల నివాస గృహం. ఉత్తరం: పాసేజ్ వే, దక్షిణం: గోడ యెర్రంశెట్టి సత్యనారాయణకు చెందినది, తూర్పు: గోడ నంబూరి సత్యంకు చెందినది, పశ్చిమం: ఈ ఆస్తి మరియు వాటా మధ్య ఉమ్మడి గోడ.	27.05.2025 & Rs. 49,80,509/-	15.10.2025
9	బ్రాంచ్: కాకినాడ LAN No.: SEKKNAD0430771 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి పల్లా మోహన్ కుమార్ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి పల్లా సత్యవేణి	తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్ రిజిస్ట్రీ, పిఠాపురం మండలం, పిఠాపురం, అగ్రహారం వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 158/2లోని 57 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం.1-1-186/ఎ, అసెస్‌మెంట్ నెం. 1063007480 గల నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి మార్గం, 25 అడుగులు, దక్షిణం: రాజాల సత్యనారాయణ స్థలం, 25 అడుగులు, తూర్పు: పిల్ల రాజబాబు & ఇతరుల ఇల్లు, 20.6 అడుగులు, పశ్చిమం: బలుపే ప్రకాష్ ఇల్లు, 20.6 అడుగులు.	27.05.2025 & Rs. 291644/-	15.10.2025
10	బ్రాంచ్: కర్నూలు LAN No.: 200002362106/ SEIBKNL0449866 రుణగ్రహీత: సాయపోగు సురేంద్ర సహ-రుణగ్రహీత: సాయపోగు గ్రేసమ్మ	ఆంధ్రప్రదేశ్-518466, కర్నూలు (జిల్లా), కర్నూలు జిల్లా, గూడూరు ఎస్ఆర్ఓ, గూడూరు (గ్రామం & మండలం), కోత గేరి, సర్వే నెం: 789లో, విస్తీర్ణం 48.88, చదరపు గజాలు, 439.92 చదరపు అడుగులు, ఇంటి నెం:3-74బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: దండు ముంబై ముక్కిడన్న ఇల్లు, తూర్పు: సాయపోగు ఇషాక్ కుమారుల ఇల్లు, పశ్చిమం: జూలుపాల నర్సన్న ఇల్లు	09.12.2024 & Rs. 1583739/-	15.10.2025
11	బ్రాంచ్: కర్నూలు LAN No.: 600000020668/ SEIBKNL0457275 రుణగ్రహీత: శ్రీమతి గార్లదిన్నె శివమ్మ సహ-రుణగ్రహీత: గార్లదిన్నె మనోజ్ కుమార్	కల్లూరు ఎస్ఆర్ఓ, ఆంధ్రప్రదేశ్-518002, కర్నూలు (జిల్లా), కల్లూరు, షరీన్ నగర్, సర్వే నంబర్ 545లోని విస్తీర్ణం 50.05, చదరపు గజాలు, ఫ్లింత్ ఏరియా 450.5 చదరపు గజాలు ఇంటి నెం:83/121 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇతరుల ఇల్లు పశ్చిమం: ఇతరుల ఇల్లు	20.02.2025 & Rs. 10,05,548/-	15.10.2025
12	బ్రాంచ్: నంద్యాల LAN No.: 200002396070/ SEIBNAN0440143 రుణగ్రహీత: యెర్రం రామలక్ష్మీదేవి సహ-రుణగ్రహీత: యెర్రం రామేశ్వర రెడ్డి	నంద్యాల జిల్లా, కొయిలాకుంట్ల ఎస్ఆర్ఓ, ఆంధ్ర ప్రదేశ్- 518553, నంద్యాల (జిల్లా), చాగలమర్రి (మం), చింతలచెరువు (గ్రా), కొలుముల పేట, ఇంటి నెం: 1-2-383 వద్ద ఉన్న సర్వే నెం. 108లోని 65 చదరపు గజాల విస్తీర్ణం, ఫ్లింత్ ఏరియా 585 చదరపు అడుగులు, ఇంటి నెం. 1-2-383 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పిక్కిలి తిరుపాలమ్మ ఇంటి నెం. 1-2-369/1, తూర్పు -కాంటే పాపోడు ఇల్లు, పశ్చిమ -పులి విజయ కుమార్ ఇల్లు	14.06.2025 & Rs. 15,35,022/-	15.10.2025
13	బ్రాంచ్: కర్నూలు LAN No.: SEIBKNL0449818 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి ఫౌజియా ఎస్ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి. షేక్ షేక్షావలి	కర్నూలు జిల్లా, కర్నూలు ఎస్ఆర్ఓ, ఆంధ్రప్రదేశ్- 518218, కర్నూలు (జిల్లా), కల్లూర్ (మండలం), లక్ష్మీపురం హెచ్/ఓ పీడ కొట్టాల (గ్రామం), సర్వే నెం: 326లో, 64.13 చదరపు గజాలు, 577.17 చదరపు అడుగులు, ఇంటి నెం:1-30 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాజా హుస్సేన్ ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: 10 అడుగుల వెడల్పు సందు రాస్తా, పశ్చిమం: మౌలాలి ఇల్లు.	27.06.2025 & Rs. 7,52,137/-	15.10.2025
14	బ్రాంచ్: నంద్యాల LAN No.: SEIB-NAN0435224 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి వరిబింగి పక్కీరయ్య సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి వడబెంగి శేషమ్మ, శ్రీ/శ్రీమతి. వడబెంగి పెద్ద చౌదయ్య, శ్రీ/శ్రీమతి. వడబింగి రమేష్	నంద్యాల జిల్లా, పాములపాడు మండలం, పాములపాడు గ్రామం, సర్వే నెం. 343లోని 126.66 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నం.5-38ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: మల్లెపోగు రాముడు ఇల్లు, తూర్పు: వి పి చౌదయ్య స్థలం మరియు ఆ తర్వాత ఎం పుల్లయ్య స్థలం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు.	27.05.2025 & Rs. 6,27,875/-	15.10.2025
15	బ్రాంచ్: అనంతపూర్ LAN No.: SEIBANT0451420 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి తలారి గోపాల్ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి తలారి వెంకటలక్ష్మి	ఎస్ఆర్ఓ అనంతపూర్ రూరల్, అనంతపూర్ జిల్లా, ఆత్మాకూర్ మండలం, పెడమటియాలేరు గ్రామపోలం వద్ద ఉన్న సర్వే నెం. 166-2లోని 199.77 చ.గ.లు 1798 చ.అ.ల విస్తీర్ణములో డోర్ నెం. 2-157, అస్సెస్‌మెంట్ నెం. 684 గల మద్రాస్ టెర్రస్ రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్రస్తుత మాదన్న ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: వి. పెద్దన్న మరియు లక్ష్మీదేవి ఇల్లు, పశ్చిమం: టి. యెర్రిస్వామి ఇల్లు.	27.06.2025 & Rs. 7,32,414/-	15.10.2025
16	బ్రాంచ్: అనంతపూర్ LAN No.: SEIBANT0468300 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి షబానా & సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి వీరిపల్లి అమీర్ బాషా	ఎస్ఆర్ఓ పమిడి పరిధిలోని అనంతపూర్ జిల్లా, గ్రాలదిన్నె మండలం, కల్లూర్ గ్రామపోలం, కల్లూర్ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 245/1ఎ లోని 71.11 చ.గ.లు 639.99 చ.అ.ల విస్తీర్ణము గల భూమిలో డోర్ నెం. 12/212, అసెస్‌మెంట్ నం. 3167 గల ఎంటిఆర్ స్లాబ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పోతులూరి ఆచారి ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: నాగరాజు ఓపెన్ ప్లాట్, పశ్చిమం: రోడ్డు.	21.07.2025 & Rs. 7,56,486/-	15.10.2025
17	బ్రాంచ్: నంద్యాల LAN No.: SEIB-NAN0459536 రుణగ్రహీత: శ్రీమతి చాకలి సుబ్బమ్మ సహ-రుణగ్రహీత: శ్రీ చాకలి నాగరాజు	ఐటం-1: యెర్రగుంట్ల (జి.పి.) సిరివెళ్ల (మండలం) నందాయల (జిల్లా), ఆంధ్రప్రదేశ్-518510 సిరివెళ్ల ఎస్ఆర్ఓ, నంద్యాల జిల్లా, సర్వే నం. 475 లో 60.0 చదరపు గజాలు, 540.అడుగులు గల ఇంటి నెం:1-136/3 యావదాస్తి. సరిహద్దులు: కొలతలు: రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా సిర్వెల్ల పరిధిలోని సర్వే నెం. 475లోని 60.0 చదరపు గజాలు, 540.అడుగులు. ఉత్తరం: రాస్తా, దక్షిణం: గుండం సుబ్బారెడ్డి ఇల్లు, తూర్పు: చాకలి సుబ్బారాయుడు ఇల్లు, పశ్చిమం: చాకలి చిన్నయ్య ఇల్లు.	20.02.2025 & Rs. 5,13,375/-	15.10.2025
18	బ్రాంచ్: మదనపల్లి LAN No.: SEIBM-NP0464162 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి గన్నెపురెడ్డి మంజుల, సహ రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి. రాయదుర్గం చంద్రశేఖర్	అన్నమయ్య జిల్లా, మదనపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, మదనపల్లి మండలం, కొత్తవారిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 901/2లోని 376.88 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం.9-86 అసెస్‌మెంట్ నెం.1449 (పన్ను రసీదు ప్రకారం) గల నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: వెంకట రెడ్డి సైట్, దక్షిణం: హనీఫ్ బాషా మరియు ఇంటి స్థలం, తూర్పు: అబ్దుల్ అజీజ్ మరియు సందు దారి, పశ్చిమం: బాల భాస్కర్ యొక్క సైట్.	27.05.2025 & Rs. 10,82,472/-	15.10.2025
19	బ్రాంచ్: తిరుపతి LAN No.: ELPIBTIR0062275 రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి మమత ఇ సహ-రుణగ్రహీత: శ్రీ/శ్రీమతి మోహన్ రెడ్డి	ఎస్ఆర్ఓ రేణిగుంట పరిధిలోని తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబడి గ్రామ పంచాయతీ గ్రామం, వేణుగోపాలం రెసిడెన్సీ ఏరియా వద్ద ఉన్న సర్వే నెం. 395లోని 53.33 చ.గ.ల విస్తీర్ణములో వార్డు నెం. 16, డోర్ నెం. 16-656 గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భారతి ఇల్లు, దక్షిణం: పల్లం వీది, తూర్పు: సందు దారి, పశ్చిమం: సందు దారి.	27.05.2025 & Rs. 22,95,388/-	15.10.2025
20	బ్రాంచ్: రాజమండ్రి LAN No.: 200001648337/ SER-JMUD0391572 రుణగ్రహీత: సిగతపు శ్రీదేవి సహ-రుణగ్రహీత: సిగతపు షిరిడి సూర్యసాయి	జిల్లా రిజిస్ట్రేషన్ పశ్చిమ గోదావరి, నిడదవోలు ఎస్ఆర్ఓ, నిడదవోలు మండలం, రావిమెట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 13లోని ఎ.1.49 1/2 సెంట్లు లేదా 7235 చ.గ.లు లేదా 6049.128 చ.మీ.లు విస్తీర్ణము గల డి.నెం. 2-253/1, అసెస్‌మెంట్ నం: 578 గల నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: బొజ్జవరపు సుబ్బారావు మరియు ఇతరులు, దక్షిణం: కాగిత కృష్ణమూర్తి ఆస్తి సరిహద్దు తూర్పు: సొసైటీ ఆస్తి సరిహద్దు భూమి పశ్చిమం: రోడ్డు	17.03.2025 & Rs. 49,05,588/-	15.10.2025
21	బ్రాంచ్: విజయనగరం LAN No.: 600000049320/700009665712 రుణగ్రహీత: అవ్వా రవికుమార్ సహ-రుణగ్రహీత: అవ్వా కమల	విజయనగరం జిల్లా పరిధిలోని నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మున్సిపాలిటీ మరియు మండలం, బ్లాక్ నెం. 26, వార్డు నెం.12, అగురువీధి వద్ద ఉన్న సర్వే నెం. 100/2 భాగములోని 56.58 చదరపు గజాలు లేదా 47.30 చదరపు మీటర్లు లేదా 509 చదరపు అడుగులు (ఆర్‌సిసి (జి+1) విస్తీర్ణము గల డోర్ నం. 5-6084, డోర్ నం. 25-14 దగ్గర, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 1135000418 గల నివాస గృహం. సరిహద్దులు: ఉత్తరం: కాలువ, దక్షిణం: రాస్తా తూర్పు: రాజా వీధి రోడ్డు, పశ్చిమం: బుగత మహేశ్వర రావు యొక్క టైల్డ్ రూఫ్ ఇల్లు.	17.03.2025 & Rs. 17,99,244/-	15.10.2025

తేదీ: 18-10-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

'ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించి టపాసులు కాల్చుతూ జీవితాల్లో వెలుగులు నింపే పండుగ. ఆనందంగా జరుపుకునే ఈ దీపావళి ఎవ్వరి జీవితాల్లో విషాదాన్ని నింపకూడదు. టపాసుల కోసం ముడి పదార్థాల తయారీ, ఎండబెట్టడం, కలపడం, నింపడం, ప్యాకింగ్ వంటి అన్ని కార్యక్రమాల్లో రక్షితమైన చర్యలు చేపట్టాలి. జాగ్రత్తలు పాటించాలి' అని రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పి.వి.రమణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే ...

ధాం ధాం.. తుస్ తుస్

'ధాం ధాం.. తుస్ తుస్, ధాం ధాం.. తుస్ తుస్' అని పాడుకుంటూ ఇంట్లోకి వస్తున్న రుద్రను చూసి, 'అయ్యగారూ, ఏంటి ఇంత కులాసాగా ఉన్నారు? ఆ పాట ఏమిటి?' అని అడిగారు మునిమామ్మ. 'వీధిలో అన్నయ్యలు దీపావళి టపాకాయలు పేల్చారు. కొన్ని 'ధాం' అని పేలాయి. కొన్ని 'తుస్' అయిపోయాయి' అని చేతులూపుతూ జవాబిచ్చాడు రుద్ర. వాడి మాటలు విని పడి పడి నవ్వారు మునిమామ్మ.

'అమ్మా! నాకు తుపాకీని కొనివ్వు. క్యాప్‌లు పేలుస్తాను' అని మారాం చేశాడు రుద్ర. 'బయటి శబ్దాలే వినలేకపోతున్నాను. ఇంట్లో నువ్వు పేలిస్తే చెవులు చిల్లులు పడిపోతాయి' అని విసుక్కుంది సౌమ్య.

'అలా అనకమ్మా! పిల్లలుంటేనే సందడి. వెలుగులు, శబ్దాలతో నిండినదే దీపావళి. పిల్లల సరదాలు కాదనకూడదు. అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని చెప్పారు మునిమామ్మ.

మర్నాడు తండ్రితో కలిసి వెళ్ళి దీపావళి సామాన్లు కొనితెచ్చుకున్నాడు రుద్ర. ఒక్కొక్కటి మునిమామ్మకు చూపిస్తూ, 'ఇది భూచక్రం. గిరగిరా తిరుగుతుంది. ఇది పాము మాత్ర. వెలిగిస్తే బుస్‌మంటూ పొగ వస్తుంది' అని సరదా పడుతూ వివరించాడు. వాడి మాటలకు ముచ్చట పడ్డారు మునిమామ్మ. 'వాటిని కాసేపు వాకిట్లో ఎండ పెట్టండి. బాగా వెలుగుతాయి. పిల్లాడిని అగ్గిపెట్టెలు వెలిగించకుండా జాగ్రత్తగా చూసుకోండి' అని హెచ్చరించారు మునిమామ్మ.

ఎప్పుడు మతాబులు వెలిగిస్తామా అని ఎదురుచూస్తూ ఉన్నాడు రుద్ర. ఆ సమయం రానే వచ్చింది. దీపావళి నాడు సాయంత్రం అందరూ కొత్తబట్టలు కట్టుకుని ముస్తాబయ్యారు. సౌమ్య ఇంటి చుట్టూ దీపాలు పెట్టింది. దీపావళి సామాన్లు అన్నీ వరండాలో వరుసగా పెట్టారు.

'నేను వెలుగులు విరజిమ్ముతాను. నేనే గొప్ప అంది చిచ్చుబుడ్డి. మేము గిరగిరా తిరిగి ఎంతో ఆనందాన్ని కలిగిస్తాము అన్నాయి విష్ణుచక్రం, భూచక్రం. కింద మండుతూ ఆకాశంలోకెళ్లి 'ధాం' అని పేలుతాను కాబట్టి నేనే గొప్ప అంది తారాజువ్వ. పిల్లలకు, పెద్దలకు మేమంటే ఎంతో మక్కువ అన్నాయి మతాబులు. ఇలా ఎవరి గొప్ప వారు చెప్పుకున్నారు. ఈ లోగా చిన్నా పెద్దా అందరూ వీధిలోకి వచ్చి ఆముదం కర్రలతో, చెరుకు కర్రలతో దివ్వెకొట్టి తీపి తిన్నారు. ఆరిపోతున్న ఆముదపు దీపం, 'మనమంతా గొప్పవారమే. మనల్ని వెలిగిస్తూ మనుషులు ఆనందిస్తారు. మనం వెలుగులు పంచి ఇస్తేనే వారి జీవితాల్లో వెలుగు ఉంటుందన్నది వారి నమ్మకం. మన జీవిత పరమార్థం ఇదే' అంది. 'నిజమే' అన్నాయి దీపావళి సామాన్లు. దీపాల వరుసలతో ఆ ప్రాంతమంతా కళకళలాడింది. అమ్మ, నాన్న సాయంతో మతాబులు వెలిగించి ఎంతో ఆనందాన్ని పొందాడు రుద్ర.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

నేను గీసిన బొమ్మ

ముక్కెర వర్షిణి,
7వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అనంత సాగర్, సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'ఆనంద దీపావళి' లక్ష్యం కావాలి

అగ్ని, పేలుడు ప్రమాదాలను నివారించటానికి పేలుడు పదార్థాల నియమాలు– 2008కు అనుగుణంగా బాణసంచా తయారీదారులు, విక్రేతలు, నిల్వలు ఉంచేవారు వ్యవహరించాలి. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా నివారించగలం. ఏ మాత్రం అజాగ్రత్త, ఏమంపాటుతో ఉండొద్దనని విక్రేతలు, వ్యాపారులు, ప్రజానీకాన్ని కోరుతున్నాం. ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి. బాణ సంచా తయారీ సమయంలో అత్యంత మండే, పేలుడు పదార్థాల నిర్వహణతో కలిగే పేలుళ్ల, మంటలను నివారించటానికి కఠినమైన భద్రతా చర్యలు పాటించాలి. లైసెన్స్ పొందిన ప్రాంగణంలో బాణా సంచా తయారీని చేపట్టాలి. నిల్వవుంచటానికి సురక్షితమైన సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. సమగ్ర అగ్ని రక్షణ వ్యవస్థలు పాటించాలి.

ఆనందంతో జరుపుకోండి

దీపావళి పండుగలో చిచ్చుబడ్డులు, కాకర పువ్వొత్తులు, బాంబులు, మతాబులు, టపాసులు ఇలా అనేక రకాలైన మందుగుండు సామగ్రి కాల్చి సంతోషాన్ని వెలిబుచ్చుతుంటారు. పండుగను తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంతోషంగా జరుపుకోవాలి. అజాగ్రత్తగా ఉండొద్దు. ఆయిల్ క్యాన్లు, గ్యాస్ సిలిండర్లు, తదితర మండే పదార్థాలకు దూరంగా టపాసులు కాల్చాలి. అందరూ ఒకచోట గుమిగూడి కాల్చొద్దు. పొడవాటి క్యాండిల్స్, అగర వత్తులను మాత్రమే వాడి టపాసులను కాల్చాలి. కాల్చేటప్పుడు కళ్లద్దాలను ధరించటం మేలు. ప్రమాదం జరిగినప్పుడు అధైర్య పడకుండా కొద్దిసేపు ధైర్యంగా ఉండి ఆలోచన చేయటం, అగ్నిమాపకశాఖకు తెలియజేయటం ద్వారా చాలావరకూ ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరగకుండా కాపాడొచ్చు.

భద్రతా చర్యలు ఇలా ...

భవనాల ఎంపిక : బాణా సంచా తయారీకి ఉపయోగించే భవనాలు, కర్మాగారాలు బేస్‌మెంట్లు లేకుండా ఒకే అంతస్తులో నిర్మాణాలు ఉన్నవి ఉపయోగించటం మేలు. పొరపాటును పేలుళ్ల జరిగితే మంటలను బయటకు పంపించే ఏర్పాట్లు ఉండాలి.

లైసెన్స్ తప్పనిసరి : లైసెన్స్ పొందిన కర్మాగారాల్లో మాత్రమే తయారీ జరగాలి. ఉత్పత్తి షెడ్లు, ఒకదానికొకటి జనావాసాల ప్రాంతాల నుంచి సురక్షితమైన దూరంలో ఉండాలి. జన జీవనానికి దూరంగానూ, ఇతర ప్రభుత్వ ప్రదేశాల నుంచి కనీసం 45 మీటర్ల దూరంలో ఉండాలి.

మండే వ్యర్థాలు ఉండకూడదు : పేలుడు దుమ్ము, మండే వ్యర్థాలు పేరుకుపోకుండా నిరోధించటానికి కర్మాగారాల్లో సేఫ్టీ గృహ నిర్వహణ పద్ధతులను పాటించాలి. ఫ్యాక్టరీ లోపల ఓపెన్ జ్వాలలు, ఎలక్ట్రిక్ హీటర్లు, ధూమ పానం ఉపయోగించటం ఖచ్చితంగా నిషేధం. ఎలక్ట్రికల్ వైరింగ్, పరికరాలు పేలుడు నిరోధకంగా ఉండాలి.

ఆటోమేషన్ : సాధ్యమైన చోట మానవ తప్పిదాల ప్రమాదాలను తగ్గించడానికి రసాయన మిక్సింగ్ వంటి ప్రక్రియలను ఆటోమేట్ చేయాలి.

పగటి పూటకే అనుమతి : ఉదయం 7.30 గనుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మాత్రమే తయారీ కార్యకలాపాలు చేయాలి. ఇలాంటి ప్రాంగణంలో ఇతర అదనపు లైటింగ్‌లకు అనుమతి లేదు.

ఇవి నిషేధం

- ఏరోజు కారోజు ఉత్పత్తికి అవసరమైన రసాయన మిశ్రమాన్ని మాత్రమే తయారీ గదుల్లోకి తీసుకురావాలి.
- రసాయనాలను కలిపిన వెంటనే ఫిల్లింగ్ ఆపరేషన్లు చేయాలి.
- ప్రతి చర్యలను నివారించటానికి అననుకూల రసాయనాలను విడిగా నిల్వ చేయాలి.
- అన్ని రకాల ప్రమాదకర పదార్థాల నిర్వహణ ఖచ్చితంగా అమలు చేయాలి.
- ఉపయోగించిన రసాయన మిశ్రమాలు, ఇతర అవశేష వ్యర్థాలను సురక్షిత సమయాల్లో కాల్చటం ద్వారా సురక్షితంగా పారవేయాలి.
- ఇనుప ఉపకరణాలు, స్పార్క్‌లను సృష్టించే ఇతర ఫెర్రస్ పదార్థాలను ఉత్పత్తి ప్రాంతాల్లో ఉపయోగించకూడదు.
- బహిరంగ ప్రదేశాల్లో కాకుండా అగ్ని నిరోధక ఫ్లోరింగ్‌తో ఆమోదించబడిన ఎండబెట్టే ప్లాట్‌ఫారంలలో ఆరబెట్టాలి.
- ప్రాసెస్ భవనాల లోపల ఎండబెట్టకూడదు. అగ్నిమాపక సిబ్బంది సన్నద్ధం
- రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన, నిపుణులైన అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలను నిరోధించేందుకు అందుబాటులో ఉన్నారు.
- సంఘటనలు జరగకుండా చర్యలు, జరిగితే ప్రమాద రిజిస్టర్లలో నమోదు. దర్యాప్తు చేస్తారు. గాయాలైతే ఆసుపత్రికి చేర్పించే ఏర్పాట్లు చేస్తారు.

– పి.వి.రమణ
రాష్ట్ర విపత్తు స్పందన,
అగ్నిమాపక సేవల శాఖ
డైరెక్టర్ జనరల్,
విజయవాడ

ఇవి పాటించండి

- టపాసులు కాల్చేటప్పుడు ఎల్లప్పుడూ బిగుతుగా ఉండే కాటన్ దుస్తులనే ధరించాలి.
- పిల్లలు ఎప్పుడూ పెద్దల సమక్షంలో, పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి.
- ఎల్లప్పుడూ ఇంటిబయటే వెలిగించండి. జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో కాల్చొద్దు
- సగం కాలిపోయిన, కాలిపోని టపాకాయల మంటలను ఎల్లప్పుడూ నీరులేదా పొడి ఇసుకతో ఆర్పేయాలి.
- ఎల్లప్పుడూ శరీరం, బట్టలకు దూరంగా ఉంచి కాల్చాలి.
- గుడిసెలు, గడ్డివాములు, పెట్రోలు బంకులకు దూరంగా వెలిగించాలి
- ఎల్లప్పుడూ ఫైర్‌క్రాకర్‌ను గట్టి ఉపరితలంపై ఉంచి వెలిగించాలి
- బట్టలకు మంట అంటుకుంటే మెల్లగా నేలపై పడి దొర్లాలి.
- రాకెట్లు, ఫైర్ క్రాకర్స్ వంటి క్షిపణులను ఎల్లప్పుడూ గట్టిగా తెరిచిన ఉపరితలంపై మాత్రమే ఉంచటం ద్వారా మండించాలి.
- మందుగుండు కాల్చేటప్పుడు ఆ స్థలానికి దగ్గరగా రెండు బకెట్ల నీటిని అందుబాటు లో ఉంచుకోవాలి.
- ఎల్లప్పుడూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

ఇవి చేయొద్దు

- కాల్చేటప్పుడు సిల్క్, సింథటిక్ దుస్తులను ధరించొద్దు
- ఒంటరిగా టపాసులు కాల్చొద్దు
- ఇంట్లో, మెట్ల లోపల, బాల్కనీలో ఎలాంటి మందుగుండు సామగ్రి వెలిగించొద్దు
- ఫైర్‌క్రాకర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు
- శరీరానికి, దుస్తులకు చాలా దగ్గరగా ఉంచొద్దు
- మరీ దగ్గరగా రాకెట్లను వెలిగించొద్దు
- జేబుల్లో ఎలాంటి ఫైర్‌క్రాకర్లను ఉంచుకోవద్దు
- కూర్చొని టపాసులు వెలిగించొద్దు
- దుస్తులకు మంటలు అందుకుంటే భయపడకుంటే ఆర్పేసే ప్రయత్నం చేయాలి
- రాకెట్లు, ఫైర్‌క్రాకర్లను టిన్ బాటిళ్లు, డబ్బాల్లో పెట్టి వెలిగించొద్దు.
- అగ్గిపెట్టెలు , ఓపెన్‌లైట్లు గ్యాస్‌లైటర్లు వంటి వాటికి సమీపంలో క్రాకర్లను ఉంచొద్దు
- కాల్చేటప్పుడు ఖచ్చితంగా బకెట్‌తో నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

ప్రేక్షకుల స్పందన అదుర్స్

'తెలుసు కదా..' సక్సెస్ మీట్‌లో సిద్ధు జొన్నలగడ్డ

'తెలుసు కదా..' సినిమాని నేను చేయాలని డిసైడ్ అయినప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. యాక్టర్‌గా కాదు, రైటర్‌గా. ప్రతి సీన్‌లో పంచులు లేకపోతే థియేటర్‌లో ప్రేక్షకుల్ని హోల్డ్ చేయగలమా? లేదా? అనే భయం ఉండేది. ఈరోజు నాకు ఆ భయం పోయింది. ఈ సినిమాని హైదరాబాద్‌లోని విమల్ థియేటర్లో చూశాను. థియేటర్ హౌస్ ఫుల్. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని ప్రాంతాల్లో షోస్ చూస్తుంటే మేము సక్సెస్ అయ్యామనే ఆనందం కలిగింది. సినిమాకి అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాని ఫ్రెండ్స్, పేరెంట్స్, ఫ్యామిలీ ఎవరితో కలిసి వెళ్లిన సరే ఎంజాయ్ చేస్తారు. ఈ దీపావళికి మీకు హ్యాపీ మెమోరీ అవుతుంది' అని కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు. కథానాయకుడిగా సిద్ధు జొన్నలగడ్డ, కథానాయికలుగా శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా నటించిన చిత్రం 'తెలుసు కదా..'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. నీరజా కోన దర్శకత్వం వహించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శితమవుతోంది.

23 నుంచి ఓటీటీలో 'ఓజీ'

కథానాయకుడు పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా ఈనెల 23 నుంచి ఓటీటీలోకి రానుంది. కేవలం నెలరోజుల్లోనే 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. సుజీత్ దర్శకత్వం వహించిన చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్‌రాజ్, శ్రియారెడ్డి, ప్రియాంక మోహన్ తదితరులు నటించారు. 'హరి హర వీరమల్లు' వంటి భారీ డిజాస్టర్ తర్వాత వచ్చిన 'ఓజీ' ఒక మోస్తరుగా ఆడింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో కూడా ఈ సినిమా విడులయ్యింది.

'డ్యూడ్'కు పాజిటివ్ రెస్పాన్స్

తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ నటించిన సినిమా 'డ్యూడ్' శుక్రవారం విడుదలై పాజిటివ్ టాక్‌ను అందుకుంది. గతంలో తను నటించిన లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాల కలెక్షన్ల కంటే ఎక్కువ ప్రేక్షకాదరణ పొందింది. నూతన దర్శకుడు కీర్తిశ్వరన్ ఈ సినిమాను తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఇందులో మితా బైజు, శరత్‌కుమార్, రోహిణి, హృదు హరూన్, నేహా శెట్టి తదితరులు నటించారు. తమిళనాడు కంటే తెలుగు రాష్ట్రాల్లోనే 'డ్యూడ్' చిత్రానికి ఎక్కువ కలెక్షన్లు వచ్చినట్లు ఇండస్ట్రీ ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

నేడు జీ తెలుగులో 'కిష్కిందపురి'

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటించిన చిత్రం 'కిష్కింఢపురి'. సెప్టెంబర్ 12న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన అందుకుంది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ కానుందని జీ తెలుగు ప్రకటించింది. ఈ సినిమా ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. సాండీ మాస్టర్, హైపర్ ఆది, ప్రేమ, తనికెళ్లభరణి ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మించారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించారు.

నాగార్జున, అనుష్క జంటగా ...



నాగార్జున కెరీర్‌లోని వందో సినిమా 'కింగ్ 100' (వర్కింగ్ టైటిల్). తమిళ దర్శకుడు ఆర్‌ఎ కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. నాగార్జున ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. కథలో ముగ్గురు కథానాయకులకు ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమాలో ఓ కథానాయికగా టబు ఖరారైనట్లుగా సమాచారం. మరో కథానాయిక కోసం అనుష్క శెట్టితో నిర్మాతలు మాట్లాడారు. 2005లో వచ్చిన 'సూపర్' సినిమాలో నాగార్జున, అనుష్క శెట్టి జోడీగా నటించారు. ఆ తర్వాత 'డాన్' (2007), 'రగడ' (2010), 'ఢమరుకం' (2012) చిత్రాల్లో నాగార్జున, అనుష్క నటించారు. 'సోగ్గాడే చిన్ని నాయనా' (2016)లో అతిథి పాత్ర చేశారు అనుష్క. 'ఓం నమో వేంకటేశాయ' (2017)లో భక్తురాలిగా ఆమె నటించారు. నాగార్జున కథానాయకుడిగా నటించిన 'కింగ్' (2008)లో ఓ పాటలో నటించిన అనుష్క ఇప్పుడు 'కింగ్ 100'లో కథానాయికగా కన్పించబోతున్నారు.

వరుస పరాజయాలకు బ్రేక్ పడేనా..?

- నేడు ఇంగ్లండ్ మహిళలతో టీమిండియా కీలక పోరు
- మధ్యాహ్నం 3.00గం॥లకు
- సెమీస్‌కు దక్షిణాఫ్రికా

ఇండోర్: ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్‌లో టీమిండియా మరో కీలక పోరుకు సిద్ధమైంది. వరుసగా రెండు విజయాల తర్వాత రెండు ఓటములతో వెనకబడిన టీమిండియా ఆదివారం జరిగే గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో పటిష్ట ఇంగ్లండ్‌ను ఢీకొట్టనుంది. సెమీస్ అవకాశాలు సజీవంగా ఉండాలంటే మాజీ ఛాంపియన్‌ను నిలువరించాల్సిందే. ఈ క్రమంలో అస్త్రశస్త్రాలతో ఇంగ్లండ్‌తో పోరుకు టీమిండియా సిద్ధమైంది. వరల్డ్ కప్‌లో మళ్లీ విజయాల బాట పట్టాలనుకున్న భారత్‌కు ఇంగ్లండ్ సవాల్ ఎదురవుతోంది. హ్యాట్రిక్ విక్టరీలో జోరు మీదున్న నాట్ స్కీవర్ బ్రంట్ సేనకు చెక్ పెట్టాలంటే టీమిండియా క్రికెటర్లు సమిష్టిగా రాణించాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ విజయంపై సెమీస్ అవకాశాలు ఆధారపడి ఉన్నందున భారత ప్లేయర్లు సర్వశక్తులు ఒడ్డేందుకు తయారవుతున్నారు. శనివారం ప్రాక్టీస్ సెషన్ కాస్త వర్షార్పణం అయ్యింది. ఒక విజయం చాలు టీమిండియా పుంజుకోవడానికి చాలు అని దీప్తి శర్మ పేర్కొంది.

పాకిస్తాన్–న్యూజిలాండ్ మ్యాచ్ వర్షార్పణం

కొలంబో వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లకు వర్షం అడ్డంకిగా నిలుస్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దు కాగా.. తాజాగా పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం జరగాల్సిన మ్యాచ్ కూడా వర్షార్పణమైంది. దీంతో వర్షం కారణంగా న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండో మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్ రద్దు కావడంతో దక్షిణాఫ్రికా మహిళలజట్టు సెమీస్‌కు అర్హత సాధించింది.

జట్లు(అంచనా)..

ఇండియా మహిళలు: హర్మన్‌ప్రీత్(కెప్టెన్), మంధాన, ప్రతిక రావల్, హర్లిన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రాణా, అమన్‌జోత్ కౌర్, శ్రీచరణి, రేణుకా సింగ్.

ఇంగ్లండ్ మహిళలు: స్కీవర్ బ్రంట్(కెప్టెన్), బ్యూమౌంట్, జోన్స్(వికెట్ కీపర్), నైట్, డంక్లే, లాంబ్, కాప్సే, డీన్, ఎక్లేస్టోన్, స్మిత్, లారెన్ బెల్.

అందరి దృష్టి రో-కో పైనే..

- నేడు ఆస్ట్రేలియాతో తొలి వన్డే
- ఉ. 9.00గం॥లకు

పెర్త్: చాలా కాలం తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ(రో), విరాట్ కోహ్లి(కో) తిరిగి వన్డేల్లో పునరాగమనం చేయనున్నారు. ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు మాత్రమే ఎంపికైన వీరిద్దరి బ్యాటింగ్‌పైనే అందరి దృష్టి నెలకొంది. వీరు జట్టులో ఉన్నా.. యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో వీరిద్దరూ బరిలోకి దిగడం మరో విశేషం. పెర్త్ వేదికగా ఆదివారం తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పునరాగమనం చేయబోతున్నారు. ఈ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశమున్నటు ఇక్కడి వాతావరణ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేకపోయినప్పటికీ.. కాస్త ఆలస్యంగా ప్రారంభమయ్యే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయంలో చిరుజల్లులు పడే అవకాశమున్నట్లు పేర్కొంది.

జట్లు(అంచనా)..

ఇండియా: శుభ్‌మన్(కెప్టెన్), కెఎల్ రాహుల్(వికెట్ కీపర్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, జైస్వాల్, అక్షర్ పటేల్, కుల్దీప్, సిరాజ్, సుందర్, అర్ష్‌దీప్/నితీశ్‌రెడ్డి.

ఆస్ట్రేలియా: మార్ష్(కెప్టెన్), హెడ్, లబూషేన్, షార్ట్, రెన్‌షా, ఓవెన్, కాన్వే, స్టార్క్, హేజిల్‌వుడ్, డ్వార్షిస్, ఎల్లిస్/కుహ్నేమన్.

ప్లే-ఆఫ్స్‌కు తెలుగు టైటాన్స్

- ప్రొ కబడ్డీ సీజన్-12

న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ ప్లే-ఆఫ్స్‌కు తెలుగు టైటాన్స్ చాలాకాలం తర్వాత బెర్త్ సంపాదించింది. శనివారం జరిగిన హోరాహోరీ పోరులో తెలుగు టైటాన్స్ 40–31పాయింట్ల తేడాతో పుణేరి పల్టన్స్‌ను చిత్తుచేసింది. తెలుగు టైటాన్స్ జట్టు 21పాయింట్లను రైడ్‌ల ద్వారా, 14పాయింట్లను ట్యాకిల్స్ ద్వారా సంపాదించడంతోపాటు 4సార్లు ప్రత్యర్థి జట్టును ఆలౌట్ కూడా చేసింది. ఇక పుణేరి పల్టన్స్ రైడ్‌ల ద్వారా 17, ట్యాకిల్స్ ద్వారా 11 పాయింట్లను మాత్రమే సంపాదించగలిగింది. టైటాన్స్ రైడర్ భరత్(11పాయింట్లు), కెప్టెన్ విజయ్ మాలిక్(10) సత్తా చాటగా.. ట్యాకిల్స్‌లో శుభమ్(5), అంకిత్(4) రాణించారు. ఇక పుణేరి జట్టులో సచిన్(10) మినహా మిగతా ఏ ఒక్కరూ రాణించలేదు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 33–23పాయింట్ల తేడాతో దబాంగ్ ఢిల్లీని చిత్తుచేసింది.

ప్రొ కబడ్డీలో నేడు...

తెలుగు టైటాన్స్ × గుజరాత్ జెయింట్స్(రాత్రి 7.30గం॥లకు)
యు ముంబ × హర్యానా స్టీలర్స్(రాత్రి 8.30గం॥లకు)
పట్నా పైరెట్స్ × పుణేరి పల్టన్స్(రాత్రి 9.30గం॥లకు)

రన్నరప్ భారత్

- సుల్తాన్ జొహోర్ కప్ ఫైనల్లో ఆసీస్ చేతిలో ఓటమి

కౌలాలంపూర్: సుల్తాన్ జొహోర్ కప్ రన్నరప్‌గా భారత్ నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారతజట్టు 1–2గోల్స్ తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. తమ్‌దయా హాకీ స్టేడియంలో నువ్వా-నేనా అన్నట్లు హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారతజట్టు మ్యాచ్ ముగియడానికి ఒక నిమిషం ముందు గోల్ సమర్పించుకొని చేజేతులా ఓటమిపాలైంది. 59వ నిమిషం వరకు భారత్-ఆస్ట్రేలియా జట్టు 1–1గోల్స్‌తో సమంగా ఉన్నాయి. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఆటగాడు గోబెల్లార్ కొట్టిన గోల్‌తో ఆసీస్ గెలుపొందింది. బ్రిటన్ జట్టు 3–2గోల్స్ తేడాతో పాకిస్తాన్‌ను ఓడించి 3వ స్థానంలో, ఆతిథ్య మలేషియా జట్టు 5–3గోల్స్ తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి 5వ స్థానంలో నిలిచాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68